# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 135 | బుధవారం 14-05 -2025 | పేజీలు : 12 | వెల - 3




# 91 పెద్ద కంపెనీలు వస్తున్నాయ్




ప్రతి కంపెనీకి ఓ నోడల్ అధికారి

యూనిట్లు వేగంగా స్థాపించేలా చూడాలి

ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో

5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

నెలాఖరుకు వాట్సాప్‌లో 400 సేవలు

ఆర్టీజీఎస్‌పై సమీక్షలో మంత్రి లోకేశ్



# రాష్ట్ర ఆదాయం పెంచండి

ఆర్జన అవకాశాలపై అధ్యయనం చేయండి

సొంత ఆదాయం పెంచుకునేందుకు

ఐటీ, ఎలక్ట్రానిక్స్, సేవల రంగాలు దోహదం

బంగారం కొనుగోళ్లలో పన్ను ఎగవేతలున్నాయి

ఏఐ ఆధారిత పన్నుల వ్యవస్థ ఏర్పాటు చేయాలి

ఆదాయార్జన శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

ఈఏడాది 1.34 లక్షల కోట్ల ఆర్జన లక్ష్యం

రాష్ట్ర ఆదాయం మరింతగా పెంచేందుకు ఉన్న అనుకూలతలు, వేగంగా వ ృద్ధి చెంద డానికి గల అవకాశాలపై ఆదాయార్జన శాఖల న్నీ లోతైన అధ్యయనం చేయాలని అధికారు లకు సీఎం చంద్రబాబు సూచించారు. గడిచిన 30 ఏళ్లలో వచ్చిన ఆదాయ ధోరణులు పరిశీ లించి భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. అంతిమంగా రాష్ట్ర ఆదాయం భారీగా పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ సొంత ఆదాయం పెంచుకునేందుకు ఎలక్ట్రా నిక్స్, ఐటీ, సేవల రంగాలు ఎక్కువగా దోహ దం చేస్తాయని చెప్పారు. మంగళవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై ఆయన సమీక్ష నిర్వహించారు. శాఖల వారీ పురోగతిపై చర్చించారు. ఏడాది కాలంలో తీసుకువచ్చిన పాలసీలను పటిష'ంగా అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. కేంద్ర సాయం, అప్పులు అనేది ప్రాథమిక దశలో నిలబడేందుకు మాత్ర మే ఉపయోగపడతాయని, మంచి పని తీరు ద్వారా శాఖల్లో ఆదాయం పెరిగే ప్రణాళి కలు అమలు చేయాలని సీఎం సూచించారు. అన్ని శాఖల సమాచారంతో డేటా లేక్ ఏర్పాటు చేయాలని, ప్రతిశాఖకు ఏఐ బ ృందం ఉండాలని చెప్పారు. పన్ను చెల్లింపు దారులకు ఏఐ టూల్ ద్వారా సేవలు అందిం చేలా వచ్చే 2, 3 నెలల్లో ఏఐ ఆధారిత పన్ను ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు.



# నెలలకొద్దీ నాన్చుడు

నాడు అడ్డగోలుగా జగన్ నిర్ణయం

ఏకంగా 13 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్

అందులో 5.75 లక్షల ఎకరాలు అక్రమమే

చర్యలు తీసుకోవాల్సింది వీటిపైనే..

కానీ.. మొత్తంగా రిజిస్ట్రేషన్లు ఆపిన ప్రభుత్వం

ఎకరం, రెండెకరాల రైతులకు తీరని కష్టం

పరిష్కారంపై స్పష్టత ఉన్నా వాయిదాల పర్వం

మరో 2 నెలలపాటు నిషేధం పొడిగింపు

భారీగా, అక్రమంగా నిషేధిత భూములను ఫ్రీహోల్డ్ చేయించుకున్న వారూ... అర ఎకరం, ఎకరం భూములున్న బక్క రైతులూ ఒకటేనా? ఇది రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్న ప్రశ్న! ఫ్రీహోల్డ్ భూములపై రాష్ట్ర ప్రభుత్వం ఎటూ తేల్చకుండా... పదినెలలుగా నాన్చుతుండటంపై తీవ్ర అసంత ృప్తి వ్యక్తమవుతోంది. చట్టవిరుద్ధంగా చేతులు మారిన భూముల విస్తీర?ం ఎంతో తెలుసు! వాటి వెనుక ఉన్నదెవరో తెలుసు! ఇలాంటి భూములపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై ఇప్పటికే ఒక నివేదిక ఉంది! అయినా సరే... ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. తాజాగా.. ఫ్రీహోల్డ్ భూములపై నిర?యాన్ని మరో రెండు నెలలు వాయిదా వేసింది. దీంతో... చిన్న రైతులూ ఇబ్బంది పడుతున్నారు. అటు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ల ఆదాయమూ పోతోంది.


-మిగతా2లో




# బాలాజీ గోవిందప్ప అరెస్టు

మద్యం కేసులో కీలక మలుపు

మద్యం ముడుపులను షెల్ కంపెనీలకు మళ్లించిన వ్యవహారంలో గోవిందప్పే కీలకం

భారతీ సిమెంట్స్ డైరెక్టర్‌గా స్కామ్‌లో భూమిక

సీఏగా తెలివితేటలు వాడి తాడేపల్లికి సొమ్ములు

సిట్ విచారణ ఎగ్గొట్టి అజ్ఞాతంలో.. కరా?టకలో ఆచూకీ..

చివరికి చామరాజనగర్ జిల్లా బీఆర్‌హిల్స్‌లో అరెస్టు

బెజవాడకు తీసుకొస్తున్న అధికారులు.. నేడు కోర్టుకు!

జగన్ ఓఎస్డీ కుమారుని వ్యాపారాల్లో తనిఖీలు

హైదరాబాద్‌లో ఆరుచోట్ల సోదాలు, డాక్యుమెంట్లు సీజ్

ధనుంజయ్‌రెడ్డి, కృష్ణ మోహన్‌రెడ్డికి సుప్రీంలో మధ్యంతర ఊరట

మిథున్‌రెడ్డికి చుక్కెదురు.. మధ్యంతర రక్షణ ఆదేశాలు రద్దు

వైసీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక నిందితుడిని సిట్ అరెస్టు చేసింది. జగన్ కుటుంబానికి చెందిన భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ బాలాజీ గోవిందప్పను ఈకేసులో కరా?టకలో అదుపులోకి తీసుకుంది. మద్యం ముడుపులను షెల్ కంపెనీల్లోకి మళ్లించిన వ్యవహారంలో బాలాజీ పాత్రే కీలకమని సిట్ ఇప్పటికే గుర్తించింది. చార్టర్డ్ అకౌంటెంట్‌గా తన తెలివితేటలను వాడి తాడేపల్లి ప్యాలెసకు ఆయన సొమ్ములు తరలించారనేందుకు ఆధారాలు సేకరించింది. ఈ నెల 11న విచారణకు రావాల్సిందిగా సిట్ ఈ నెల తొమ్మిదో తేదీన ఇచ్చిన నోటీసును తోసిపుచ్చి, బాలాజీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన ఆచూకీని కరా?టకలో గుర్తించిన సిట్ బ ృందం మంగళవారం అక్కడకు వెళ్లింది. మైసూరులోని ఓ రిసార్టులో ఉన్నట్టు తెలుసుకుని అక్కడకు వెళ్లింది. అయితే, అప్పటికే ఆ బసను బాలాజీ ఖాళీ చేసినట్టు తెలుసుకుంది. సాంకేతికతను వాడి చామరాజనగర్ జిల్లా యల్లందూరు తాలుకాలోని ఒక అటవీ ప్రాంతంలోని (బీఆర్ హిల్స్) వెల్‌నెస్ సెంటర్‌లో ఆయనను కనుగొంది.

# రాష్ట్ర ఆదాయం పెంచండి

**మద్యం సరఫరా, అమ్మకాల ట్రాకింగ్** పొరుగు రాష్ట్రాల మద్యం అక్రమంగా రాష్ట్రంలో విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగేలా సరఫరా నుంచి అమ్మకం వరకు రియల్ టైమ్‌లో ట్రాక్ చేయాలని చెప్పారు. కర్ణాటక, తమిళనాడులో రవాణా ఆదాయం పెరుగుతుంటే ఏపీలో ఎందుకు తక్కువగా వస్తోందని ప్రశ్నించారు. దీనికి కారణాలు అన్వేషించి సరైన విధానాలు అవలంబించాలని చెప్పారు. నెలవారీ లక్ష్యాలను అధిగమించేలా ఆదాయార్జన శాఖలు ప్రయత్నించాలని అన్నారు. బంగారం అత్యధికంగా కొనుగోలు చేస్తున్న రాష్ట్రాల్లో దేశంలోనే ఏపీ ముందున్నప్పటికీ పన్ను ఆదాయం ఆ స్థాయి లో ఎందుకు లేదో పరిశీలించాలని చెప్పారు, పన్ను ఎగవేతలు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గనులు, అటవీ ఇలా అన్ని రకాల ఆదాయాలు కలిపి 2025-26 సంవత్సరానికి రాష్ట్ర సొంత ఆదాయం రూ. 1,34,208 కోట్లు ఆర్జించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది గత ఏడాది కంటే 29శాతం అధికం. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1నుంచి మే 11వరకు వాణిజ్య పన్నులు, అటవీ ఆదాయంలో తగ్గుదల కనిపించగా, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అనూహ్యంగా ఆదాయం పెరిగింది. 2024-25లో ఇదే కాలానికి కేంద్రం నుంచి రూ. 17,170 కోట్లు రాగా.. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.12,717 కోట్లు మాత్రమే (26% తక్కువ) వచ్చిందని సీఎంకు అధికారులు వివరించారు.

**కొత్త ఎక్సైజ్ పాలసీతో ఆదాయం పెరుగుదల** రాష్ట్రంలో కొత్తగా తీసుకువచ్చిన ఎక్సైజ్ పాలసీతో ఆదాయం పెరిగింది. 2024-25లో రాష్ట్రానికి ఎక్సైజ్ ఆదాయం రూ. 28,842 కోట్లు వచ్చింది. ఇది అంతకుముందు ఏడాది కన్నా 14.84 శాతం ఎక్కువ. అయితే దక్షిణాది రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకతో పోల్చుకుంటే ఏపీలో ఎక్సైజ్ ఆదాయం ఇప్పటికీ తక్కువగానే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో రాష్ట్రానికి రూ.2,116 కోట్ల ఆదాయం రాగా, ఈ ఏడాది మొత్తం ఎక్సైజ్ ద్వారా రూ. 33,882 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నట్టు అధికారులు వివరించారు.

**ఎర్రచందనం నిల్వలపై సమగ్ర అధ్యయనం** రాష్ట్రంలో ఎర్రచందనం నిల్వలను అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించేలా కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వేల కోట్ల రూపాలయ విలువైన ఎర్రచందనం మన రాష్ట్రానికి మాత్రమే సొంతమని దీనిని విక్రయించడం ద్వారా పెద్దఎత్తున ఆదాయం ఆర్జించవచ్చన్నారు. రాష్ట్రంలో ఎన్ని టన్నుల ఎర్రచందనం నిల్వలు ఉన్నాయి, వాటి విలువ ఎంతనే దానిపై కమిటీ వేసి స్పష్టమైన నివేదిక ఇవ్వాలని చెప్పారు. తెలంగాణకు హైదరాబాద్ నుంచే 75 శాతం ఆదాయం వస్తుందని, ప్రస్తుతం అలాంటి అవకాశం ఏపీకి లేనందున ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలని సీఎం అన్నారు.

# 91 పెద్ద కంపెనీలు వస్తున్నాయ్



రాష్ట్రానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. మంగళవారం ఉండవల్లి నివాసంలో రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస)పై సమీక్ష నిర్వహించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఆ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు పెట్టి, 1,41,407 ఉద్యోగాలను కల్పించేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై మంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఈ కంపెనీలన్నింటికీ త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని ఐటీ శాఖను ఆదేశించారు. ప్రతిపెద్ద కంపెనీకి ఒక నోడల్ అధికారిని నియమించాలని, యూనిట్లు వేగవంతంగా స్థాపించేలా యంత్రాంగం చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగులు కీలక భూమిక వహిస్తారని చెప్పారు. ఐటీ కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలను తక్షణమే ఇవ్వాలన్నారు. అలాగే రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. విశాఖ నగరాన్ని ఐటీ హబ్‌గా వేగంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

**వాట్సాప్ ద్వారా మరిన్ని సేవలు** ప్రభుత్వానికి సంబంధించి పౌర సేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం 317 రకాల సేవలు మనమిత్ర వాట్సాపలో అందుబాటులో ఉన్నాయన్నారు. వాటిని నెలాఖరుకు 400కు విస్తరించాలని ఆర్‌టీజీఎస్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూతో సహా పలు ప్రభుత్వ సేవలన్నింటినీ వాట్సాప్ ద్వారా అందించాలన్నారు. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్‌చెయిన్, క్యూఆర్ కోడ్‌తో నిర్ధారించుకునేలా టెక్నాలజీని అనుసంధానం చేయాలన్నారు. ప్రభుత్వ శాఖల ఉత్తర్వులన్నీ ఒకే వేదికపైకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులను రహస్యంగా ఉంచాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపాలిటీలు, పంచాయతీల్లో పన్నుల బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ సందేశాలు పంపాలన్నారు. వచ్చేనెల 9, 10 తేదీల్లో విశాఖలో జరగనున్న ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసను మరింత సరళతరం చేయాలన్నారు. చిరువ్యాపారులు, చిన్నతరహా పరిశ్రమలకు సింగిల్ సర్టిఫికేషన్ జారీ చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సహకారం తీసుకోవాలన్నారు. సమావేశంలో ఐటీశాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉద్యోగాల కల్పనకు యాక్షన్ ప్లాన్** నైపుణ్యాభివృద్ధి విభాగాల ద్వారా పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జిల్లాలవారీగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంటర్, వృత్తి విద్యలను బలోపేతం చేయాలన్నారు. తద్వారా ఐదేళ్లలో లక్షల సంఖ్యలో ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం నైపుణ్యాభివృద్ధిశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. నైపుణ్యం పోర్టల్‌ను సింగిల్ ప్లాట్ ఫామ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. నైపుణ్య శిక్షణ పొందిన యువతను పరిశ్రమలతో అనుసంధానం చేయడం ద్వారా ఉద్యోగాల కల్పనను ట్రాక్ చేయాలన్నారు. విదేశాల్లో ఉద్యోగావకాశాల గురించి ఓంక్యాప్ ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో అధికారులు కూడా పూర్తిస్థాయిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. మంగళవారం ఆయన పరిశ్రమలశాఖ అన్ని జిల్లాల జీఎంలతో మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లాల్లోని పెండింగ్ ప్రాజెక్టులు, పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న కంపెనీలకు అనుమతుల వివరాలపై ఆరాతీశారు. సీఎం అధ్యక్షతన నిర్వహించిన ఐదు ఎస్ఐపీబీ సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. పరిశ్రమలకు అనుమతుల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదన్నారు.

# బాలాజీ గోవిందప్ప అరెస్టు

అక్కడ సేద తీరుతున్న బాలాజీని అదుపులోకి తీసుకుంది. బీఆర్ హిల్స్‌లో ఒక్కసారిగా సిట్ అధికారులను చూడటంతో ఆయన అవాక్కయ్యారు. మారు మాట్లాడకుండా వచ్చి పోలీసు వాహనంలో ఎక్కి కూర్చున్నారు. ఆ వెంటనే స్థానిక కోర్టుకు బాలాజీని తరలించారు. కోర్టు అనుమతితో విజయవాడకు తీసుకొస్తున్నారు. బుధవారం సాయంత్రం లేక గురువారం విజయవాడ సీఐడీ కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మద్యం స్కామ్ కేసులో బాలాజీ గోవిందప్పను ఏ33గా నిందితుల జాబితాలో సిట్ చేర్చింది. రాజ్ కసిరెడ్డి(ఏ 1) నుంచి బాలాజీ గోవిందప్ప వరకూ ఈ కేసులో ఇప్పటి వరకూ ఐదుగురు అరెస్టయ్యారు. .

**షెల్ కంపెనీలు సృష్టించి.. ముడుపులు మళ్లించి..** గత ప్రభుత్వంలో జగన్ తాడేపల్లి ప్యాలెసకు రూ.3,200కోట్ల మద్యం ముడుపులు చేరినట్టు పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీఐడీ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించింది. విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు (ఐజీ ర్యాంక్) నేతృత్వంలో సిట్‌ను రంగంలోకి దించింది. తాడేపల్లిప్యాలెస్‌కు మద్యం సొమ్ములు చేర్చడంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి, మాజీ సీఎం ఓఎస్డీ కృష?మోహన్‌రెడ్డి, భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్ గోవిందప్ప బాలాజీల పాత్రను సిట్ అధికారులు పసిగట్టారు. వీరిలో బాలాజీ వృత్తిరీత్యా చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరు సమీపంలోని వి.కోట మండలం పీ.కొత్తూరు ఆయన గ్రామం. చిత్తూరు జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులుకు ఆయన సోదరుడు. సీఏ చదివిన బాలాజీ కొంతకాలం బెంగళూరులో ఉన్నారు. ఆ తర్వాత ఆస్ట్రేలియా వెళ్లి ఉద్యోగం చేశారు. హైదరాబాద్‌కు తిరిగివచ్చి 2009లో అప్పటి ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ విజయసాయిరెడ్డి వద్ద చేరారు. ఆయన ద్వారానే జగన్ కుటుంబానికి చేరువయ్యారు. వైసీపీ ఆవిరావంతో విజయసాయి రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో బాలాజీ పూర్తి స్థాయిలో భారతీ సిమెంట్స్‌తో పాటు జగన్,భారతి ఆర్థిక లావాదేవీలను దగ్గరుండి చక్కబెడుతూ, వారికి అత్యంత సన్నిహితునిగా మారారు .అనతికాలంలోనే భారతీ సిమెంట్స్ డైరెక్టర్‌గా ఎదిగారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక లిక్కర్ పాలసీ మొదలు ముడుపుల వసూళ్ల వరకూ ప్రతి అడుగులోనూ బాలాజీ పాత్ర ఉంది. రాజ్ కసిరెడ్డి తెచ్చి ఇచ్చిన కోట్లాది రూపాయల మద్యం ముడుపులను ఊరు పేరు లేని షెల్ కంపెనీల్లోకి మళ్లించడంలో మాస్టర్ మైండ్ గోవిందప్పదేనని సిట్ ఆధారాలు సేకరించింది. మొత్తం బాగోతాన్ని పసిగట్టిన అధికారులు ఆయనను విచారించి అంతిమ లబ్ధిదారు ఎవరో తేల్చబోతున్నారు. రూ.కోట్లాది రూపాయలు ఎవరికి చేర్చారు.. ఎవరి ఆదేశాల మేరకు ఎక్కడ దాచారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో సృష్టించిన షెల్ కంపెనీలు ఎవరివి.. వాటిలో ఎవరి పేరుతో పెట్టుబడులు పెట్టారు... నకిలీ జీఎస్టీ ఇన్వాయిసలు, హవాలా మార్గంలో వెళ్లిన డబ్బుల వివరాలు కక్కించనున్నారు. కాగా, 2009లోనూ అప్పటి సీబీఐ, ఈడీ కేసుల్లో బాలాజీకి నోటీసులు వెళ్లాయి. సరైన ఆధారాలు లేకపోవడంతో ఆ కేసుల నుండి ఆయన బయటపడ్డారు.

**అన్నకోసం పట్టుబట్టి జడ్పీపీఠం** జిల్లా పరిషత్ ఎన్నికల్లో బాలాజీ తన అన్నయ్య శ్రీనివాసులును పట్టుబట్టి మరీ చిత్తూరు జడ్పీ ఛైర్మన్‌గా ఎంపిక చేసుకోగలిగారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అనుచరులకు ఆ పదవి కట్టబెట్టాలని ఎంత ప్రయత్నించినా, ఆయన ప్రయత్నాలు ఫలించలేదు. స్వయానా అప్పటి సీఎం జగన్ సతీమణి భారతి సూచనతో శ్రీనివాసులు జడ్పీ ఛైర్మన్‌గా నియమితులవడం అప్పట్లో వైసీపీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.

**నిన్న విజయసాయి.. నేడు గోవిందప్ప..**

జగన్ దురాశకు ఇద్దరు ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్లు ఆయుధాలుగా మారడం గమనార్హం. నెల్లూరు జిల్లాకు చెందిన విజయసాయి రెడ్డి పెద్ద పెద్ద సంస్థలకు ఆడిటర్‌గా పనిచేస్తూ జాతీయ స్థాయిలో పెరు తెచ్చుకున్నారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ అత్యాశకు సహకరించారు. తండ్రి మేళ్లకు తనయుడికి లబ్ధి కలిగించే క్రమంలో సూట్‌కేసు కంపెనీలు ఏర్పాటు చేయించి రూ.43వేల కోట్ల కుంభకోణంలో సీబీఐకి విజయసాయి చిక్కి విలవిల్లాడారు. మొత్తం పదకొండు కేసులను నమోదు చేసిన సీబీఐ.. దాదాపు అన్నింట్లోనూ సాయిరెడ్డిని ఏ2గా చేర్చింది. హైదరాబాద్‌లో అరెస్టు చేసి అప్పట్లో చంచల్‌గూడ జైలుకు పంపించింది. ఇక రెండో సీఏ బాలాజీ గోవిందప్ప. జగన్ సీఎంగా ఉండగా జరిగిన మద్యం స్కామ్‌లో అక్రమ సొమ్ములను షెల్ కంపెనీల్లోకి మళ్లించి దాచేందుకు బాలాజీని వాడారు. ఇప్పుడు ఆయన సిట్‌కు చిక్కి జైలు ఊచలు లెక్కించనున్నారు. కొసమెరుపు: విజయసాయిరెడ్డి దగ్గరే మొదట బాలాజీ సీఏగా పనిచేశారు. విజయిసాయి ద్వారానే జగన్, భారతీలకు దగ్గరయ్యారు. ఆ కుటుంబం కారణంగానే అప్పట్లో విజయసాయి జైలుకు వెళితే, ఇప్పుడు బాలాజీ వంతు వచ్చింది.

## హైకోర్టు సీజేతో సీఎం చంద్రబాబు భేటీ

హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని సీజే నివాసంలో మంగళవారం ఈ భేటీ జరిగింది. ఈ సందరరేగా అమరావతిలో నూతనంగా నిర్మించనున్న హైకోర్టు డిజైన్లను సీజేకి చూపించారు. హైకోర్టు భవన నిర్మాణానికి సంబంధించిన సలహాలు సూచనలు చేయాలని కోరారు. కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు అంశం వీరి మధ్య చర్చకు వచ్చింది. ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఛైర్మన్ నియామకానికి సీజే ప్యానెల్ ఆమోదం తెలపాల్సి ఉన్న నేపథ్యంలో ఆ పదవిలో శివారెడ్డిని నియమించనున్నట్లు సీజేకి చంద్రబాబు తెలిపారు.



# నెలలకొద్దీ నాన్చుడు

**జగన్ హయాంలో ఇలా...** తన రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడానికి, కాళ్లబేరానికి వచ్చిన వారితో సెటిల్‌మెంట్ చేసేందుకు వీలుగా నిషిద్ధ భూములపై వైసీపీ సర్కా రు అడ్డగోలు నిర?యాలు తీసుకుంది. అనేక ప్రాంతాల్లో వివాదాస్పద, సంశయాత్మక భూములను నిషేధ జాబితా నుంచి బయటకు తీసి ఫ్రీ హోల్డ్ చేశారు. అయితే... ఇలా నిషేధ జాబితా నుంచి బయటికి వచ్చిన భూములన్నీ అక్రమం కాదు. కొన్ని.. సక్రమమూ ఉన్నాయి. అందులో నే... రెండెకరాల లోపు చిన్న, సన్నకారు రైతులకు చెందినవీ ఉన్నాయి. ఇలాంటి వారంతా తమ భూములను విక్రయించుకునేందుకు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునేందుకు, రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు సిద్ధమయ్యారు. కానీ.. కూటమి సర్కారు మొత్తంగా 'ఫ్రీహోల్డ్' భూములపై రిజిస్ట్రేషన్లు, లావాదేవీలను నిలిపివేసింది. ఎన్నికల ముందు జగన్ సర్కారు హడావుడిగా ఫ్రీ హోల్డ్ చేసిన భూములను తిరిగి నిషిద్ధ జాబితాలో చేర్చాలా? అలా వదిలేయాలా? లేక, కేటగిరీలుగా విభజించి చేయాలా? ఇలాంటి అంశాలను పరిశీలించాల్సి ఉంది. కానీ... నెలలు గడుస్తున్నా తుది నిర?యం తీసుకోవడంలేదు.

**నాడు 13 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్** జగన్ ప్రభుత్వం అసైన్డ్ భూముల చట్టం- 1977ను సవరించిన సంగతి తెలిసిందే. అసైన్ చేసి 20 ఏళ్లు దాటిన భూములను నిషేధ జాబి తా 22(ఏ) నుంచి తొలగించి ఆ భూములపై రైతులకు శాశ్వత హక్కులు(ఫ్రీ హోల్డ్) కల్పిస్తామని 2023 డిసెంబరులో జీఓ 596 జారీ చేసిం ది. ఆ తర్వాత ఏకంగా 13 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశారు. వీటిలో 5.75 లక్షల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు కూటమి ప్రభుత్వం చేయించిన విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్‌లో ఎవరెవరు లబ్ధిపొందారో నిగ్గుతేల్చాల్సి ఉంది. ఇది ప్రభుత్వం చేతిలో పనే. ఫ్రీ హోల్డ్‌తో లబ్ధిపొందిన పెద్దలు, నేతలు ఎవరో గుర్తించే బాధ్యతను అధికారులకు అప్పగించాలి. గత ఏడాది ఆగస్టులో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌లపై నిషేధం విధించారు. తొలుత 2 నెలలపాటు నిషేధం అన్నారు. ఆ తర్వాత ప్రతి రెండు నెలలకోసారి పొడిగిస్తున్నారు. దీనిపై విమర్శలు రావడంతో సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసా ద్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసింది. తొలిసారిగా ఉపసంఘం భేటీఅయినా నిర?యమూ తీసుకోలేదు. ఉపసంఘం రెండో భేటీ వాయిదా పడింది. ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌లపై నిషేధాన్ని మరో రెండు నెలల పాటు... అంటే జూలై 11 వరకు పొడిగించారు.

**పరిష్కారం చూపలేరా...** జగన్ ప్రభుత్వంలో 5.75 లక్షల ఎకరాల భూ ములను అక్రమంగా ఫ్రీ హోల్డ్ చేశారని ప్రభుత్వం గుర్తించింది. ఈ డేటా ప్రభుత్వం వద్ద ఉంది. ఈ అక్రమాలకు బాధ్యులెవరో కూ డా సమాచారం ఉంది. ఆ భూములను తిరిగి నిషేధిత జాబితాలో చేర్చడం లేదా.. రిజిస్ట్రేషన్లు ఆపివేయడం చేస్తే సరిపోతుంది. ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో ప్రభుత్వం ఓ స్పష్టమైన విధాన నిర?యం తీసుకోవ చ్చు. మంత్రివర్గ ఉపసంఘానికి రెవెన్యూశాఖ దీనిపై 4 నెలల క్రిత మే నివేదిక ఇచ్చింది. దాని ప్రకారం చర్యలు తీసుకున్నా సమస్యకు ఓ పరిష్కారం లభించి ఉండేదని సీనియర్ అధికారులు చెబుతున్నారు. ఫ్రీ హోల్డ్‌ను కొనసాగిస్తూ జీఓ 596ను అమలు చేయాలనుకుంటే.. 50 సెంట్లు, ఎకరం, రెండు ఎకరాలున్న చిన్న రైతుల భూములను రిజిస్ట్రేషన్‌కు అనుమతి ఇవ్వాలి. అందులో బినామీ రిజిస్ట్రేషన్‌లు జరగకుండా చూసుకోవాలని రెవె న్యూ శాఖ నివేదించింది. ఒక వేళ ఫ్రీ హోల్డ్ అమలు చేయవద్దనుకుంటే అదే విషయాన్ని ప్రకటించాలి. కానీ, ఈ రెండింట్లో ఏ నిర?యం తీసుకోకుండా పది నెలలుగా నాన్చడం వల్ల భూముల రిజిస్ట్రేషన్ అవసరం ఉన్న పేద రైతుల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంటోంది. అదే సమయంలో.. వైసీపీ కూడా 'మేం మేలు చేస్తే, ఈ ప్రభుత్వం వచ్చి అడ్డుకుంది' అని ప్రచారం చేస్తోంది.

## అటవీ భూముల్ని రక్షించలేని అధికారులపై చర్యల

### పెద్దిరెడ్డి కుటుంబ ఆక్రమణలపై క్రిమినల్ కేసులు

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు



వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం నుంచి అటవీ భూములను రక్షించలేని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. విజిలెన్స్ డీజీ నివేదిక, సిఫారసులకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. చిత్తూరు జిల్లాలో అటవీ, ప్రభుత్వ, బుగ్గమఠం భూములను పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించిందన్న ఆరోపణలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ విచారణ జరిపి, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఈ నివేదికలో సంబంధిత శాఖల భూములు ఆక్రమణకు గురవుతుంటే రక్షించలేని వారిని బాధ్యుల్ని చేయాలని, ఆక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిఫారసు చేశారు. ఈ నివేదికను పవన్ పరిశీలించారు. విజిలెన్స్ డీజీ సిఫారసులకు అనుగుణంగా చర్యలకు ఉపక్రమించాలని స్పష్టం చేశారు. అలాగే.. అటవీ భూములు ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులతో పాటు అటవీ, పర్యావరణ చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.

## బదులు చెప్పలేకే ఈటలపై ఎదురుదాడి

### కాంగ్రెస్ నేతలపై బీజేపీ ఎమ్మెల్యేల ఫైర్

అభివృద్ధి పేరిట గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పేదల ఇళ్లను కూల్చివేస్తున్న అంశంపై ఎంపీ ఈటల రాజేందర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేయడంపై బీజేపీ ఎమ్మెల్యేలు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చేతకానీతనానికి ఇదే నిదర్శనమని విమర్శించారు. ఈ మేరకు బీజేపీ ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, రామారావు పవర్, పైడి రాకేష్ రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డితో ఎదురుదాడి చేయించడం సరికాదన్నారు. పేదలకు ఎలాంటి పునరావాసం కల్పించకుండా వారి నివాసాలను హైడ్రా కూల్చివేస్తుందని ఈ అంశంపై సీఎం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

**ఈటల.. నకిలీ బీసీ: టీపీసీసీ** ఈటల రాజేందర్ నకిలీ బీసీ అని, ఓట్ల కోసమే ఆయన బీసీ కార్డు వాడుతున్నాడని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ ఆరోపించారు. బీజేపీలో అధ్యక్ష పదవి రాలేదన్న మానసిక క్షోభలో ఉన్న ఈటల.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నోరు జారుతున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్ల కోసం హైడ్రాను విమర్శిస్తున్నారని ధ్వజమెత్తారు.



# జీవితంలో మన స్థాయి ఏదైనా ఆనందంగా, ఆస్థాయిలోనే జీవిస్తూ ఉంటే కొంత ప్రశాంతత దొరుకుతుంది.

## -ఇతరుల స్థాయి కోసం మనకు తహ తహ అనవసరం.

**మంత్రాలయం మే13 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఉద్యోగం చేస్తున్నప్పుడు కష్టపడి పనిచేసి కొంత ఖర్చు చేసుకొని మరికొంత దాచు కోండి. ఇతరులతో పోల్చు కుంటే మనకు శాంతి దూరం గఅవుతుంది. మనకు చుట్టూ వున్న వాళ్ళల్లో కొంతమంది డబ్బు, ఇతర ఆస్తులు సంపాదించి బాగా సెటిల్ అయ్యారు, తాము ఆఆర్థిక స్థితిలో లేము అని వాపోవటం జరుగుతుంటుంది. వాస్తవానికి వీళ్ళు అనుకునే సెటిల్ అయిన వారు కూడా అనేక సమస్యలు కలిగి సతమతమవుతుంటారు. అది తెలుసుకొంటే వీరు స్థిమిత పడతారు. మనకున్న మెరిట్ ను, విశేషాలనూ ఇతరులకు చెప్పి, వారికి మన ప్రతిభ చాటాలి అనే తహ తహ ఎక్కువ ఉండ కూడదు. మన పిల్లలో, మనవళ్ళో ఎక్కువ మేధగా, మెరిట్ ఉంటే అవతలి వారికి మన ప్రదర్శన చాలా తక్కువ స్థాయిలో ఉంటే మంచిది. మనం ప్రదర్శన పెంచిన కొద్దీ అవతలి వారు మనకు దూరం అవుతారు. సంగీతం, చిత్రలేఖనం లో ప్రవేశం పెంచుకొంటే మనకు కొంత సమయం అర్థవంతంగా గడుస్తుంది.ఒక స్థాయి దాకా ఆధ్యాత్మికత మనకు ధైర్యం, సంతోషం ఇస్తుంది. మన శక్తికి మించిన ఉపవాసాలు, పూజలు శరీరాన్ని బాధ పెడతాయి. ఇవన్నీ మన కోసం చేసుకుంటున్నవి. మనం పూజ సాధన ఇతరులకు గొప్ప ఏమీ లేదు. మనం మంచి విషయాలు తెలుసుకుంటే ఆసక్తి ఉన్నవాళ్లకు చెప్పవచ్చుకానీ, అందరూ మనం చెప్పినవి వినాలి అనుకోవద్దు. మన ఆర్థిక పరిస్థితిని బట్టి, ఓపికను బట్టి యాత్రలు చేస్తే ఇతరుల పట్ల మన అవగాహన బాగుంటుంది. పుణ్యం వస్తుందనో, ఇంకా ఏదో జరుగుతుంది అనో రద్దీలు, తొక్కిసలాటలు వుండే చోట్లకు వెళ్ళద్దు. మనకు సురక్షితమైన ప్రశాంతత కావాలి. మన బంధువులు, మిత్రులలో లోపాలు ఉంటే వారికి తగిన దూరంలో ఉండి జాగ్రత్తలు తీసుకోండి తప్ప వారిని తెగనాడి శత్రువులు మార్చుకోవద్దు. ముందు మన లోపాలు సరి చేసుకోవటం ఉత్తమం. ఇతరుల నుండి ఫోన్ లు, గుర్తింపు ఎక్కువగా కోరుకుంటే మన సంతోషాన్ని వారి చేతిలో పెట్టినట్లే. ఫలానా వాళ్లు మన ఇంట్లో పెళ్ళికి రాకపోవటమో లేక మనలను వాళ్ళింట్లో ఫంక్షన్ కు పిలవకపోవటమో జరిగితే చాలా తేలికగా తీసుకోవాలి. ఇవి చాలా చిన్న విషయాలు. అన్నిటికంటే ముఖ్యం మన ఆరోగ్యం. మితాహారం, వ్యాయామం చాలా అవసరం. రిటైర్ అవ్వగానే అందరికీ పెళ్లి సంబంధాలు మొదలైనవి చూస్తూ ఇతరుల విషయాల్లో అతిగా స్పందించవద్దు. అంతకు ముందు ఎలా వున్నారో ఇప్పుడూ అలాగే వుండండి. నిజమైన పరోపకారాలు అలోచించి మరీ చేయండి. అవి మానవద్దు. కొద్ది దాన ధర్మాలు ఎంతో సంతోషాన్ని ఇస్తాయి

# కుజ దోషం అంటే ఏమిటి?

## -మన జాతకంలో కుజ దోషం ఉండటం వలన కలిగే నష్టాలు ఏమిటి?

**మంత్రాలయం మే13 (పల్లె వెలుగు ప్రతినిధి)** ఒకరి జన్మజాతకంలో లగ్నం, చంద్ర, శుక్ర గ్రహాల నుంచీ కుజుడున్న స్థానాన్ని లెక్క వేసినప్పుడు కుజుడు 2,4,7,8,12 స్థానలలో ఉంటే దోష ప్రదుడు అని శాస్త్రం. దోష ప్రదుడైన కుజుని ప్రభావం తో వివాహం ఆలస్యం కావచ్చు. ఒకసారి ఖాయం అనుకున్న సంబంధం చేజారవచ్చు. వైవాహిక జీవితం ఒడిదుడుకులకు లోను కావచ్చు. కుటుంబంలో శాంతియుతమైనవాతావరణం ఉండకపోవచ్చు. తీవ్రమైన దోషము అయితే కళత్ర నష్టం కలుగవచ్చు. ప్రస్తుత పరిస్థితులలో ఆలస్య వివాహం అన్నది సాధారణ విషయమే అయినట్లున్నది. మునుపురోజులలో లేని విడాకులు అన్నది ప్రస్తుత కాలంలో కుజదోషప్రభావంగా అర్థం చేసుకోవచ్చు. పైన చెప్పినట్లుగా లగ్న, చంద్ర, శుక్ర గ్రహాలనే మూడు పరిశీలనా స్థానాలనుంచీ చూస్తే, కుజ దోషం లేని జాతకమే ఉండదు అనిపిస్తుంది. శుక్రుడి నుంచీ పరిశీలన చేసే వారు తక్కువే. లగ్న, చంద్రుల నుంచీ చూసినప్పుడు కూడా కొన్ని మినహాయింపులు శాస్త్రం చెప్పింది. కుంభంలోకానీ, సింహం లో కానీ దోషం ఇవ్వడు. రెండవ స్థానంలో వున్న కుజుడు ఆ రాశులు మిథునం కానీ కన్య కానీ అయినప్పుడు కుజ దోషం అని అనుకోరాదు. కుజుడు మేష రాశిలో కానీ, వృశ్చిక రాశిలో కానీ ఉండి, అవి 4 స్థానం అయితే, కుజ దోషం అని భావింపరాదు. కుజుడు 7 వ స్థానమందుండి, ఆ ఏడవ స్థానం మకర రాశి కానీ, కర్కాటక రాశి గానీ అయితే దోషం నుండీ మినహాయింపు ఉంటుంది. ధనూ రాశిలో గానీ, మీన రాశిలో గానీ ఉన్నప్పుడు అవి అష్టమ స్థానాలు అయితే దోష ప్రదుడు కాదు ఇలా 2,4,7,8,12 స్థానాలలో కుజుడు కొన్ని లగ్నలకు దోషం ఇవ్వడని మినహాయింపు చెప్పారు. అలాగే ఇంకొక మినహాయింపు ఏమిటంటే గురువుతో గానీ, చంద్రునితో గానీ యుతి పొందిన ( కలసి ఉన్న ) కుజుడు దోషమివ్వడని శాస్త్ర ఉవాచ. అలాగే కొన్ని నక్షత్రాలకు కుజ దోషం వర్తించదనే అభిప్రాయం కూడా ఉన్నది. ఇంకొక అడుగు ముందుకు వేసి, కుజ మహా దశ బాల్యంలోఅయిపోయినా, మరీ పెద్ద వయస్సులో వచ్చినా ( 60 ఏళ్ళు ) దోషాన్ని తేలికగా తీసుకునే అభిప్రాయమూ వర్తమానంలో వినపడుతుంది. అర్థం చేసుకోవాల్సిన విషయం ఏమిటంటే, కేవలం కుజ దోషం కారణంగానే వైవాహిక జీవితం లో కష్టాలు, కడగళ్ళు రావు. కుజుడు ఉగ్రమైన గ్రహం కాబట్టి, భయపడడం సమంజసమే అయినా, పూర్తి స్థాయిలో రెండు జాతకాలూ పొంతన చూడాలి.

# ఇది ఉగ్రవాదాన్ని అణచటానికి ఉగ్రవాదులపై చేస్తున్న యుద్ధం..





**అనంతపురం మే 13పల్లె వెలుగు ప్రతినిధి** ఇది హర్షించ తగ్గ విషయం... ఇదేదో పొలిటికల్ స్టంట్ లా కాకుండా పూర్తిగా ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో తుడిచి పెట్టే వరకు ఈ యుద్ధాన్ని ఆపకూడదు. కాకపోతే మత ఉన్మాదంతో అంధ భక్తి తలకెక్కిన కొందరు హిందూ, ముస్లిముల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టటానికి అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు... వాడెవడో మతం చూసి చంపాడని వాడి మతాన్ని వీళ్ళు చూస్తున్నారు... వాడిని బట్టి మొత్తం ముస్లిం సమాజాన్ని బోనులో నిలబెట్టటానికి కుట్రలు పన్నుతూనే ఉన్నారు... ఆ మాటకొస్తే ఆ తీవ్రవాదులతో పోరాడి ప్రాణాలు అర్పించింది ఓ ముస్లిం...ఆ తీవ్రవాదుల నుండి తప్పించటానికి మతం చూడకుండా జనాల్ని తమ భుజాలపై మోసుకుని కాపాడింది కూడా ముస్లిమే... ఇప్పుడు ఆ తీవ్రవాదుల స్థావరాలపై ప్రకటించబడిన ఆపరేషన్ సింధూర్ యుద్ధానికి సారథ్యం వహిస్తుంది కూడా ఓ ముస్లిమే... ఆ యుద్ధంలో ఆధునిక రాఫెల్ ఫైటర్ జెట్ లను మొట్టమొదటి సారి నడుపుతూ ఈ యుద్ధంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది కూడా ఓ ముస్లిమే... వాస్తవం ఇదైనప్పుడు ఉగ్రవాదులందరూ ముస్లిములే లేదా ఇస్లాం ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తుంది అంటూ చిల్లర మాటలు చెప్పే వాళ్లు ఇప్పుడేమంటారు? కాబట్టి దీన్ని కేవలం ఉగ్రవాదులపై మన భారత దేశ సైనికులు చేస్తున్న యుద్ధం లానే చూడాలి తప్ప ఇందులో హిందూ-ముస్లిం యాంగిల్ వెతకకూడదు... హిందూ ముస్లిముల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టటానికి కల్మాలు చదివించి చంపిన ఆ దేశపు దుర్మార్గులకు, కల్లిబొల్లి వాట్సాప్ కథలతో మత విద్వేషాలను రెచ్చగొట్టాలని చూసే ఈ దేశపు దుర్మార్గులకు హిందూ, ముస్లిం ఐక్యతతోనే దెబ్బ కొట్టాలి

## ముచ్చుమర్రిలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణి



**నంద్యాల ప్రతినిధి. మే 13 . (పల్లె వెలుగు** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమరి గ్రామంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు టిడిపి మెంబర్షిప్ కార్డులను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి గ్రామ పెద్దలు వెంకట్రామిరెడ్డి, విద్యార్థి సంఘ నాయకుడు కుమ్మరి నాగరాజు, టిడిపి నాయకులు రాజు, బసవగౌడ్, బొల్లవరం స్వాములు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వారిచే వీల్ చైర్ వితరణ

**చిత్తూరు జిల్లా, బ్యూరో, పల్లె వెలుగు) మే 13 :** కుప్పం నియోజకవర్గం కంగుంది గ్రామంలోని అనారోగ్యంతో నడవలేని పరిస్థితిలో ఉన్న వికలాంగుడు మణికు మంగళవారం లయన్స్ క్లబ్ అడ్వైజర్ మహేష్ ఆధ్వర్యంలో ఆధునిక వీల్ చైర్ అందించారు. వికలాంగుడు మణి కుప్పం లైన్ క్లబ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, డైరెక్టర్ సెల్వం, శివ, సర్పంచ్ ధన శేఖర్, స్థానిక నాయకులు దివాకర్, షరీఫ్, నవీన్, కార్తీక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## సన్నవారిపల్లెలో టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ.





**మర్రిపాడు మే 13 పల్లె వెలుగు :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయా శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో మర్రిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు మరియు మర్రిపాడు మండలం మాజీ టీడీపీ అధ్యక్షులు శాఖమూరి. నారాయణ ఆదేశాల మేరకు సన్నవారిపల్లె టీడీపీ యువ నాయకులు గుమ్మ.రవీంద్ర రెడ్డి మరియు చాగం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 26వ బూత్ లోని టీడీపీ కుటుంబ సభ్యులకు మంగళవారం నాడు టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. యువనాయకులు రవి,సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో కార్యకర్తలకు ప్రమాద భీమానందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని..నాయకులు చంద్రబాబు నాయుడు ఈ సభ్యత్వ కార్డుల ప్రమాదభీమా గతంలో రెండు లక్షలుండగా దానిని పెంచిన ఘనత యువనేత నారా లోకేష్ కి దక్కుతుందని ఇద్దరు కొనియాడారు.ఆనం రామనారాయణ రెడ్డి నేత ృత్వంలో ఆత్మకూరులో తెలుగుదేశం పార్టీని మునుపెన్నడూ లేని విధంగా బలంగా తీర్చిదిద్ది 2029 లో ఆనం అండదండలతో ఆత్మకూరులో టీడీపీ పార్టీని మళ్ళీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కె యస్ యస్ సభ్యురాలు చాగం.సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడిన జింక

**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు ) మే 13 :** కుప్పం నియోజకవర్గం, మోడల్ కాలనీ సమీపంలో ఉన్న విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనం వద్ద 12 అడుగుల లోతులో ఉన్న నీటి సంపులో మంగళవారం మధ్యాహ్నం పడింది. స్థానికులు నీరు దాహానికి వచ్చి ఉంటుందని పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కే శ్రీనివాసులు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం నీటి సంపు నుంచి జింకను సురచితంగా పైకి తీసి తన ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు.



## గుమ్మడి గింజలతో (మధుమేహ నియంత్రణ) ఇన్ని ప్రయోజనాలా!



**అనంతపురం మే 13 పల్లె వెలుగు** రోజూ ఓ స్పూన్ గుమ్మడి గింజలు తింటే అనేక ప్రయోజనాలుంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చక్కటి నిద్ర, గుండెకు రక్షణ, మధుమేహ నియంత్రణ, రోగనిరోధక శక్తి పెరుగుదల వంటి ప్రయోజనాలుంటాయని పేర్కొంటున్నారు. వీటిలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్స్, ప్రొటీన్, ఆరోగ్య కరమైన కొవ్వులు, మెగ్నీషియం, పీచు పదార్థం, కెరటోనాయిడ్స్, విటమిన్-ఈ, ఒమేగా-3, ఒమెగా-6, జింక్ వంటి పోషకాలు ఉంటాయని వారు వివరిస్తున్నారు.

## ఈ నేల 20 నుంచి క్రికెట్ పోటీలు:కాలవ భరత్



**రాయదుర్గం మే 13 పల్లె వెలుగు ప్రతినిధి** యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలన్న ఉద్దేశ్యంతో ఈనెల 20 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం యువ నేత కాలవ భరత్ తెలిపారు. కాలవ క్రికెట్ లీగ్ పేరిట గతంలో నియోజకవర్గం వ్యాప్తంగా క్రికెట్ పోటీలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం కే సీ యల్ -2 పేరుతో ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. నియోజవర్గ స్థాయిలో మొదటి బహుమతి రూ. 1 లక్ష, ద్వితీయ బహుమతి రూ.50వేలు అందిస్తామన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపీ పుల్లయ్య మృతి



**అనంతపురం మే 13,పల్లె వెలుగు ప్రతి నిధి** అనంత మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య సోమవారం బళ్లారిలో అనారోగ్యంతో మ ృతి చెందారు. దీంతో వైసీపీ అనంత జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వీరి మరణం జిల్లాకు తీరనిలోటని తెలిపారు. హంద్రీనీవా జల సాధన కోసం అయన క ృషి చేశారని రాయలసీమలో సాగు, తాగునీటి కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించారని పార్లమెంట్ స్థాయిలో గళమెత్తారని పేర్కొన్నారు.

## మంత్రి సవిత రేపటి పర్యటన వివరాలు



**పెనుగొండ సత్యసాయి జిల్లా మే 13పల్లె వెలుగు ప్రతినిధి** పెనుకొండలో మంత్రి సవిత మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు పట్టణ పరిధిలోని శ్రీరాజేశ్వర కాలనీ (షీప్ ఫారం) సమీపాన గల రొద్దం రోడ్ రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఏపీఐఐపి ఎంఎస్ఎంఈ పార్క్ కి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా ఉదయం 10 గంటలకు పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాల యందు 60 కంపెనీల ప్రతినిధులతో జాబ్ మేళా కార్యక్రమం సందరరేగా జరుగు సమావేశంలో పాల్గొంటారు.

## బైక్ దొంగల హల్చల్




**అనంతపురం అర్బన్ మే14 పల్లె వెలుగు ప్రతినిధి** ఈజీ మనీ అలవాటు పడ్డ కొంతమంది యూవకుల పనే ఇది! ఈ తెలివి ని మంచి పనికి వాడితే కన్నా వాళ్ళలి సమాజానికి చాలా ఉపయోగ పడేది. అనంతపురంలో బైక్ దొంగలు హల్చల్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. అందుకు సంబంధించిన ద ృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు దొంగలను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## జిల్లాలో అర్ధరాత్రి భారీ వర్షం, ఉరుములు మెరుపులు



**అనంతపురం జిల్లా మే 13 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం జిల్లా వ్యాప్తంగా సోమవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో బీభత్సం స ృష్టించింది. నార్పల, అనంతపురం రూరల్, శింగనమల తదితర మండలాల్లో భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. కొన్ని రోజులుగా వేసవి ఉష్?గ్రతలకు అల్లాడుతున్న ప్రజలు ఈ వర్షంతో ఉపశమనం పొందారు. మరోవైపు మరో రెండు రోజుల పాటు జిల్లాకు వర్ష సూచన ఉన్నట్లు వాతావరణశాఖ తెలిపింది.

## చెట్టుకి ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య



**అనంతపురం అర్బన్ మే 13పల్లె వెలుగు** అనంతపురం రైల్వే స్టేషన్ పార్సిల్ ఆఫీసు వెనకాల మంగళవారం గుర్తు తెలియని మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మహిళా చెట్టుకు వేలాడుతూ ఉండటం గమనించిన స్థానికులు మూడో పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# జాబ్ కార్డులు పొందిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలి





## వేసవి దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలి ఉపాధిహామీ పనులు ద్వారా గ్రామాలు కళ కళ లాడాలి రూ. 25 లక్షలతో సానిగూడెంలో చేపట్టిన క్రొత్త చెరువు త్రవ్వకం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు/దెందులూరుచీఫ్ బ్యూరో, మే, 13 పల్లె వెలుగు జాబ్ కార్డులు పొందిన ప్రతీ ఒక్కరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో రూ 25 లక్షల వ్యయంతో సాగునీటి అవసరాలకు ఉపయోగపడే 68 ఏకరాలు క్రొత్త చెరువు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు త్రాగునీరు, మజ్జిగ వంటివి అందించాలని, ఎండ దెబ్బ తగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉదయం 6 గంటల నుండే పనులు ప్రారంభించి 10 లోపున పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామాలు అభివృద్ధి బాట పట్టాలని, గ్రామాలలో రోడ్లు,డ్రైనేజి వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు ఉపాధి హామీ పథకం ఎంతగానో తోడ్పడుతుందని, అంతేకాక ప్రజల వలసలను నివారించవచ్చన్నారు. 130 మంది ఉపాధి హామీ శ్రామికులతో చేపట్టిన పనులలో మంగళవారం ఎంత మంది పనికి వచ్చారని మస్తరు షీటును పరిశీలించి నాలుగు మంది ఎందుకు ఆబ్సెంటు అయ్యారని జిల్లా కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాయంత్రం పనులు చేపట్టాలన్నారు. పామాయిల్ కోతపనికి వెళ్ళారని బదులిచ్చారు. అక్కడ రోజుకి ఎంత కూలి వస్తుందని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు.అక్కడ రూ 500 ఇస్తారని బదులిచ్చారు. అక్కడ రోజంతా పనిచేస్తే 500 రూపాయలు మాత్రమే ఇస్తారని,ఇక్కడ కేవలం నాలుగు గంటలు పని చేస్తే రూ 290 రూపాయలు ఇస్తున్నామని,మరో 10 నిమిషాలు పని సమయం పెంచితే 307 రూపాయలు చొప్పున అందజేస్తామని జిల్లా కలెక్టరు స్పష్టం చేయగా ఉపాధి హామీ శ్రామికులు హర్షం వ్యక్తం చేశారు. పనులకు ఇబ్బంది ఏమైనా ఉన్నాయా, సమస్యలు ఉంటే తెలియజేయాలని,పనికి హాజరు కానివారికి మస్తరు వేసి డబ్బులు జమ చేస్తున్నారా, డబ్బులు సకాలంలో జమ అవుతున్నాయా,ఉపాధి హామీ పనులు లేనప్పుడు వ్యవసాయ పనులకు వెళ్తారా అనేక ప్రశ్నలు వేసి జిల్లా కలెక్టరు సమాధానాలను తెలుసుకున్నారు.అందరికీ చల్లని త్రాగునీరు అందిస్తున్నారా అడగగా నాలుగు టిన్నులు సిద్ధంగా ఉన్నాయని చెప్పగా ఇవి సరిపోతాయా అని అడగగా సరిపోతాయని అవసరమైతే మరల తెప్పిస్తున్నారని చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రథమ చికిత్స కిట్ ను పరిశీలించి వాటిలో ఏ మందులు ఉన్నాయో జిల్లా కలెక్టరు స్వయంగా పరిశీలించారు.వేసవి దృష్ట్యా భోజనం,అల్పాహారం తినుటకు చలువరాతి పందిర్లను జిల్లా కలెక్టరు పరిశీలించారు.వడ దెబ్బ తగిలితే ఏలా గుర్తుస్తారని, ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అడిగి తెలుసుకుని ఉపాధి హామీ శ్రామికులకు పూర్తిస్థాయిలో

జిల్జా కలెక్టరు అవగాహన కల్పించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వేసవికాలం గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేసుకునుటకు మంచి అవకాశం ఉన్నందున కావలసిన పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని, రైతులకు,గ్రామ ప్రజలకు ఉపయోగ పడేలా అభివృద్ధి కార్యక్రమాలు ఉండాలని సూచించారు.జాబ్ కార్డు పొందిన వారికి ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పని కల్పించాలని,అలాగే నిరీ?త సమయంలోగా వారి వారి ఖాతాలకు డబ్బులు జమచేసి, వారికి తెలియజేయాలని డ్వామా అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, డ్వామా పిడి కె.వి. సుబ్బారావు,తహాశీల్దారు బి.సుమతి,యంపిడివో కె.శ్రీదేవి,ఏపివో పి.ఫాతిమా, గ్రామ సర్పంచి సన్నిపల్లి రామక ృష?,పంచాయతీ కార్యదర్శి యన్.రవికిషోర్, మాజీ గ్రామ సర్పంచి యలమర్తి శ్రీనుబాబు,గ్రామ సచివాలయం,జాతీయ ఉపాధి హామీ టెక్నికల్ సిబ్బంది,ఆశా వర్కర్లు,గ్రామ నాయకులు, ఉపాధిహామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు..





# స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం...

పల్లె వెలుగు వెలుగోడు: ముస్లిం మైనారిటీ క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సయ్యద్ సబిహ పర్వీన్ సోమవారం ఒక ప్రకటన జారీ చేసినట్లు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ పథకం కింద మైనార్టీలకు చెందినవారికి రూ.లక్ష నుంచి రూ.8 లక్షల వరకు క్రైస్తవ మైనార్టీకి చెందిన వారికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు 50 శాతం సబ్సిడీ పొందగలరని తెలిపారు. ఈనెల 25వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని చెప్పారు వివరాలకు 984856449 9440822219 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

# జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభం

## -చదరంగం ఏకాగ్రతను పెంచుతుంది: డాక్టర్ రవి కృష్ణ




నంద్యాల ప్రతినిధి. మే 13 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో, జిల్లా చదరంగం సంఘం ప్రధాన కార్యదర్శి రామ సుబ్బా రెడ్డి నిర్వహణలో మంగళవారం సంజీవ నగర్ లో ఉన్న రామక ృష? విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 11సంవత్సరాల లోపు బాల బాలికల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి.ఈ సందరరేగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవిక ృష్ణ ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా ఎన్.ఆర్.జి .చెస్ అకాడమీ గౌరవాధ్యక్షులు రాజేష్, క్రీడాభారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్ పాల్గొన్నారు. డాక్టర్ రవి క ృష? మాట్లాడుతూ చదరంగం క్రీడ ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు అధికమవుతాయని అన్నారు. మొబైల్ ఫోన్ పిల్లలలో దుష్ప్రభావం చూపుతున్నదని, దాని నుంచి పిల్లల దృష్టి క్రీడలపై ఉండేలా చేస్తే పిల్లల మేధో వికాసం జరుగుతుందన్నారు. నిమ్మకాయల సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, కళలు వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొంటే క్రమశిక్షణ కూడా అలవడుతుందని, తల్లిదండ్రులు విద్యార్థులను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు.డాక్టర్ రవిక ృష?,రాజేష్ చదరంగం బోర్డుపై పావులు కదిలించి పోటీలు లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, క్రీడాభారతి జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ రాజేష్ లతోపాటు ఆర్బిటర్ సుజాత, వ్యాయామ ఉపాధ్యాయులు కళ్యాణ చక్రవర్తి, వందమంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వర స్వామి కి అష్ట దళ పాద పద్మారాధన సేవ



నంద్యాల ప్రతినిధి. మే 13 .పల్లె వెలుగు :నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో మంగళవారం భగవత్ సేవా సమాజ్ అధ్యక్షులు సూరయ్య కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి మంగళవారం అష్టదళపాద పద్మారాధన సేవ,108 స్వర? పుష్పములతో స్వామి కి అష్టోత్తర కార్యక్రమం నిర్వహించారు.మొట్టమొదటగా ఆదినాయకుడు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, అలంకరణ, హారతి నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు సభ్యులు పాల్గొన్నారు.

# చెరువులో గల్లంతైన ఐదుగురు పిల్లలు

కడప చీఫ్ బ్యూరో మే 13 పల్లె వెలుగు బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లి చెరువులో మధ్యాహ్నం సుమారు 03:00 గంటల సమయంలో వేసవి సెలవులకు తమ అవ్వ గారి ఊరు అయిన మల్లెపల్లికి వచ్చిన ఐదు మంది పిల్లలైన 1). చరణ్, వయసు 15 సంవత్సరములు, తండ్రి సుబ్బయ్య భోధనం గ్రామం, ఆళ్లగడ్డ, 2). పార్థు, వయసు 12 సంవత్సరంలు, తండ్రి సుబ్బయ్య, బోధనం, ఆళ్లగడ్డ, 3).హర్ష, వయసు 12 సంవత్సరాలు, తండ్రి రామకృష?, ఉప్పలపాడు, జమ్మలమడుగు,4). దీక్షిత్, వయసు 12 సంవత్సరములు, తండ్రి గంగాధర్, మల్లేపల్లి గ్రామం, బ్రహ్మంగారి మఠం మండలం, 5). తరుణ్ యాదవ్, వయస్సు 10 సంవత్సరములు, తండ్రి నారాయణ, మల్లెరు కొట్టాలు, శ్రీ అవధూత కాశినాయన మండలం అనువారు మల్లేపల్లి చెరువు నందు ఈతకు దిగి గల్లంతయినట్టు, సదరు పిల్లల బట్టలు మరియు చెప్పులు చెరువు ఒడ్డున ఉన్నట్లు రాబడిన సమాచారం మేరకు మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, మైదుకూరు రూరల్ సి ఐ శివ శంకర్,బి. మఠం ఎస్ ఐ శివ ప్రసాద్, స్థానిక ఈతగాళ్లు, గ్రామస్తులు మరియు ఫైర్ డిపార్ట్మెంట్ వారి సహాయంతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.




# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి

నంద్యాల ప్రతినిధి. మే 13 . పల్లె వెలుగు :కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు రెబల్ లేబర్ కోడ్స్ ను రద్దుచేసి కనీస వేతనం 26,000 ఎనిమిది గంటల పని విధానం ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికన్నా ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఐ ఎఫ్ టి యు నాయకులు చౌడప్ప కార్మికులకు ఉద్యోగులకు ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మంగళవారము నంద్యాల జిల్లా కేంద్రంలో నిశాంతి భవనందు కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏఐటియుసి నాయకులు ఓబులేసు సిఐటియు నాయకులు లక్ష్మణ్ ఐ ఎఫ్ టి యు నాయకులు చౌడప్ప అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సుంకయ్య నాగరాజు చౌడప్పలు మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వచ్చి ఈ పది సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని నేను పేద కుటుంబం నుంచి వచ్చాను ఉద్యోగులను కార్మికులను ఆదుకుంటానని మాయమాటలు చెప్పి కార్మికులకు వ్యతిరేకమైనటువంటి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొని వచ్చి కనీస వేతనం అడగకుండా సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి రోజుకు 14 గంటలు పని చేసే చట్టాలు తీసుకొని రావడం కార్మిక ఉనికికే ప్రమాదమని కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 20వ తేదీన కార్మిక శక్తిని చూపించాలని ఈ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.కనీస వేతనం ఇవ్వకుండా ఆశా అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం స్కూల్ స్కావెంజర్స్ మెడికల్ మున్సిపల్ విద్యా రంగాల్లోన కార్మికులు హక్కులు లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పెరిగిన ధరలు కు అనుగుణంగా వారికి వేతనాలు లేవని కనీస వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగా కార్మికులైన ఆటో హమాలీ స్ట్రీట్ వండర్స్ భవన నిర్మాణ కార్మికులు వ్యవసాయ కార్మికులు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి వేతన బోర్డు కమిటీలు ఏర్పాటు చేయాలి.గ్రామీణ ప్రాంతంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఆనే వెలిగించే చట్టాలను రద్దు చేయాలని కోరారు లేనిపక్షంలో 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని కష్టపడి పని చేసే చెమటోడ్చిన కార్మికులందరూ కార్మిక ఉద్యోగ ద్రోహి నరేంద్ర మోడీ చంద్రబాబు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కదం తొక్కి



కార్మికుల ఎర్రజెండా చెత్త చూపాలని పిలుపునిచ్చారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు భూమన శ్రీనివాసులు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు రాయుడు ఎస్ టి యు టీచర్ సంఘ నాయకులు మౌలాలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శివ రాముడు మస్తాన్ ప్రతాప్ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుశీలమ్మ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు వేదవతి లక్ష్మీదేవి అంగన్వాడి అసోసియేషన్ ఏఐటీయూసీ నాయకురాలు చంద్రకళ సిఐటియు అనుబంధ నాయకులు జిల్లా అధ్యక్షులు ఏసరత్నం సిఐటి జిల్లా కార్యదర్శి బాల వెంకట్ సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గౌస్ లక్ష్మణ్ ఎల్ఐసి ఇన్సూరెన్స్ నాయకులు సెక్యూరిటీ గార్డ్స్ తదితర కార్మిక సంఘాల అనుబంధం నాయకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని

### -2 లక్షల ఎకరాల భూములు సాగులోకి తెచ్చేందుకు రైతులను ప్రోత్సహించండి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి. మే 13 . పల్లె వెలుగు ):డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, కో-కన్వీనర్, అధికారులు, ఎఫ్పిఓలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష?, ఎల్డిఎం రవీందర్ కుమార్, ఆర్ఆర్ఎస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా.రామక ృషా? రావు, నాబార్డు డిడిఎం, డ్రోన్ నిర్వాహకులు చైతన్య, రైతులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కిసాన్ డ్రోన్స్ సాంకేతికత వినియోగం ద్వారా వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుక రావడంతో పాటు రైతులకు మెరుగైన ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు గ్రూపులకు కూడా డ్రోన్స్ ఇవ్వడం జరిగిందని జిల్లాలో ఇప్పటి వరకు 40 డ్రోన్స్ వరకు వినియోగించడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ఇంకా అధునాత సాంకేతికత రావడం జరుగుతుందని వాటిని రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. డ్రోగో క ృషి 3ప్రో అనే డ్రోన్ సుమారు 9.8 లక్షల వరకు ఖర్చు అవుతుందని అందులో 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, ఈ డ్రోన్ లో ఆటోమేటిక్, మాన్యువల్ పద్ధతి ద్వారా వినియోగించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఆటోమేటిక్ విధానం ద్వారా రైతుల దగ్గర ఉన్న ఎఫ్ఎంబి కాపీలో ఉన్న రేఖాంశం, అక్షాంశల వివరాలను డ్రోన్ లో నమోదు చేస్తే మనిషి అవసరం లేకుండా పొలం మొత్తం స్ప్రే చేసే అవకాశం ఉంటుందని, అదే విధంగా మాన్యువల్ పద్ధతిలో రిమోట్ కంట్రోల్ ద్వారా పొలం గట్ట మీద నిలబడి కూడా ఆపరేట్ చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ డ్రోన్ లో ఉన్న సెన్సార్ ద్వారా గట్టు ఎత్తుల పల్లలాలు, విద్యుత్ తీగలు గుర్తించి స్ప్రే చేసే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో 5 సెట్ల పునర్వినియోగించే బ్యాటరీలు ఉంటాయని 1 సెట్టు బ్యాటరీ ద్వారా నాలుగు ఎకరాలు, మొత్తం 5 సెట్టు బ్యాటరీల ద్వారా 20 ఎకరాల వరకు స్ప్రే చేసే




అవకాశం ఉంటుందన్నారు. ఈ బ్యాటరీలు రీచార్జ్ చేయడానికి 45 ని.ల సమయం పట్టే అవకాశం ఉందన్నారు. నానో యూరియా వినియోగం ద్వారా పెట్టుబడి తగ్గి దిగుబడి పెరగడం వల్ల డ్రోన్స్ వినియోగం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పొలాల్లో మోతాదుకు మించి రసాయనాలు వాడటం ద్వారా మైక్రో న్యూట్రియెంట్స్ తగ్గి భూమి నిస్సారవంతం అవుతుందన్నారు. భూమిలో కార్బన్ కంటెంట్ 3% కంటే తక్కువగా ఉందని... భూమి సారాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పంటలకు అవసరం వున్నా, లేకున్నా తడి ఇవ్వడం ద్వారా సూక్ష్మ పోషకాలు తగ్గి పంట దిగుబడి తగ్గుతోందని... వీటి నివారణ కోసం డ్రోన్స్ సరైన పరిష్కారమన్నారు. జిల్లాలో సుమారుగు 2 లక్షల ఎకరాల వరకు ఒకే పంట వేసి పంట పొలాలను బీడు భూములుగా వుంచకుండా వాటిలో వ్యవసాయ, ఉద్యానవన పంటలైన నువ్వులు, బ్లాక్ గ్రామ్, సోయా, కొర్ర తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు.డ్రోన్స్ కు పొలాల దగ్గర ఛార్జింగ్ పెట్టుకునే అవకాశంతో పాటు డ్రోన్స్ ట్యాంకు సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని డ్రోగో నిర్వాహకులను కలెక్టర్ కోరారు. అదే విధంగా ఈ డ్రోన్ లో ఎటువంటి సాంకేతిక సాయం కోసం టోల్ ఫ్రీ నెం.9294892948 ను సంప్రదించాలన్నారు. నంద్యాల పట్టణం కోవెలకుంట్ల రోడ్ లో ఉన్న డ్రోన్ సర్వీసు సెంటర్ షాపు నెం.14,15 ఆర్.ఆర్.ఆర్. రెస్టారెంట్ దగ్గర, రైతునగర్ లో వున్న సర్వీస్ సెంటర్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారి, నాబార్డు డిడిఎం, ఎల్డిఎం, డ్రోన్ సంస్థ నిర్వాహకులు కిసాన్ డ్రోన్స్ సాంకేతిక వినియోగం, ఉపయోగాలు, బ్యాంకు రుణం తదితర అంశాలపై వ్యవసాయ అధికారులు, రైతులకు అవగాహన కల్పించారు.



# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నంద్యాల ప్రతినిధి. మే 13 . పల్లె వెలుగు ):కార్మికులను నయా బానిసలుగా చేస్తూ పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా 11 కేంద్ర కార్మిక సంఘాల నిర?యం మేరకు మే 20వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో ఉన్న నిశాంతి భవన్లో కేంద్ర కార్మిక సంఘాల సమైక్య రౌండ్ టేబుల్ సమావేశం పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు ఓబులేసు, ఐఎఫ్టియు నాయకులు చౌడప్పల అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏ నాగరాజు, సుంకయ్య, రమేష్ బాబు మాట్లాడుతూ కార్మికులు ఎంతో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు సివిల్ కోళ్లుగా మార్చి కార్మికులను యాజమాన్యాలకు కత్తు బానిసలుగా చేస్తూందని దీనికి వ్యతిరేకంగా మే 20వ తేదీ జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉద్యోగులు కార్మికులు ప్రజలందరూ జయప్రదం చేయాలని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లాభాల్లో నడుస్తున్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఎల్ఐసి బ్యాంకులో రైల్వేలు ప్రైవేటీకరణ చేయడం వల్ల ఇందులో పని చేసే కార్మికులు ను తొలగించి ప్రయత్నం చేస్తుందని బ్రిటిష్ కాలం నుంచి తెచ్చినటువంటి చట్టాలను తుంగలో తొక్కి కనీస వేతనాలు చట్టం సమ్మె చేసే హక్కులను ముఖ్యమైనటువంటి చట్టాలను తొలగించే ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. 14వ మహాసభ సిఫారస్ 1992 సుప్రీంకోర్టు తీర్పును పరిగణంలోనికి తీసుకొని కనీస వేతనం 26 వేలు నిర?యించి అమలు చేయాలని, భారత కార్మిక మహాసభ సిఫారసులకు అనుగుణంగా స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి కనీస వేతనం, సామాజిక భద్రత ఉద్యోగభద్రత అమలు చేయాలని రాష్ట్రంలో దేశంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి



చట్ట ప్రకారం పర్మినెంట్ కార్మికులు చేసే పని కాంట్రాక్టు కార్మికులు చేస్తే వారికి పర్మినెంట్ కార్మికులకు వేతనం అలవెన్స్ బెనిఫిట్ లు ఇవ్వాలని సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన తీర్పును అమలు చేయాలని కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని బీడీ, బిల్డింగ్ కార్మికుల సంక్షేమ పథకాలు మరియు లేబర్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిన బిల్డింగ్ కార్మికుల సంక్షేమ నిధిని తిరిగి జమ చేయాలని ముఠా లారీ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఈపీఎఫ్ కనీస పెన్షన్ పది వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్స్ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ కార్మికులు ఉద్యోగులంతా మే 20వ తేదీ జరగబోయే సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం, జిల్లా కార్యదర్శులు వి బాల వెంకట్, వెంకటలింగం, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాయుడు, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు మౌలాలి మాట్లాడుతూ మే 25 జరగబోయే సమ్మెను కార్మికులంతా ఐక్యంగా జయప్రదం చేయాలని ఈ సమ్మెకు సంపూర? మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తోట.మద్దులు, పట్టణ కార్యదర్శి కే యం డి గౌస్, ఆశ,అంగన్వాడి యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి, సునీత, చంద్రకళ, వేదవతి, సుబ్బారావు,సుశీలమ్మ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నక్కి రామన్న 35వ వర్ధంతి ని జయప్రదం చేయండి



నంద్యాల ప్రతినిధి. మే 13 . (పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా డోన్ ప్రాంత ప్రజా ఉద్యమాల నాయకుడు. భూ పోరాటాల యోధుడు అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న 35వ వర్ధంతి సందరరేగా మే 15వ తేదీ జిల్లాలోని అన్ని పట్టణ మండల కేంద్రాలలో నివాళులర్పించి ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఒక ప్రకటనలో సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.నంద్యాల జిల్లా డోన్ మండల కటారు కొండ గ్రామం నుండి భూ పోరాటాల ద్వారా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ డోన్ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం చేపడుతూ పేద ప్రజలకు అండగా ఆ ప్రాంతంలో ఉన్న ఫ్యాక్షనిజాన్ని ప్రజా ఉద్యమాల ద్వారా నిర్మలిస్తూ ప్రజా సమస్యలను ముందుకు తీసుకొని పోయేవారని ఆయన ఆశయాలకు నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు పోయే విధంగా నక్కీ రామన్న 35 వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.

## విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి మృతి



(శ్రీశైలం మే 13 పల్లె వెలుగు ) నంద్యాల జిల్లా ఆత్మకూరు డివిజన్ శ్రీ శైలం సెక్షన్ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు (పోల్ టు పోల్ వర్క్) నిన్నటి రోజు (12/5/25) రాత్రి 11.గంటల సమయంలో "గుండె పోటుతో మరణించారు... శ్రీ శైలం సెక్షన్ విద్యుత్ శాఖలో 2001/3/1 నుండి కాంట్రాక్టు కార్మికుడిగా తన విలువైన సేవలను అందించి, అటు శ్రీ శైల దేవస్థానమువారి మన్ననలను పొంది , మరియు ఆప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులకు సేవలందించిన త్యాగ మూర్తి ఈ.. కార్మికుడు..(పోతుల పాండు) ఈ కార్మకుడి అకాలమరణం విద్యుత్ సంస్థకు తీరని లోటు...

# ప్రభుత్వ ధ్రువపత్రాలన్నీ మన మిత్ర వాట్సాప్ ద్వారానే పొందండి



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం:చీఫ్ బ్యూరో మే 13,పల్లె వెలుగు మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలను 9552300009 ద్వారా పొందవచ్చునని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరేన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా "మనమిత్ర" స్టాండిలను మండలాలు వారీగా పంపిణీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వ ధ్రువపత్రాలన్నీ వాట్సాప్ ద్వారానే ప్రజలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్) ను అందుబాటులో తీసుకురావడం జరిగింది అన్నారు. తొలి విడత పెద్ద మొత్తంలో సేవలను వాట్సప్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండానే, మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ లో అప్లై చేసుకోవచ్చు అని అన్నారు. సమాచార గోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేట్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వారా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పనిచేస్తుందన్నారు. దేవదాయ, రెవెన్యూ, మున్సిపల్, తదితర శాఖలలో చెల్లింపులు, జనన, మరణాల ధ్రువీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు, వివిధ రకాల ధ్రువపత్రాలు జారీ సేవలు పొందవచ్చు అన్నారు. వాట్సాప్ ద్వారా పౌరులకు లభించే సేవలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాలకు, ఎంపీడీవో కార్యాలయాలకు, మున్సిపాలిటీలకు "మనమిత్ర" స్టాండిలను అందజేయడం జరిగిందన్నారు. ప్రజలకు స్పష్టంగా కనిపించేలా "మనమిత్ర" స్టాండిలను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసి రెడ్డి, వివిధ మండలాల ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నప్రసాదానికి విరాళం



శ్రీశైలం మే 13( పల్లె వెలుగు (13.05.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు విరాళం రూ. 1, 16,000/- లను శ్రీ సందీష్ శర్మ, న్యూఢిల్లీ వారు విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు జి. రవికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## డీసీపల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద పొగాకు రైతుల నిరసన..



మర్రిపాడు మే 13 పల్లె వెలుగు : మర్రిపాడు మండల పరిధిలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం వద్ద పొగాకు రైతులు నిరసన వ్యక్తం చేశారు. పొగాకు వేలం కేంద్రంలో రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని.. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం చేసుకొని పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలని లేనియెడల ఆందోళనకు దిగుతామని రైతుల వాపోయారు. గత ప్రభుత్వంలో పోగాకు రేట్లు గణనీయంగా ఉన్నాయని.. కూటమి ప్రభుత్వం అధికారంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని రైతులు తమ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మూలివెంగయ్య, వైసీపీ మండల యువత అధ్యక్షుడు చంద్రా నారాయణస్వామి, జిల్లా నాయకులు గంటా లక్ష్మీపతి, లక్కు ప్రసాద్, అరికట్ల పుల్లయ్య, వెంకటేశ్వర్లు రెడ్డి, బి నాగేశ్వరరావు,మహమ్మద్ గౌస్, జి తిరపతి సుధాకర్ మరియు మర్రిపాడు తిక్కవరం క్లస్టర్ మరియు ఇతర క్లస్టర్ రైతులు పెద్ద ఎత్తున



# జిల్లాలో గృహ నిర్మాణ శాఖ చేపట్టిన 9107 గృహాలు మే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరంచీఫ్ బ్యూరో మే 13,పల్లె వెలుగు జిల్లాలో ఆప్షన్ -3 ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కాంట్రాక్టర్లను, గ ృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారులి మంగళవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేదలకు నిర్మించి ఇచ్చే గ ృహలలో ఆప్షన్ -3 క్యాటగిరికి సంబంధించి గ ృహ నిర్మాణాలపై కాంట్రాక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లబ్ధిదారులలో గ ృహ నిర్మాణము చేసుకోలేని వారికి ప్రభుత్వ ఇల్లు కట్టించి ఇచ్చేలా ఆప్షన్-3 క్యాటగిరిలో జిల్లాలో 6,960 గ ృహములు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ ఇళ్ల నిర్మాణం పనులు తీసుకున్న 49 మంది కాంట్రాక్టర్లు గ ృహ నిర్మాణాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ గ ృహముల నిర్మాణంలో జాప్యం చేసిన అజయ్ వెంచర్స్ కు సంబంధించిన ముగ్గురు కాంట్రాక్టర్లకు, సరిగా ప్రగతి సాధించని వారికి నోటీసులు జారీ చేసి గ ృహములు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో 6,960 గ ృహములకు గాను 894 గ ృహములు పూర్తి అయినవని అన్నారు. స్లాబ్ పూర్తి అయిన 373 గ ృహములకు సంబంధించి ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, తలుపులు, మరుగుదొడ్లు, పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని గ ృహనిర్మాణశాఖ అధికారులును ఆదేశించారు. జిల్లాలో గ ృహ నిర్మాణ శాఖ చేపట్టిన 9,107 గ ృహములు మే నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 3,487 మాత్రమే పూర్తి అయినవని ఇంకా పూర్తి చేయవలసిన 5,620 గ ృహములు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ పేమెంట్లు త్వరితగతిన మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడి ని ఆదేశించారు. ఈ



సమావేశంలో ఇంచార్జ్ జిల్లా గ ృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చియ్య, డ్వామా పిడి కె. సి హెచ్ అప్పారావు, గ ృహ నిర్మాణ శాఖ డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

## వీర జవాను మురళీ నాయక్ జీవితం స్ఫూర్తి దాయకం బీ మాజీ సీఎం వైఎస్ జగన్

పుట్టపర్తి , చీఫ్ బ్యూరో మే 13 : పల్లె వెలుగు వీర జవాను మురళీ నాయక్ జీవితం సూర్తీ దాయకం అని.. ఆయన త్యాగానికి ప్రజలంతా రుణపడి ఉండాలని మాజీ సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు . దేశ రక్షణే లక్ష్యంగా జమ్మూకాశ్మీర్ సరిహద్దులో వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఏపీలోని శ్రీ సత్యసాయి జిల్లా వాసి జవాన్ మురళీ నాయక్ భౌతికకాయానికి ఆదివారం స్వగ్రామం కల్లి తండాలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.. ఈ తరుణంలో.. తాజాగా వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లాలో పర్యటించారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ గోరంట్ల మండలం కల్లితండాలో వీర జవాన్ మురళీనాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వీర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆ పార్టీ తరఫున రూ.25 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. జవాను చనిపోతే రూ. 50 లక్షల రూపాయలు ఇచ్చే సంప్రదాయం తమ ప్రభుత్వం ప్రారంభించిందని.. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇదే విధానం కొనసాగిస్తోందన్నారు. అందుకు కూటమి ప్రభుత్వానికి జగన్ క ృతజ్ఞతలు తెలిపారు . దేశం కోసం పోరాడుతూ, మురళీనాయక్ వీరమరణం పొందారని.. మురళీ చేసిన త్యాగానికి దేశం రుణపడి ఉందన్నారు. మురళీ ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా. మురళీ కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.



## కపటి గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్ ను పంపించండి



ఎమ్మిగనూర్ పల్లె వెలుగు మే 13 కర్నూలు జిల్లా ఆదోని మండలం జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర మాదిగ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఆదోని మండలం లో సబ్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, కపటి గ్రామంలో, సచివాలయం నందు గత నెల రోజులుగా డిజిటల్ అసిస్టెంట్ లేనందున గవర్నమెంట్ పథకాలు అయినటువంటి ఇళ్ల పట్టాలు మరియు కొత్త రేషన్ కార్డులకు క్యాస్ట్ అండ్ ఇన్కమ్ సర్టిఫికెట్స్ కొరకు %ూజూజూశ్రీఎ% చెయ్యడానికి ప్రజలు సచివాలయానికి వెళితే అక్కడ డిజిటల్ అసిస్టెంట్ లేనందువలన ప్రజలు చేసేదేమీ లేక సచివాలయం నుంచి ఇళ్లకు వెను తిరుగుతున్నారు కావున ఈ సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా సబ్ కలెక్టర్ సార్ గారిని డిమాండ్ చేయడం జరిగింది, ఈ సమస్యను పరిష్కరించలేకపోతే ఉద్రిక్తలు చేపడతామని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్, ఆదోని మండల అధ్యక్షుడు గుమ్మల రాజేంద్ర మాదిగ, మండల కార్యదర్శి మాదిగ సుధాకర్, మహాదేవప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పారువేట ఉత్సవం



కొత్తపల్లి: పల్లె వెలుగు మండల పరిధిలోని గువ్వల కుంట్ల గ్రామంలో ఈశ్వర స్వామి తిరునాళ్ల సందరరేగా నిర్వహించిన పారువేట ఉత్సవం మంగళవారం వైభవంగా జరి గింది. ముందుగా శివపా ర్వతు ల ఉత్సవ విగ్రహాలకు ఆలయ పురోహితులు లాల్ బహదూర్ శాస్త్రి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజా కార్యక్రమాలు, మంగళహారతి, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకిలో వేయించింపచేసి భాజా భజంత్రీలు, మేళతారాల నడుమ ఊరేగింపుగా గ్రామ శివారులోకి తీసుకువచ్చారు. అక్కడ పారువేట గొర్రె తో ఉత్సవం నిర్వహించారు. పారువేట గొర్రెను పట్టుకునేందుకు యువకులు పరుగులు తీశారు. ఎట్టకేలకుగువ్వలకుంట్ల గ్రామానికి చెందిన తెలుగు బాలక ృష? కుమారుడు చరణ్ అనే యువకుడు పారువేట గొర్రెను పట్టుకొని విజయం సాధించాడు. ఆలయ కమిటీ సభ్యులు యువకుడ్ని సత్కరించారు.

# మంత్రి పార్థసారథి కృషితో అభివృద్ధిపథంలో నూజివీడు పట్టణం

## సుమారు 8 కోట్లతో నూజివీడు పట్టణంలో పలు మౌలిక సదుపాయాలు
## రూ.30 కోట్లతో మామిడి మార్కెట్ యార్డ్ అభివృద్ధి
## అభివృద్ధే నా అజెండా మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు చీప్ బ్యూరో :మే:13 పల్లె వెలుగు** నూజివీడు నియోజకవర్గం అభివ ృద్ధికి రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి చిత్తశుద్ధితో క ృషిచేస్తున్నారు. గత ఎన్నికలలో తనను అభిమానించి అత్యధిక మెజారిటీతో గెలిపించిన నూజివీడు నియోజకవర్గ ప్రజలకు అభివ ృద్ధిని కానుకగా ఇచ్చే బాధ్యతను మంత్రి తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో మంత్రి కొలుసు పార్థసారధి చొరవతో నూజివీడు పట్టణంలో కొత్త అందాలు సంతరించుకున్నాయి, పట్టణ రూపురేఖలు పూర్తిగా మారాయి, పట్టణ సుందరీకరణతో నూజివీడు పట్టణం నందనవనం లా మారింది. సుమారు 8 కోట్ల రూపాయలతో పలు అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టారు, ఎన్నో సంవత్సరాలనుండి పెండింగులో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించారు. పట్టణంలో దోమలు, అనారోగ్య పరిస్థితులు లేకుండా ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారన్నారు, అంతేకాక ఎన్నో సంవత్సరాలనుండి పెండింగులో ఉన్న కేంద్రీయ విద్యాలయం ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి సిద్ధంగా చేశారు. , ఇప్పటికే పట్టణంలో విద్యుత్, డ్రైనేజి, పార్కు, రోడ్లు, మురుగునీటి వ్యవస్థను, అభివ ృద్ధి చేశారు, ఎన్నో సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న ట్రిబుల్ ఐటి కళాశాలలో మురిగినీటి కాలువ నిర్మాణ పనులు 3. 75 కోట్ల రూపాయలతో చేపట్టారు. నియోజకవర్గంలో ఇప్పటికి సుమారు రూ,1.62 కోట్లతో కొన్ని అభివ ృద్ధి పనులు పూర్తికాగా,15%ష్ట్ర% ఫైనాన్స్ పనులు సుమారు రూ,1.32.కోట్ల పనులు, మరియు ఇతర అభివ ృద్ధి పనులు సుమారు, రూ,81 లక్షల పనులు టెండర్లు పూర్తి అయ్యి పనులు ప్రారంభించవలసి ఉంది. పట్టణంలో చెత్త లోడింగ్,మరియు తరలించడం కోసం సుమారు, రూ,26 లక్షలతో జెసిబి .కొనుగోలు చేసి, వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. , అంతే కాకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజి వవస్థ కోసం ప్రణాళిక సిద్ధం చేశారు. నూజివీడు పట్టణంలోని ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. రానున్న సీజన్లో సుమారు రూ,30 కోట్లతో మామిడి మార్కెట్ యార్డును అభివ ృద్ధి చేస్తున్నారు. త్వరలో కార్మిక,కర్షక కష్టాలు తీర్చడానికి పట్టణంలో ఇ, ఎస్, ఐ, సెంటర్ ను ఏర్పాటుకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్, ఆర్, అప్పారావు కాలనీలో మౌలిక సదుపాయాల అభివ ృద్ధి కి సుమారు రూ,50లక్షలు ఖర్చు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజి వ్యవస్థ లేక ఎన్నో ఇబ్బందులు పడ్డ ఎన్, టి, ఆర్, కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చారు.

రానున్న కాలంలో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రగతి పథంలో నిలుపుతానని మంత్రి పార్థసారథి చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న మంత్రి పార్థసారథి కి నూజివీడు నియోజకవర్గ ప్రజలు ఆనందంతో తమ హర్షాన్ని తెలియజేస్తున్నారు.



# జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని సన్మానించిన కేంద్ర సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



**భీమవరం: చీప్ బ్యూరో మే 13,పల్లె వెలుగు** జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కి అభినందనలు తెలిపిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ. మంగళవారం కలెక్టరేట్ కు విచ్చేసిన కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ జిల్లా కలెక్టర్ నాగరాణి రెడ్ క్రాస్ సంస్థకు అత్యుత్తమ సేవలు అందించి ఇటీవల గోల్డ్ మెడల్ అవార్డును పొందినందుకు శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాగరాణి రెడ్ క్రాస్ సంస్థకు అత్యుత్తమ సేవలు అందించి గోల్డ్ మెడల్ అవార్డును పొందడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. ఈనెల 8వ తేదీ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొద్దిమంది కలెక్టర్లకు ఇచ్చినటువంటి అవార్డుల్లో నాగరాణి సేవలను కూడా గుర్తించి ఎంపిక చేసి అవార్డును అందజేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి రెడ్ క్రాస్ సంస్థ బలోపేతము చేసే విషయములోను, జిల్లాలో మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు ప్రజలకు అందించడంలోను, రెడ్ క్రాస్ సంస్థకు ఆర్థికంగా నిధులు సమకూర్చటంలోను, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఒక ప్రత్యేకమైన సెంటరు ఏర్పాటు చేయడంతోపాటు పెద్ద ఎత్తున సేవలు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఒక మహిళ అయి ఉండి జిల్లా కలెక్టర్ గా రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తూ వరదల సమయంలో మోకాళ్ళ లోతు నీళ్లలో తిరిగి జిల్లాకు సేవలందించారన్నారు. రెడ్ క్రాస్ సంస్థ అవార్డు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా స్వీకరించడం మన జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

# మైనార్టీల జోలికి వస్తే ఊరుకునేది లేదు: శ్రీరామ్



**ధర్మవరం మే 13 పల్లె వెలుగు ప్రతినిధి** ధర్మవరం నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ ముస్లింల అస్తిత్వానికి ప్రమాదం వచ్చినా అక్కడ నేను ఉంటానని పరిటాల శ్రీరామ్ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ధర్మవరం సమీపంలోని ఒక దాబాలో సోమవారం రాత్రి జరిగిన ఘటనకు సంబంధించి ఆయన స్పందించారు. కొందరు వ్యక్తులు దాదాఖలందర్ అనే ముస్లిం పై దురుసుగా వ్యవహరించడాన్ని ఖండించారు.

# జిల్లాలో మే 14,15 రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీప్ బ్యూరో : మే 13, పల్లె వెలుగు**
పశ్చిమగోదావరి జిల్లాకు మే 14, 15 తేదీల్లో భారీ వర్ష సూచన హెచ్చరికల నేపథ్యంలో రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అఖిల భారత వాతావరణ శాఖ మే 13 మధ్యాహ్నం 1:45 గంటలకు సూచనలు జారీ చేస్తూ బులెటిన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఐఎండి బులెటిన్ అనుసరించి కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు రాయలసీమలో గంటకు 50-60 కి.మీ.ల నుండి 70 కి.మీ.ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలియజేయ డమైనదన్నారు. 13 – 15 తేదీలలో కోస్తా ఆంధ్రప్రదేశ్ మరియు యానాం, రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించడం జరిగిందన్నారు. మే 13:ఠి అనంతపురం, నంద్యాల, కర్నూలు, ఏ ఎస్ ఆర్, విజయనగరం, పార్వతీపురం మన్యం మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో (50-60 కి.మీ) వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మరియు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మే 14:ఠి వైఎస్ఆర్ కడప, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, ఏ ఎస్ ఆర్, పశ్చిమ గోదావరి మరియు తూర్పు గోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో (50-60 కి.మీ) వేగంతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మరియు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మే 15:ఠి ఏఎస్ఆర్, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అనంతపురం, శ్రీ సత్యసాయి, అన్నమయ్య మరియు చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఈ విషయంలో జిల్లా ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు ఐఎండి, ఏపీ ఎస్.డి.ఎం.ఏ జారీ చేసిన సూచనల ప్రకారం ఎప్పటికప్పుడు అందిస్తున్న సమాచారాన్ని అనుసరించి ఎస్ఓపి ప్రకారం ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా రైతులను అప్రమత్తం చేయాలని, వర్షాలు తగ్గేవరకు కోసిన ధాన్యాన్ని సరైన భద్రతతో నిలువ చేసుకోవడం, ఇంకా కొయ్యని వాటిని రెండు రోజులు కోతలు వాయిదా వేసుకోవాలని రైతులకు సమాచారాన్ని అందించాలన్నారు. ఈదురుగాలుల సమయంలో ప్రజలు ఎవరు బయట తిరగరాదని, ఉరుములు, మెరుపులు సమయంలో చెట్ల కింద నిలబడడం చేయరాదని హెచ్చరించారు.

# వేగం కాదు గమ్యం ముఖ్యం : సి ఐ సుధాకర్ రెడ్డి...



**పల్లె వెలుగు వెల్గోడు:** వేగం కాదు గమ్యం ముఖ్యమని ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన వెలుగోడు పట్టణంలోని బస్టాండ్, వేల్పనూరు -అబ్దుల్లాపురం రహదారిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ లేని వాహనాలను తనిఖీ చేశారు. ముఖ్యంగా ఇన్సూరెన్స్ లేని 12 వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం వాహన దారుల డ్రైవర్లతో ఆయన చర్చించారు. ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన సంభవిస్తే ఎవరు బాధ్యులని సూచించారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ చేయించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకోరాదని అన్నారు. అనంతరం లైసెన్స్ వెంటనే రెన్యూవల్ చేయించు కోవాలని అన్నారు. ఈయన వెంట ఏ ఎస్ ఐ హుస్సేన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, మద్దిలేటి నాయక్, శుభా క ృష్ణ?, హోంగార్డు రాము నాయక్ ఉన్నారు.

# 19న ఆలయ భూముల కౌలు వేలం పాటలు.

**పల్లె వెలుగు** శిరివెళ్ల మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల ఆలయ భూములకు బహిరంగ కౌలు దారి వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు గ్రూప్ దేవాలయాల అధికారి టి రామాంజనేయులు శర్మ పేర్కొన్నారు. మే 19 ఉదయం కోటపాడు గ్రామంలో గల వీరభద్ర స్వామి దేవాలయం కు సంబంధించి 38 ఎకరాల 27 సెంట్లు కేశవ స్వామి దేవాలయానికి సంబంధించి 45 ఎకరాల 58 సెంట్లు చెన్నూరు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 20 ఎకరాల 40 సెంట్లకు 19 సాయంత్రం బహిరంగ కౌలు వేలం పాటలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మే 26 సాయంత్రం శిరివెళ్ల గ్రామంలోని ఓంకారేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించి.51 ఎకరా 30 సెంట్లు. మే 20 న బోయలకుంట్ల గ్రామంలోని రామేశ్వర వీరభద్ర స్వామి ఆలయానికి సంబంధించి 25 ఎకరాల 26 సెంట్లు నరసింహస్వామి స్వామి దేవాలయం కు సంబంధించి 5 ఎకరాల 94 సెంట్లు పద్మనాభ స్వామి దేవాలయం కు సంబంధించి 11 ఎకరాల 62 సెంట్లు, వేణుగోపాల స్వామి 11 ఎకరాల 89 సెంట్లు. ఆంజనేయస్వామి దేవాలయానికి సంబంధించి 11 ఎకరాల 44 సెంట్లు తదితర ఆలయ భూములకు సంబంధించి బహిరంగంగా ఒక ఏడాదికి కౌలు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల రైతులు దేవాదాయ శాఖ అధికారులు సూచించిన డిపాజిట్ ముందుగా చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చు అని సూచించారు.

# శ్రీ అంకాల పరమేశ్వరికి ఘనంగా బోనాల కార్యక్రమం



**మహానంది మే 13 పల్లె వెలుగు** – మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో వెలిసిన శ్రీ అంకాల పరమేశ్వరీ దేవికి గ్రామ ప్రజలు బోనాలు సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.శ్రీ అంకాల పరమేశ్వరి దేవి 12వ వార్షికోత్సవం పురస్కరించుకొని వందలాదిమంది మహిళలు డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు.ముందుగా ఆలయ అర్చకులు ఆర్.రఘుకుమార్ శర్మ,శంకరయ్య,విద్యాసాగర్ శర్మ లు శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు శ్రీ అంకాల పరమేశ్వరి దేవిని దర్శించుకొని అమ్మవారికి బోనాలు,నైవేద్యాలు సమర్పించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలిమేర రెడ్డి కుటుంబ సభ్యులు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు,యుగంధర్,బాలయ్య, బాలచంద్రుడు,పిన్న క ృష్ణ?మూర్తి,పెద్ద పుల్లయ్య,బద్రీనాథ్,హరిబాబు,చక్రపాణి,రంగస్వామి,తదితరులు పాల్గొన్నారు.





# ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షుడిగా బివి భాస్కర్ యాదవ్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 13 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షులుగా బివి భాస్కర్ యాదవ్ నియమించినట్లు రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ తెలిపారని బివి భాస్కర్ యాదవ్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని టీబి రోడ్డు నందు తన కార్యాలయంలో బివి భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ నా మీద నమ్మకం ఉంచి ఆళ్లగడ్డ తాలూకా యాదవ సంఘం అధ్యక్షుడుగా నియమించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవుల అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు యాదవులకు అందే విధంగా చొరవ తీసుకుంటానని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సకాలంలో యాదవులు ఉపయోగించుకొని అభివ ృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు తమ నియామకానికి సహకరించిన కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శిరివెళ్ల :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 – 07 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు పూల వర్షం కురిపిస్తూ , సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానించారు. పూర్వ విద్యార్థులంతా ఉపాధ్యాయులను పుష్ప గుచ్ఛాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు , మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు %జా% ఎం.ఈ.ఓ మహబూబ్ భాషా , హెచ్ఎం సరోజినీ , పెద్ద , ఖాజా బేగ్ , ఇబ్రహీం , పిటి సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్ , హరి గోపాల్ , ప్రసాద్ %ఒ% పూర్వ విద్యార్థులు మన్సూర్ , నాయక్ జాఫర్, షైక్ షా , షేర్ వలి , మద్దిలేటి చైతన్య , ప్రవల్లిక , ప్రవంతి , గీత , తదితరులు పాల్గొన్నారు.

# అందుకే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం: హిమంత బిశ్వ శర్మ

పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రశ్నించే నైతిక అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్రస్థాయిలో విమర్శించారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలను తుదముట్టించేందుకే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు వెల్లడించారు. 1971 నాటి ఇండో-పాక్ యుద్ధంలో భారత్ చారిత్రక విజయం సాధించినప్పటికీ, పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకోవడంలోనూ, కీలకమైన సిలిగుడి కారిడార్ ('చికెన్ నెక్ ఆఫ్ ఇండియా')ను విస్తరించడంలోనూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విఫలమైందని ఆయన నిలదీశారు. గౌహతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హిమంత ఈ వ్యాఖ్యలు చేశారు. 1971 యుద్ధానంతర పరిస్థితులను ప్రస్తావిస్తూ, "అనాడు భారత సైన్యం అదుతీమైన విజయాన్ని అందుకుంది. పీఓకేను మన దేశంలో విలీనం చేయడానికి, అలాగే ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలిపే వ్యూహాత్మకంగా కీలకమైన సిలిగుడి కారిడార్‌ను కనీసం 100 మైళ్ల మేరకైనా విస్తరించుకోవడానికి అదే సరైన తరుణం. కానీ, అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అని హిమంత ప్రశ్నించారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక.

**కేసముద్రం, మే 13 పల్లె వెలుగు** రాష్ట్రస్థాయి నెట్ బాల్ సబ్ జూనియర్ పోటీలలో పాల్గొనబోయే జిల్లా జట్లను మంగళవారం ఎంపిక చేసినట్లు జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వేం వాసుదేవరెడ్డి, తుమ్మ సురేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుండి 18 వరకు జనగాం జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని, ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు కల్వల జడ్పీహెచ్ఎస్ లో మే ఒకటి నుండి శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు.



# వ్యవసాయ, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలి




## ఆర్.డి.ఎస్.ఎస్. లక్ష్యాలను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలి

## విద్యుత్ సమస్యలను 1912 టోల్ ఫ్రీ అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

**ఏలూరు, చీఫ్ బ్యూరో మే, 13 : పల్లె వెలుగు** జిల్లాలోని వ్యవసాయ, గృహా విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా విద్యుత్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 'పునరుద్దరించబడు పంపిణీ రంగ పధకం' (%=ఱూ%) కింద వ్యవసాయ, వ్యవసాయేతర ఫీడర్ల విభజన, ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, తదితర అంశాలపై విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయానికి 9 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అదేవిధంగా గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం 'పునరుద్దరించబడు పంపిణీ రంగ పధకం' ( ఆర్డిఎస్ఎస్ ) 176 కోట్ల రూపాయలతో వ్యవసాయ ఫీడర్ల నుండి వ్యవసాయేత సర్వీసులను వేరుచేసే ఫీడర్ల విభజన కార్యక్రమాలు, అదే విధంగా 66 . 51 కోట్ల రూపాయలతో ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన పనులను డిసెంబర్ లోగా పూర్తిచేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. హెచ్.టి., ఎల్. టి, వ్యవసాయ సర్వీసులు, అధిక సామర్ధ్యం ఉన్న ట్రాన్సఫార్మర్లకు మరియు ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను కూడా నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, లో వోల్టేజ్ సమస్య లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 టోల్ ఫ్రీ అందే ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలన్నారు.



చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో చేపట్టిన 11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. అదేవిధంగా 'పునరుద్దరించబడు పంపిణీ రంగ పధకం' ( ఆర్ డి ఎస్ ఎస్ ) కింద చింతలపూడి నియోజకవర్గానికి కేటాయించిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సూపెరింటెండెండింగ్ ఇంజనీర్ సాల్మన్ రాజు, ఈఈ లు రాధాకృష?, అంబేద్కర్ , శశిధర్, ఖాన్, డిఈ లు, ఏడిఈ లు, ఏఈ లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు: నూతన పారిశ్రామిక విప్లవంగా పోప్ లియో ఎక్స్ ఐ వి పిలుపు



**న్యూఢిల్లీ చీఫ్ బ్యూరోమే 12: పల్లె వెలుగు** కృత్రిమ మేధస్సు (%ూ×%) ప్రపంచాన్ని సమూలంగా మార్చే సాంకేతిక విప్లవంగా ఉదవీస్తున్న తరుణంలో, కొత్తగా ఎన్నికైన పోప్ లియో %శ×ఎ% దీనిని "మరో పారిశ్రామిక విప్లవం"గా అభివరి?ంచారని డి. శివరామి రెడ్డి, అడ్వొకేట్-ఆన్-రికార్డ్ (%ూూ=%), సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా తెలిపారు. శనివారం తన తొలి సమావేశంలో పోప్, %ూ×%ని మానవాళి ముందున్న కీలక సవాలుగా గుర్తించి, నైతికత, మానవ గౌరవం, శ్రమ హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారని ఆయన వివరించారు. డి. శివరామి రెడ్డి మాట్లాడుతూ, పోప్ ఫ్రాన్సిస్ దృష్టిని కొనసాగిస్తూ, లియో %శ×ఎ% కాథలిక్ చర్చిని సమ్మిళితంగా మార్చాలని సూచించారని, 1878-1903లో లియో త్రయోదశ "రెరమ్ నోవారం" ఉత్తర్వు ద్వారా కార్మిక హక్కులను రక్షించిన స్ఫూర్తిని పునరుదాటించారని చెప్పారు. %ూ×% ఉద్యోగ నష్టాలు, గోప్యతా సమస్యలను తెచ్చిపెడుతున్న నేపథ్యంలో, నీతి ఆధారిత అభివృద్ధి అవసరమని ఆయన అన్నారు. భారత్‌లో %ూ×% ఆవిష్కరణలు ఆరోగ్యం, వ్యవసాయంలో ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, నైపుణ్య శిక్షణ, డేటా రక్షణ చట్టాలు కీలకమని శివరామి రెడ్డి పేర్కొన్నారు. లియో %శ×ఎ% దృష్టి, భారత్‌కు నైతిక %ూ×% అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# మంత్రి ఫరూక్ ను సన్మానించిన మస్జిద్ ఏ ఫతః నూతన కమిటీ



**నంద్యాల ప్రతినిధి. మే 13 . పల్లె వెలుగు ):**నంద్యాల ... నాగులగుంట రోడ్డు ముల్లాన్ పేట నందుగల మస్జిద్ ఏ ఫతః పునర్నిర్మాణం మరియు నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మసీద్ కమిటీ ఏర్పాటు ద్వారా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు . తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు పెద్దపీట వేసిందని . ఏ సమస్య ఉన్నా తమకు వచ్చి విన్నవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మస్జిద్ ఏ ఫతః కమిటీ సభ్యులు మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కమనీయం శ్రీ అంకాల పరమేశ్వరి గ్రామోత్సవం



**మహానంది మే 13 పల్లె వెలుగు :-** మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలో వెలిసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆర్.రఘుకుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ అంకాల పరమేశ్వరి దేవి ఉత్సవమూర్తికి ప్రత్యేక అలంకారం నిర్వహించి, పల్లకిపై ఆశీనులు గావించి, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు అనంతరం మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు



# మనిషి గొప్పవాడు కావాలని కలలు కంటూ ఉంటాడు. ధనాశ కలిగినవాడు కుబేరుణ్ని మించి పోవాలని అనుకుంటాడు.

**మంత్రాలయం మే13 పల్లె వెలుగు ప్రతినిధి)** అధికార దాహం కలవాడు అత్యున్నత స్థాయి కుర్చీని ఆక్రమించు కోవాలని అను కుంటాడు జ్ఞాని పరమజ్ఞానిగా, సాధకుడు సిద్ధుడిగా, శూరుడు, యోధుడిగా, వైద్యుడు ధన్వంతరి సమంగా ఇలా ఉంటాయి ఆశల కలలు.

**కలలు వేరు, వాస్తవం వేరు!** ధాన్యాన్ని సంచుల్లోనే ఉంచుకుని, పదింతల పంటకోసం కలలు కనడం ఎంతవరకు సబబు? హలాలతో పొలాలు దున్ని భూమాతను నమ్ముకుని తగినంతగా కృషి చెయ్యాల్సి ఉంటుంది. కలలు కృషితో జత కలిసినప్పుడే సతాలీతాలు లభిస్తాయి. ఉద్యోగి తన ప్రజ్ఞకు పదును పెట్టుకుంటూ, అంకితభావంతో పనిచేసిన అప్పుడే పదోన్నతులు లభిస్తాయి. తన కళ్లముందు తనకంటే వెనకవాళ్లు అభివృద్ధి సోపానాలు ఎక్కుతుంటే అసూయతో రగిలిపోవడం మన ఆరోగ్యానికే చేటు. అలాగే విద్యార్థులు కూడా. అమూల్యమైన సమయాన్ని ఆటపాటలు, వినోదాలతో వ్యర్థం చేసుకుంటే ఉత్తీర?తే కష్టం కావచ్చు. ఇక ఉన్నత శ్రేణికి అవకాశం ఎలా ఉంటుంది? గతించిన కాలం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి రాదు. సర్వసమర్థుడైన భగవంతుడైనా కాలాన్ని వెనక్కితిప్పడు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా గతించిన క్షణాల్ని తిరిగి పొందడం అసాధ్యం. కానీ, చాలామంది ఈ సత్యాన్ని గమనికలోకి తీసుకోరు. నేను చాలా తప్పులు చేశాను. తల్లిదండ్రుల్ని హింసలు పెట్టాను. ఒక్కసారి వారికి మళ్ళీ సేవలు చేసే అవకాశం ఇవ్వు భగవంతుడా అని ఎంత మొత్తుకున్నా పోయినవాళ్లు మళ్ళీ ప్రత్యక్షం కారు. సమయం మన చేతుల్లో ఉన్నప్పుడే సద్వినియోగం చేసుకోవాలి. ధనంపుష్కలంగా ఉన్నప్పుడే దానధర్మాలు చెయ్యాలి. యౌవనంలో ఉండగానే తీర్థయాత్రలు చేయాలి. బాలుడిగా ఉన్నప్పుడే శ్రద్ధగా విద్యా భ్యాసం చేయాలి. మనసు మనమాట వినే సమయంలోనే ఆధ్యాత్మిక సాధన చేయాలి. మంచిచెడుల విచక్షణ కల్పించే జ్ఞానాన్ని సదా రక్షించుకోవాలి. కుబేరుడు శ్రీనివాసుడికి రుణం ఇచ్చిన కథ ఉంది. అంతటి ధనసంపన్నుడూ ఎవరికీ ఎక్కడా దానధర్మాలు చేసిన కథలు కనిపించవు. అందువల్ల కుబేరుడికి భక్తులుండరు. సిరుల దేవత శ్రీమహాలక్ష్మిని ఎందరో ఆరాధిస్తారు. ఆ తల్లి చల్లనిచూపు పడితే చాలను కుంటారు. ఎందుకంటే ఆ మహాదేవి అనుగ్రహమే అమోఘదానంతో సమానం. ప్రపంచంలో కుబేరసమాను లెంతమంది ఉన్నా సత్కార్యాలు, దానధర్మాలు చేయనిదే వాళ్లకు గుర్తింపు ఉండదు. కాబట్టి, తన సంపదను పంచడంతోపాటు, తోటివారిని ఆదుకునే తత్వాన్ని పెంచుకోవాలి! అవధులెరుగని దాత అనిపించుకోదగినవాడు భగవంతుడొక్కడే. ఆయన దాతలకే దాత. ఎదుగుదలను భౌతికంగా, సిరిసంపదలు, అధికారహోదాలకు, విద్యాధిక్యత, జ్ఞానసంపదకు ముడిపెట్టుకున్నంత కాలం మనిషి సత్యానికి దూరంగా ఉంటాడు. అసలు సత్యం ఏమిటంటే, మనలోని సంస్కారం ఒక్కో మెట్టు ఎదగాలి. సంపూర? సంస్కార వంతుడికి ఎవరి ఎదుగుదల పట్లా అసూయ, ద్వేషాలు ఉండవు. తులసి మొక్క సర్వలోక పూజిత. అది ఎప్పుడూ చిన్నదిగానే ఉంటుంది. తాడిచెట్టు చాలా ఎత్తుగా ఉంటుంది. కానీ, తులసి మొక్క పవిత్రత ముందు అది ఎందుకూ కొరగాదు. అభివృద్ధి సోపానాలు ఎక్కడానికి ఆరాటపడటం కంటే మన అర్హతలు పెంచుకునేందుకు కృషిచేయడం చాలాముఖ్యం. ఎవరో మనల్ని మించి పోతున్నారనే దుగ్ధ మన ఎదుగుదలకు ప్రధానఅవరోధం కనుక, ఆ భావాన్ని మనలోకి రానివ్వకూడదు. మనం మనంగానే ఉండాలి. మనకు లభించాల్సినవి లభిస్తూనే ఉంటాయి. పెరగాల్సింది సంస్కారం. మరేవీ కావు. ఇదే జీవన విజయసూత్రం!

# 10లీటర్ల నాటు- సారా ద్విచక్ర వాహనం సీజ్



**ఆత్మకూరు మే 13 పల్లె వెలుగు** ఆత్మకూరు మండలపరిధి లోని కృషా?పురం గ్రామం నందు సీఐ కిషోర్ కుమార్ తమసిబ్బందితో దాడులు నిర్వహించారు సీఐ కిషోర్ కుమార్ మాట్లాడు తూ నాటు సారాను 10 లీటర్లు సారాను ద్విచక్ర వాహనంతో సహా సీజ్ చేయడం జరిగింది, ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేయడంజరిగింది, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి కుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగింది, వ్యక్తులు బైకు మీద నాటు సారా రవాణా చేస్తున్నారనే సమాచారం తెలుసుకొని వారిని పట్టుకొని ముద్దాయులపై కేసు నమోదు చేసి , వారి వద్ద నుండి 10 లీటర్ల నాటు సారా , ఒక ద్వీ చక్ర వాహనమును స్వాధీనము చేసుకోవడము జరిగింది. అలాగే సారా అమ్మే ముగ్గురు వ్యక్తులను పట్టుకొని వారి మీద బైండ్ ఓవర్ కేసు నమోదు చేశామని తెలిపారు, ఎవరైనా నాటసారాయి తయారుచేసిన రవాణా చేసిన అమ్మిన మాకు సమాచారం ఇవ్వాల్సిందిగా సి ఐ తెలియచేస్తూ సమాచారం కొరకు టోల్ ఫ్రీ.నో.14405, ఫోన్. 9440902585, 8328307774, 9177299067 నంబర్లను ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

# కౌలు కార్డుపై రైతులకు అవగాహన



**మహానంది మే 13 పల్లె వెలుగు-** కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్సి కార్డుకు నమోదు చేసుకోవాలని ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామ సచివాలయంలో కౌలు కార్డు మీద రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కౌలు రైతులు సీసీఆర్సి కార్డు ఉంటేనే అన్నదాత సుఖీభవ, పంటలబీమా, నష్టపరిహారం తదితర వాటికి అర్హులవుతాలన్నారు. సీసీఆర్సి కార్డు ఆర్జీ కొరకు సొంత రైతు పొలం పాస్ బుక్ జిరాక్స్, వన్ బి ,ఆధార్ కార్డు జిరాక్స్, కౌలు రైతు ఆధార్ కార్డు జిరాక్స్ , కౌలు రైతు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు రెండు, అంగీకార పత్రం తీసుకొని వీఆర్వోకు దరఖాస్తు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణమ్మ, వీఆర్వో సురేంద్ర రెడ్డి, వీహెచ్ఏ రాజేశ్వరి రైతులు పాల్గొన్నారు.

# ప్రజలు బఫర్, కోర్ ఏరియాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**మహానంది మే 13 (పల్లె వెలుగు:-** ప్రజలు బఫర్, కోర్ ఏరియాల పట్ల అవగాహన కలిగి ఉండాలని డీఆర్వో హైమావతి పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం, ఆబ్బీపురం, గోపవరం, పుట్టుపల్లె గ్రామాల్లో బఫర్, కోర్ ఏరియాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అటవీ సంరక్షణ చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సురేంద్ర రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, ఎఫ్ ఎస్ వో రామకృష?, ఎఫ్ బీ వోలు ప్రతాప్, పరమేశ్వరి, అటవీ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఒంటరితనం అంటే నీ చుట్టూ నలుగురు లేకపోవడం కాదు, నీతో నువ్వు మాత్రమే ఉండటం.

**మంత్రాలయం మే13 పల్లె వెలుగు ప్రతినిధి)** మనతో మనము ఉన్నప్పుడు మనకున్న ఇబ్బంది ఏంటి. అంటే మనకు మనమే బోర్ కొట్టేంత మానసిక ఆలోచనా విధానాన్ని కలిగి ఉన్నాము అన్నమాట. పది మందిలో ఉన్న లేదా ఒక్కడివే ఉన్నా మన ఆలోచనా విధానం మీద ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒటరితనం అంటే నిన్ను ఎవరు పట్టించు కోకుండా దూరంగా పెట్టడం లేదా మన చుట్టూ ఎంత మంది ఉన్నా వాళ్లను పట్టించు కోకుండా దూరం చేసే ఒక భావం లేదా ఒక బాధ మనలో ఉండటం. నిన్ను దూరం పెట్టే మనుషులు కానీ లేదా నిన్ను వేరు చేసే భావాలకు కానీ దూరంగా ఉండటమే మంచి మార్గం. అతిగా ఆలోచించే వాళ్లకి లేదా అవతల వాళ్ళ నుండి అంచనాలకు మించి ఏదైనా పొందాలి అని పొందలేక పోయినప్పుడు మనం ఒంటరులం అనే భావన కలుగుతుంది. దీన్ని అనుసరించి ఎప్పుడు,ఎక్కడ ఎవరి నుంచి ఏది ఊహించ కూడదు. సరిగ్గా ఆలోచిస్తే ఒంటరితనం అనే భావనే లేదు. ఎందుకంటే ఎవరు మనల్ని పట్టించుకున్నా పట్టించుకోకపోయినా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా వెలుగునిచ్చే సూర్యుడు మనకి తోడు ఉన్నాడు. వెలుతురులో మనకు కనిపించే అన్ని విషయాలను చూసిచూసి, కొన్నిటి గురించి ఆలోచించి, కొన్ని విషయాలు మన ప్రమేయంతో జరుగుతూ ఉండగానే ఈలోగా చంద్రుడు వచ్చేస్తాడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు మనం చేసిన పనులకు, అలసి పోయిన మనకు చీకటిని తీసుకొచ్చి విశ్రాంతిని ఇస్తాడు. చంద్రుడు మనకు తోడుగా ఉండగా మనం ఒంటరులం ఎలాఅవుతాం. ఎండలు, వానలు, వణికించే చలి గాలులు, చిరుజల్లులు, చంద్రుడు నుంచి వచ్చే వెన్నెల,అమావాస్య రోజున చిమ్మచీకటిలో ఆకాశవీధిలో కళ్లకు కనిపించే నక్షత్రాలు ఇవన్నీ ఉండగా మనం ఒంటరులం ఎలా అవుతాం చెప్పండి. మనల్ని మనుషులు వేరు చేస్తే లేదా కొన్ని బాధలు ఒంటరిని చేసినప్పుడు ప్రకృతే మనల్ని పట్టించుకుంటుంది. ప్రకృతిని మనం పక్కన పెట్టుకుని మనల్నిపట్టించుకోని వాళ్ల గురించి, బాధించే విషయాలు గురించి మనకు ఎందుకు చెప్పండి. ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా? ఒంటరిగా ఉంటే ఇంట్లో మొక్కలు పెంచుకోండి లేదా మీవీధిలో ఖాళీగా ఉన్న స్థలాల్లో మొక్కలు నాటండి. ఒక కుక్కను పెంచుకోండి. అనుభవంతో చెబుతున్న ఒక కుక్కను పెంచుకుంటే ప్రపంచంలో మీకు ఉన్నంత పని ఇంకా ఎవరికీ ఉండదు. లేదా ఒక ఆవు దూడ తెచ్చుకుని పెంచుకోండి. ప్రశాంతంగా ఆలోచించండి.

# నూతన టి.వై.జె.ఎఫ్. జహీరాబాద్ అధ్యక్షుడుని ఎన్నిక....!

## -టి.వై.జె.ఎఫ్.అధ్యక్షుడుగా చెలిమేడ అనిల్ కుమార్.

**పల్లె వెలుగు / జహీరాబాద్:** జర్నలిస్టు వృత్తి బాధ్యత గల వృత్తి అని, ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని రాష్ట్ర టి . వై.జె.ఎఫ్ అధ్యక్షుడు డాక్టర్ తనుగులు జితేందర్ రావు అన్నారు. హైదరాబాద్ లోని రాష్ట్ర టీ .వై .జె.ఎఫ్ ఆఫీసులో నిర్వహించిన ముఖ్య సమావేశంలో డాక్టర్ జితేందర్ రావు అధ్యక్షతన జహిరాబాద్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన (టి.వై.జె.ఎఫ్) అధ్యక్షుడు కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి చెందిన చెలిమేడ అనిల్ కుమార్ ను, టి.వై.జె.ఎఫ్. ఉపాధ్యక్షుడిగా ఝరాసంగం మండలం కమల్ పల్లి గ్రామానికి చెందిన నాగేష్ , నూ రాష్ట్ర టి.వై.జె.ఎఫ్.అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు నియమిస్తున్నట్లు తెలపడం జరిగింది. త్వరలోనే జహీరాబాద్ టీ.వై.జె.ఎఫ్. మిగతా శాఖలను అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు కలిసి నియమించుకోవాలని రాష్ట్ర టి. వై .జె .ఎఫ్.అధ్యక్షుడు కోరడం జరిగింది. చెలిమేడ అనిల్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జహీరాబాద్ నియోజకవర్గ టీ.వై.జె.ఎఫ్. అధ్యక్షుడిగా నాకు ఇంత పెద్ద బాధ్యత చెప్పినందుకు రాష్ట్ర టీ.వై.జె.ఎఫ్.అధ్యక్షులకు డాక్టర్ తనుగుల జితేందర్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.






# మనిషి గొప్పవాడు కావాలని నిరంతరం కలలు కంటూ ఉంటాడు.

**మంత్రాలయం మే13 పల్లె వెలుగు: (ప్రతినిధి)** ధనాశ కలిగినవాడు కుబేరుణ్ని మించి పోవాలని అనుకుంటాడు. అధికార దాహం కలవాడు అత్యున్నత స్థాయి కుర్చీని ఆక్రమించు కోవాలనుకుంటాడు జ్ఞాని పరమజ్ఞానిగా, సాధకుడు సిద్ధుడిగా, శూరుడు యోధుడిగా, వైద్యుడు ధన్వంతరి సమంగా ఇలా ఉంటాయి ఆశల కలలు.

కలలు వేరు, వాస్తవం వేరు! ధాన్యాన్ని సంచుల్లోనే ఉంచుకుని, పదింతల పంటకోసం కలలు కనడం ఎంతవరకు సబబు? హలాలతో పొలాలు దున్ని భూమాతను నమ్ముకుని తగినంతగా కృషి చెయ్యాల్సి ఉంటుంది. కలలు కృషితో జత కలిసినప్పుడే సతాలీతాలు లభిస్తాయి. ఉద్యోగి తన ప్రజ్ఞకు పదును పెట్టుకుంటూ, అంకితభావంతో పనిచేసిన అప్పుడే పదోన్నతులు లభిస్తాయి. తన కళ్లముందు తనకంటే వెనకవాళు అభివృద్ధి సోపానాలు ఎక్కుతుంటే అసూయతో రగిలిపోవడం మన ఆరోగ్యానికే చేటు. అలాగే విద్యార్థులు కూడా. అమూల్యమైన సమయాన్ని ఆటపాటలు, వినోదాలతో వ్యర్థం చేసుకుంటే ఉత్తీర?తే కష్టం కావచ్చు. ఇక ఉన్నత శ్రేణికి అవకాశం ఎలా ఉంటుంది? గతించిన కాలం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కిరాదు. సర్వసమర్థుడైన భగవంతుడైనా కాలాన్ని వెనక్కితిప్పడు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా గతించిన క్షణాల్ని తిరిగి పొందడం అసాధ్యం. కానీ, చాలామంది ఈ సత్యాన్ని గమనికలోకి తీసుకోరు. నేను చాలా తప్పులు చేశాను. తల్లిదండ్రుల్ని హింసలు పెట్టాను. ఒక్కసారి వారికి మళ్ళీ సేవలు చేసే అవకాశం ఇవ్వు భగవంతుడా అని ఎంత మొత్తుకున్నా పోయిన వాళ్లు మళ్ళీ ప్రత్యక్షం కారు. సమయం మన చేతుల్లో ఉన్నప్పుడే సద్వినియోగం చేసుకోవాలి. ధనంపుష్కలంగా ఉన్నప్పుడే దానధర్మాలు చెయ్యాలి. యౌవనంలో ఉండగానే తీర్థయాత్రలు చేయాలి. బాలుడిగా ఉన్నప్పుడే శ్రద్ధగా విద్యా భ్యాసం చేయాలి. మనసు మనమాట వినే సమయంలోనే ఆధ్యాత్మిక సాధన చేయాలి. మంచిచెడుల విచక్షణ కల్పించే జ్ఞానాన్ని సదా రక్షించుకోవాలి. కుబేరుడు శ్రీనివాసుడికి రుణం ఇచ్చిన కథ ఉంది. అంతటి ధనసంపన్నుడూ ఎవరికీ ఎక్కడా దానధర్మాలు చేసిన కథలు కనిపించవు. అందువల్ల కుబేరుడికి భక్తులుండరు. సిరుల దేవత శ్రీమహాలక్ష్మిని ఎందరో ఆరాధిస్తారు. ఆ తల్లి చల్లనిచూపు పడితే చాలను కుంటారు. ఎందుకంటే ఆమహాదేవి అనుగ్రహమే అమోఘదానంతో సమానం. ప్రపంచంలో కుబేరసమానులు ఎంతమంది ఉన్నా సత్కార్యాలు, దానధర్మాలు చేయనిదే వాళ్లకు గుర్తింపు ఉండదు. కాబట్టి, తన సంపదను పంచడంతోపాటు, తోటివారిని ఆదుకునే తత్వాన్ని పెంచుకోవాలి! అవధులెరుగని దాత అనిపించుకోదగినవాడు భగవంతుడొక్కడే. ఆయన దాతలకే దాత. ఎదుగుదలను భౌతికంగా, సిరిసంపదలు, అధికారహోదాలకు, విద్యాధిక్యత, జ్ఞానసంపదకు ముడిపెట్టుకున్నంత కాలం మనిషి సత్యానికి దూరంగా ఉంటాడు. అసలు సత్యం ఏమిటంటే, మనలోని సంస్కారం ఒక్కో మెట్టు ఎదగాలి. సంపూర? సంస్కారవంతుడికి ఎవరి ఎదుగుదలపట్ల అసూయ, ద్వేషాలు ఉండవు. తులసి మొక్క సర్వలోక పూజిత. అది ఎప్పుడూ చిన్నదిగానే ఉంటుంది. తాడిచెట్టు చాలా ఎత్తుగా ఉంటుంది. కానీ, తులసి మొక్క పవిత్రత ముందు అది ఎందుకూ కొరగాదు. అభివృద్ధి సోపానాలు ఎక్కడానికి ఆరాటపడటం కంటే మన అర్హతలు పెంచుకునేందుకు కృషిచేయడం చాలాముఖ్యం. ఎవరో మనల్ని మించి పోతున్నారనే దుగ్ధ మన ఎదుగుదలకు ప్రధానఅవరోధం కనుక, ఆభావాన్ని మనలోకి రానివ్వకూడదు. మనం మనంగానే ఉండాలి. మనకు లభించాల్సినవి లభిస్తూనే ఉంటాయి. పెరగాల్సింది సంస్కారం. మరేవీ కావు. ఇదే జీవన విజయసూత్రం!

## ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చెయ్యాలి

**- పిడిఎస్ యు**




**కడప పల్లె వెలుగు: ప్రతినిధి మే 13** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, గుర్తింపు లేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను నియంత్రించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.భాస్కర్, ఎం.వినోద్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. పిడిఎస్ యూ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాస్కర్,వినోద్ లు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రానికి మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్న లోకేష్ గారు గత పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ విద్యారంగానికి అడ్డుగా ఉన్న జీవో నెంబర్ 83, 84, 85 లను తక్షణమే రద్దు చేయాలన్నారు. పీజీ విద్యార్థులకి స్కాలర్షిప్లు పొందేందుకు పెనుశాపం గా ఉన్న జీవో నెంబర్ 77ను రద్దుచేసి ఈ విద్యా సంవత్సరం నుంచి రియంబర్స్మెంట్ అమలు చేయాలన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే, కేవలం 16,467 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వటం దారుణం అన్నారు.. 50,000 టీచర్ పోస్టులకి నోటిఫికేషన్ ఇస్తూ, అందులో పోస్టుల అర్హతలకు మార్కుల గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న వేలాది పోస్టులను ఈ విద్యా సంవత్సరం నుంచి భర్తీ చేయాలన్నారు... విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి అన్నీ ప్రభుత్వ పాఠశాలకు పుస్తకాలతో పాటుగా, యూనిఫారాల కిట్లు అందజేయాలని అన్నారు.. కొఠారి కమిషన్ సిఫారసు చేసిన అంశాలను పరిగణలో తీసుకొని, తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలన్నారు. ఏ రాష్ట్రంలో కూడా అమలు కానీ నూతన జాతీయ విద్యా విధానం రద్దుచేసి, పూర్వపు పాఠశాల విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ. భూషణం,ఎల్ రాజశేఖర్, ఎం.అంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్,మహర్షి, నాని ,వీరేంద్ర ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణ, పోక్సో చట్టం గురించి అవగాహన కార్యక్రమం

**చట్టాల గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలి**

**- దువ్వూరు 2 మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత**



**దూవురు పల్లె వెలుగు: ప్రతినిధి మే 13** రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తరపున కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో దువ్వూరు టు మహిళా సంరక్షణ కార్యదర్శి శ్వేత ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు, మహిళలకు బాలల హక్కుల రక్షణ మరియు ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అలాగే బాలల హక్కులు, బాలల చట్టాలు,బాలికల ఉన్నత విద్యపై పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మరియు ఫోక్సో చట్టం గురించి సవివరంగా వివరించడం జరిగింది. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఇవి అనేక అనర్థాలకు దారితీస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త లు కవిత, రూహ, కిషోరీ బాలికలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్టిమేట్స్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 13 పల్లె వెలుగు:** విజయవాడ నగరంలో మంగళవారం రాష్ట్రస్థాయి అంచనాల కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ వేగుల జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, అంచనాల కమిటీ సభ్యురాలు భూమా అఖిలప్రియ కూడా పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పలు ప్రణాళికలు, అంచనాలపై కీలక నిర?యాలు తీసుకున్నారు. ఆర్థిక అంశాలతో పాటు, బడ్జెట్ తదితర అంశాలను ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్, సభ్యులు చర్చించారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కూడా పలు కీలక అంశాలను ఈ కమిటీలో చర్చించారు.

## ప్రైవేట్ స్కూళ్లకు నిబంధనలు అవసరం లేదు ఉచిత విద్యకు మాత్రం నిబంధనలు అవసరమా..

**జిల్లా విద్యాశాఖ అధికారులు సమస్యను పరిష్కరించాలి...**

**రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్...**




**కడప పల్లె వెలుగు: ప్రతినిధి మే 13** విద్యాహక్కు చట్టం 2005 ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం బలహీన వర్గాల ప్రజలకు కేటాయించాలని అయితే ఉచిత విద్యను అప్లై చేసుకోవడానికి వెళితే కిలోమీటర్ పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు మాత్రమే చూపిస్తుంది అయితే రూరల్ ప్రాంత ప్రజలకు మండల హెడ్ కోటర్స్ మినిమం 5 నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఉంటుంది మండల హెడ్ క్వార్టర్ లోనే చాలా చోట్ల ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయి అయితే రూరల్ ప్రాంత విద్యార్థులకు ఒక కిలోమీటర్ పరిధిలోనే అప్లై చేసుకునే అవకాశం కల్పించడం వల్ల రూరల్ ప్రాంత విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది అని దీనిని జిల్లా విద్యాశాఖ అధికారులు గమనించి సంబంధిత అధికారులతో చర్చలు జరిపి కిలోమీటర్ల పరిధిలేకుండా ఉచిత విద్యకు అప్లై చేసుకునే దానికి అవకాశం కల్పించాలని వారు వివరించారు, విద్య హక్కు చట్టం ప్రకారం ఒక కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక పాఠశాల మూడు కిలోమీటర్ల పరిధిలో ప్రాథమికోన్నత పాఠశాల ఉండాలనే నిబంధనలు ఉన్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ పాఠశాలకు పక్కనే ప్రైవేట్ పాఠశాలలకు పర్మిషన్ ఇస్తూ విద్యా హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు,ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు మాత్రం నిబంధన అవసరం లేదు ఎట్ల పడితే అట్లా పర్మిషన్ ఇస్తాం ఉచిత విద్యకు మాత్రం వన్ కిలోమీటర్ పరిధిలోనే అప్లై చేసుకోవాలనే నిబంధనలు పెట్టడం విద్యాశాఖ అధికారులకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మధ్య ఏదో తెలియని సంబంధం ఉందని వారు విమర్శించారు, తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఉచిత విద్య ప్రకారం మండల పరిధిలో ఏ ప్రైవేట్ స్కూల్ లో అయినా చేర్పించుకోవడానికి అవకాశం కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిస్తున్నాం....

## బాబా రూపంలో పుట్టుకొస్తున్న రేషన్ మాఫియా.

**బంధు వర్గ సమేతంగా బియ్యం సేకరిస్తున్న బాబా బృందం.**






**పల్లె వెలుగు: గడివేముల.** నంద్యాల జిల్లా పాణ్యం నియోజక వర్గంలోని గడివేముల మండల పరిధిలోగల పెసర వాయి గ్రామంలో రేషన్ దందా బాబా ఆధ్వర్యంలో తన బంధు వర్గం సైతం అక్రమ దందాలకు దిగి ప్రైవేటు వాహనాలలో టెంపో మరియు ఆటోలలో అక్రమ దందా నడుపుతూ చెలరేగిపోతున్నారు. పెసరవాయి గ్రామంలో పిడిఎఫ్ బియ్యం మాఫియా అంతా మా ఇష్టం అంటున్న పెసరవాయి బాబాలు మామూళ్ల మత్తులో తనదైన శైలిలో అధికారులకు తెలియకుండా రేషన్ దందా నటుతున్న బాబాలు, గ్రామ సమీపంలోని వేల్పనూరు రస్తాలో కలాలలో పిడిఎఫ్ బియ్యం నిలువ ఉంచుకొని . నందికొట్కూరు,కర్నూలు పట్టణాలకు వాహనాలతో బియ్యం నిల్వలు స్థావరాల నుండి తరలించి ఎదెచ్చగా కొనసాగిస్తున్న బాబా బృందం, గతంలోనూ ఈ గ్రామం నుంచి గడివేముల, రేగడ గూడూరు, వెలుగోడు, మీదుగా తరలిపోతున్న రేషన్ బియ్యం పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రేషన్ మాఫియా దండ బాబా బృందంపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉంది...?

## విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓ మీనాక్షి గారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు విఫలం



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు: ప్రతినిధి మే 13** స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న డిప్యూటీ డిఈఓ ఆఫీసుకు తాళం వేయడం చాలా యాద ృధికేరమైన చర్య అని %ూాోఖీ% ( ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య) రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి మాట్లాడుతూ ప్రొద్దుటూర్ పట్టణంలోని డిప్యూటీ అధికారులు డ్యూటికి రావలసిన అవార్స్ లో రాకుండా ఆమె తాళం వేసుకోవడం కంప్యూటర్లు రికార్డులను తన సొంత వస్తువులగా భావించుకొని తాళాలు వేసుకోవడం ఎంతవరకు తగునని 16 మండలాలు ఉన్న డిప్యూటీ %నవశీ% ఆఫీస్ పరిధిలో రెగ్యులర్ డిప్యూటీ డీఈవోగా కొనసాగుతూ తన వృత్తి ధర్మానికి న్యాయం చేయకుండా అక్కడ పనిచేసే అటెండర్లను వాచ్మెన్లను బండ బూతులు తిట్టడం జరుగుతోంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఏదైనా ఫైల్ చేయమని ఆఫీస్ కి వస్తే వారిని అక్కడ వెయిట్ చేయించి ఇంటికి పంపించడం జరుగుతోంది అధికారుల మూమెంట్ రికార్డ్ ను కూడా మెయింటెనెన్స్ చేయాలి అలా లేకుండా ఆమె విధులను కడప నందు తన ఇంటి నుండి నిర్వహించడం జరుగుతోంది ఇది ఎంతవరకు సబబు అని చెప్పేసి విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారిని జిల్లా విద్యాశాఖ అధికారులను అడుగుతున్నామని విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రొద్దుటూరు డిప్యూటీ డిఇఓ గారిపై వెంటనే చర్యలు తీసుకొని మరొక డిప్యూటీ ప్రొద్దుటూరుకు ఏర్పాటు చేయాలని ఈ సమస్యను జిల్లా అధికారులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గారు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ గారు పరిష్కరించాలని ఈ సందరరేగా అడగడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బయన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## టి ఏ నుండి ఏపీవోగా పదోన్నతి పొందిన మంజునాథ్ కు ఘన సన్మానం




**అమరాపురం పల్లె వెలుగు::- మే 13:** మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ నందు టెక్నికల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మంజునాథ్ మడకశిర నియోజకవర్గం అగలి మండలం ఏ పీ ఓ గా పదోన్నతి పొంది బదిలీ పై వెళుతున్న ఆయనకు ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆరాధ్య మరియు ఇంచార్జ్ జేఈ జగదీష్ హాజరైనారు. వారు మాట్లాడుతూ గత 15 నెలలుగా మండలంలోని హేమావతి, శివరం, మద్దనకుంట తదితర పంచాయతీలలో టెక్నికల్ అసిస్టెంట్ గా విధుల నిర్వహించి, రైతులు ఉపాధి హామీ కూలీల అభివృద్ధికి తన వంతు కృషిగా విధులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తోటి టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పదోన్నతి పొందిన శుభ సందరరేలో ఆయనకు శుభాకాంక్షలు పాల్గొన్నారు.

## వైభవంగా పారువేట ఉత్సవం



**కొత్తపల్లి: పల్లె వెలుగు::** మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఈశ్వర స్వామి తిరునాళ్ల సందరరేగా నిర్వహించిన పారువేట ఉత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ముందుగా శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు ఆలయ పురోహితులు లాల్ బహదూర్ శాస్త్రి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజా కార్యక్రమాలు, మంగళహారతి, తీర్థ ప్రసాదాలు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకిలో వేయించింపచేసి భాజా భజంత్రీలు, మేళతారాల నడుమ ఊరేగింపుగా గ్రామ శివారులోకి తీసుకువచ్చారు. అక్కడ పారువేట గొర్రె తో ఉత్సవం నిర్వహించారు. పారువేట గొర్రెను పట్టుకునేందుకు యువకులు పరుగులు తీశారు. ఎట్టకేలకుగువ్వలకుంట్ల గ్రామానికి చెందిన తెలుగు బాలకృష? కుమారుడు చరణ్ అనే యువకుడు పారువేట గొర్రెను పట్టుకొని విజయం సాధించాడు. ఆలయ కమిటీ సభ్యులు యువకుడ్ని సత్కరించారు.

## సమయం 11 అయినా తెరుచుకోని సచివాలయం-2 తలుపులు

**రేషన్ కార్డుల కోసం వచ్చిన ప్రజలు అధికారులు లేక వెనుదిరుగు**




**రుద్రవరం ప్రతినిధి మే 13 పల్లె వెలుగు::** రుద్రవరం మండల కేంద్రంలోని సచివాలయం-2 లో ఉదయం 11 గంటలయినా తలుపులు తెరవకపోవడంతో, రేషన్ కార్డుల సమస్యల పరిష్కారానికై చిన్న చిన్న పిల్లలతో వచ్చిన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ముందుగా వచ్చిన వారు తలుపులకు తాళాలు వేసి ఉండడంతో వేణు కొంతమంది నిరాశతో వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో మహిళా పోలీసు మాత్రమే ప్రారంభంలో అక్కడకు వచ్చినట్లు గుర్తించబడింది. ఆమెను ప్రశ్నించగా, తాను కిషోరీ అభివృద్ధి కార్యక్రమం నిమిత్తంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించేందుకు వెళ్ళి వచ్చినట్లు తెలిపారు.

**ప్రజల ఆవేదన:** “ఇది ప్రజాసేవా కేంద్రం. ఇలాగే ఆలస్యంగా తెరిస్తే, పేద ప్రజలు ఎప్పుడు తమ సమస్యలు పరిష్కరించుకుంటారు?” అని ఓ స్థానిక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవలు అందించాల్సిన సమయంలో అధికారులు కనిపించకపోవడం పట్ల స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది.




## తుడా ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ.



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 13 పల్లె వెలుగు:** గంగమ్మ జాతరకు విచ్చేసిన భక్తులకు తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య ఆదేశాల మేరకు సుమారు 2 వేల మంది భక్తులకు సెక్రెటరీ కృషా?రెడ్డి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఎండ వేడిమి నుండి భక్తులు ఉపశమనం పొందేలా భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఒ దేవి కుమారి, ఎల్. ఏ. ఓ సుజనా, ఏఏఓ సుగుణ, మాలతి, డి.ఈ. భాషా, తుడా సిబ్బంది, తదితరులు ఉన్నారు.




# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు.

**గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు నూతన కమిటీల ఏర్పాటు. కాళేశ్వరంలా కూలిపోకుండా నాగార్జున సాగర్ లా పటిష'ంగా ఉండే పార్టీ కాంగ్రెస్. సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశంలో పిసిసి పరిశీలకులు.**

కేసముద్రం, మే 13 పల్లె వెలుగు:: కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టులా కూలిపోయేది కాదని, నాగార్జున సాగర్ లా పటిష'ంగా ఉండేదని పిసిసి పరిశీలకులు అన్నారు. మంగళవారం కేసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో మండల కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్త ృత స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పిసిసి పరిశీలకులుగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్ రావు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందరరేగా పోట్ల నాగేశ్వర్ రావు, రవళి రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త క ృషి చేయాలని, అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో టిపిసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు కమిటీలను ఏర్పాటు చేస్తామని, క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. దీంతో ఉత్సాహవంతులు పార్టీ పదవుల కోసం తమ పూర్తి బయోడేటాతో కూడిన దరఖాస్తులను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిసిసి మెంబర్ దస్రు నాయక్, ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, నాయకులు బండారు వెంకన్న, కదిరే సురేందర్, తోట వెంకన్న, పోలేపాక నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయూబ్ ఖాన్, చిలువేరు సమ్మయ్య గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపెల్లి మహేందర్, కార్యకర్తలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## సైనికులకు దైవబలం మెండుగా ఉండాలని వీరమరణం పొందిన సైనికులకు ఆత్మలకు శాంతి కలగాలని ప్రత్యేక పూజలు.




ప్రొద్దుటూరు పల్లె వెలుగు: ప్రతినిధి మే 13 డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు సైనికుల దైవ బలం, వీర మరణం పొందిన సైనికులకు ఆత్మ శాంతి కలగాలని షష' షణ్ముఖ క్షేత్రాలలో పూజలు చేయాలని సూచించడంతో రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ సారధ్యంలో షష్ట షణ్ముఖ క్షేత్రాలలో ఒకటైన తమిళనాడులోని మధురై జిల్లా లో గల పలమధిర చోళయ్ దేవాలయం లో సీనియర్ నాయకులు గడికుల రమణ, తో పాటు జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం దేశ క్షేమం కొరకు పాటుపడే వ్యక్తులలో మొదటిగా నరేంద్ర మోడీ అయితే రెండో వ్యక్తి పవన్ కళ్యాణ్ అనే అన్నారు. పవన్ కళ్యాణ్ గ్రామీణ శాఖ మంత్రి బాధ్యతలు చేపడుతూనే స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇంతవరకు సాధించినటువంటి అభివ ృద్ధి పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టి అనంతరం గ్రామాలు పట్టుకొమ్మలుగా మారాయి అన్నారు. అనంతరం ఇటీవల మరణించిన మురళి నాయక్ తోపాటు అమరులైన సైనికులకు జోహార్ అంటూ నినాదాలు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేనకులు గోపి, సిద్దు ఉంగరాల విజయ , కమలాపురం రాము, నరేష్, పాల్గొన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన యూనిట్ ఇంచార్జ్



చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు: మే 13 : కుప్పం నియో జకవర్గ%శీ% శాంతిపురం మండలం కర్లఘట్ట గ్రామానికి చెందిన యూనిట్ ఇంచార్జ్ గిరిధర్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సోమవారం విజయవాడ సచివాలయంలో కలిశారు. కుప్పం నియోజకవర్గ స్థాయి నామినేటెడ్ పదవుల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని యూనిట్ ఇన్చార్జ్ గిరిధర్ తెలిపారు.

# జరూర్.... ఆనా.....!





**14న విశ్వసుందరీమణుల రామప్ప సందర్శనకు సర్వం సిద్ధం పర్యాటకులు, ప్రజలు సహకరించాలి ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర**

ములుగు జిల్లా బ్యూరో :( పల్లె వెలుగు: ) మే 13 : 72వ మిస్ వరల్డ్ -2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి హైదరాబాద్ వచ్చిన సుందరిమణులు ఈనెల 14న సాయంత్రం 4:30 కి ములుగు జిల్లా రామప్ప చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు. ఈ నెల 14న దాదాపు 35 మంది సుందరిమణులు హైదరాబాద్ నుండి బయలుదేరి ములుగులోని హరిత హోటల్కు చేరుకుంటారని అక్కడి నుండి సాంప్రదాయ వస్త్రాల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని సాంస్క ృతిక కార్యక్రమాలను వీక్షిస్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక రామప్ప సంస్కృతిని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జరూర్ ఆనా.. పేరుతో నిర్వహిస్తున్న ఈ సందర్శనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేశామని అన్నారు. ఎటువంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు. అధికారులంతా సమన్వయంతో వారికి కేటాయించిన పనులను పూర్తి చేశారని అన్నారు. సుందరీమణుల పర్యటన నేపథ్యంలో ఈ నెల 14న రామప్ప ఆలయానికి సందర్శకుల అనుమతి లేదని అన్నారు. భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. భద్రత ద ృశ్య రామప్ప నుండి ఐదు కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలు ఎగురవేయడం పూర్తిగా నిషేధించామని అన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు



## ఈనెల 14 ఉదయం భీమవరం కొత్త బస్టాండ్ లో మాక్ డ్రిల్స్ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో : మే 13, పల్లె వెలుగు: అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయం నుండి తప్పించుకునేలా ప్రజల అవగాహనకు మే 14 బుధవారం భీమవరం బస్టాండ్ ప్రాంగణంలో 'మాక్ డ్రిల్' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.అత్యవసర, విపత్తు సమయాలలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఎంతటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేలా ప్రజలను సంసిద్ధులను చేసేందుకు అవగాహన నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమవరం కొత్త బస్టాండ్ ప్రాంగణంలో మే 14 ఉదయం 9.30 గంటలకు మాక్ డ్రిల్స్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. కేంద్ర విపత్తు నివారణ దళానికి చెందిన సభ్యులు కూడా ఈ మాక్ డ్రిల్ లో పాల్గొంటారన్నారు. జిల్లాలో తుఫానులు, వరదలు వంటి విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఏర్పాటుచేసిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో పోలీసు, రెవిన్యూ, ఫైర్, ఆర్టీసీ, వైద్య శాఖ, విద్యుత్ శాఖ, రాష్ట్ర విపత్తు నివారణ, సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు

## పాకిస్థాన్‌ను ప్రధాని మోదీ కేవలం హెచ్చరికతో ఎందుకు వదిలేశారు?: జయప్రకాశ్ నారాయణ్ విశ్లేషణ

భారత్-పాకిస్థాన్ సంబంధాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వైఖరి, ముఖ్యంగా పాకిస్థాన్‌ను తీవ్ర చర్యలకు బదులుగా కేవలం హెచ్చరికలతో సరిపెట్టారన్న భావనపై లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్ తన విశ్లేషణను అందించారు. దౌత్యనీతి, అంతర్జాతీయ వ్యవహారాలు చదరంగం ఆట కాదని, దేశాల మధ్య వ్యవహారాల్లో సంయమనం, పరిణతి అత్యంత కీలకమని ఆయన నొక్కిచెప్పారు. ప్రస్తుత కాలంలో ఏ దేశమూ మరో దేశాన్ని పూర్తిగా వినాశనం చేయలేదని డా. జయప్రకాశ్ నారాయణ్ స్పష్టం చేశారు. అమెరికా వంటి అగ్రరాజ్యం కూడా ఆఫ్ఘనిస్థాన్, వియత్నాం వంటి దేశాల విషయంలో పూర్తిగా విజయం సాధించలేకపోయిందని గుర్తుచేశారు. "యుద్ధం సమస్యలకు పరిష్కారం కాదు. అది కేవలం దూకుడుతనం అవుతుంది. మన దేశ ప్రజలను కాపాడుకోవడానికి దీర్ఘకాలిక వ్యూహం, నేర్పరితనం అవసరం" అని ఆయన అన్నారు. భారతదేశం పాకిస్థాన్‌తో పోల్చుకోరాదని, మన ద ృష్టి చైనా, అమెరికా వంటి అగ్రరాజ్యాలతో పోటీపడి ఆర్థికంగా ఎదగడంపై ఉండాలని జేపీ సూచించారు. "మన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడం, ప్రపంచ వేదికపై మన శక్తిని పెంచుకోవడం ద్వారానే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. అంతేకానీ, అనవసరమైన దుస్సాహసాలకు పాల్పడటం సరికాదు" అని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాష్టానికి వచ్చేందుకు 91 పెద్ద కంపెనీలు సిద్ధంగా ఉన్నాయి

**-ప్రతి పెద్ద కంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించండి!**
**-వేగవంతంగా యూనిట్ల స్థాపనకు యంత్రాంగం చర్యలు చేపట్టాలి**
**-ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలే ప్రభుత్వ లక్ష్యం**
**-నెలాఖరుకు మన మిత్ర ద్వారా అందుబాటులోకి 400 రకాల సేవలు**
**-అన్ని ప్రభుత్వశాఖల యాప్ లు, జిఓలు సింగిల్ ప్లాట్ ఫాంపైకి తేవాలి**
**-ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్ టిజిఎస్ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష**



అమరావతి చీఫ్ బ్యూరో మే 13 పల్లె వెలుగు: రాష్ట్రంలో కొత్తగా తమ సంస్థలను ఏర్పాటుచేయడానికి ముందుకు వచ్చిన పెద్ద కంపెనీలకు అవసరమైన అనుమతులను త్వరితగతిన మంజూరుచేసేందుకు ప్రతికంపెనీకి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల ఉన్నతాధికారులతో లోకేష్ సమీక్షించారు. ఈ సందరరేగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... విశాఖ నగరాన్ని అత్యాధునిక సాంకేతికతల కేంద్రంగా, ఐటి హబ్ గా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రాష్ట్రంలో యూనిట్ల స్థాపనకు ఆసక్తిచూపుతున్న కంపెనీల పెట్టుబడులు, ఉద్యోగాలపై మంత్రి సమీక్షిస్తూ ఇప్పటివరకు 91 ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు రూ.91,839 కోట్ల పెట్టుబడులు, 1,41,407 ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకు వచ్చాయి, వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరుచేయాలి, సాధ్యమైనంత త్వరగా కంపెనీలు ఏర్పాటుచేసేలా సంబంధిత కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరపాలి. రాష్ట్ర ఆర్థికాభివ ృద్ధిలో ఐటి, ఎలక్ట్రానిక్స్ ఉద్యోగాలు కీలకపాత్ర పోషిస్తాయి, రాబోయే అయిదేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ అన్నారు. ఐటి కంపెనీలకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలను వెంటనే చెల్లించండి. రాష్ట్రవ్యాప్తంగా వీడియో కానారేన్స్ ఎక్విప్ మెంట్ ను ఆధునీకరించండి. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఏర్పాట్లను వేగవంతం చేయండి. ప్రభుత్వానికి సంబంధించిన పౌరసేవలన్నీ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ప్రస్తుతం 317రకాల సేవలు మనమిత్ర యాప్ లో అందుబాటులో ఉన్నాయి. నెలాఖరుకు 400రకాల సేవలకు విస్తరించండి. రెవిన్యూశాఖతో పాటు వివిధరకాల సేవల సమయాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి సర్టిఫికెట్ బ్లాక్ చెయిన్, క్యూఆర్ కోడ్ తో నిర్ధారించుకునేలా టెక్నాలజీతో అనుసంధానం చేయాలి. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయితీల్లో పన్నుల బకాయిల వివరాలు వాట్సాప్ లో వచ్చేలా ఏర్పాట్లు చేయాలి, బకాయిలకు సంబంధించి ఎప్పటికప్పుడు అలర్ట్ మెసేజ్ లు పంపేలా చూడాలి. ఆర్ టిజిఎస్ కు సంబంధించి డేటా పాయింట్లు, కెపిఐలను ఇంటిగ్రేట్ చేయాలి. భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాధాన్య పథకాలనకు సంబంధించి రియల్ టైమ్ సమాచారాన్ని ఆర్ టిజిఎస్ లో పొందుపర్చాలి. సచివాలయం నుంచి గ్రామస్థాయి కీ పెరార్మేన్స్ ఇండికేటర్స్ ను అనుసంధానం చేయండి. తుపానులు, వరదలు, పిడుగులు పడటం వంటి వాతావరణ సమాచారాన్ని రియల్ టైమ్ లో అందించేలా చర్యలు తీసుకోండి. జూన్ 9,10 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు విస్త ృత ఏర్పాట్లు చేయండి. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాన్ని అంతంటినీ ఏకీకృతం చేసి ఒక వెబ్ సైట్ లో పొందుపర్చి ఎఐ ఎనేబుల్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత సరళతరం చేసేలా చర్యలు చేపట్టాలి. వివిధ రకాల చిరు వ్యాపారాలు, చిన్న పరిశ్రమలకు సంబంధించి సింగిల్ సర్టిఫికేషన్ ఉండేలా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అనుసంధానించాలి. ప్రభుత్వానికి సంబంధించి అన్నిరకాల జిఓలు, యాప్ లను సింగిల్ ప్లాట్ ఫాంపైకి తెచ్చి ఒకే వెబ్ సైట్ లో అందుబాటులోకి తేవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటి అండ్ సి సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ ఎండి సూర్యతేజ్, ఆర్ టిజిఎస్ సిఇఓ ప్రకార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాలను సందర్శించిన మృతుల కుటుంబాలను పరామర్శించినప్రభుత్వ చీఫ్ విప్ జీవి





**గుంటూరు చీఫ్ బ్యూరో మే 13 పల్లె వెలుగు:** వినుకొండ మండలం శివాపురం – రామిరెడ్డిపాలెం మధ్య జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలోఎర్రగొండపాలెం మండలం గడ్డమీదిపల్లి గ్రామానికి చెందిన పగడాల రామిరెడ్డి, సుబ్బులు, రామాంజి, అంకమ్మ దంపతులు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు సమాచారం తెలుసుకున్న

మంత్రి నారా లోకేష్ బాబ స్పందించడం జరిగిందన్నారు రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాల దంపతులు మృతి చెందటం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, చంద్రన్న బీమా ద్వారా కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు.లి రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు ఎర్రగొండపాలెం ఇంచార్జ్ గూడూరు ఎలక్షన్ బాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రమణీయం చెన్నకేశవస్వామి రథోత్సవం.





**ముఖ్య అతిథి పాల్గొన్న ఎమ్మెల్యే చరిత రెడ్డి.**

**పల్లె వెలుగు దినపత్రిక గడివేముల నంద్యాల జిల్లా, రిపోర్టర్ రాజేష్,**

**మండల కేంద్రమైన గడివేముల చెన్నకేశవస్వామి రథోత్సవం అశేష భక్తుల మధ్య రమణీయంగా సాగింది.**

**రమణీయం.. చెన్నకేశవస్వామి రథోత్సవం.**

**రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి టీడీపీ నాయకులు**

చెన్నకేశవస్వామి రథోత్సవం అశేష భక్తుల మధ్య రమణీయంగా సాగింది. ఆలయ కర నిర్వహణ అధికారి రామలింగ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పూజలు చేశారు. స్వామి, అమ్మవా ర్లను రథంపై అదిష్టించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరయ్యారు. స్వామి, అమ్మ వార్లకు పురోహితులు , అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథోత్సవానికి ప్రత్యేక పుష్పాలతో అలం కరణ చేసి పూజలు చేసి రథాన్ని ప్రారంభించారు. ఆలయం ముందు నుంచి రథాన్ని లాగి ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు,గడివేముల చెన్నకేశవ స్వామి ఆలయ గ్రామ పెద్దలు, మరియు మండల ఇతర గ్రామాల నుంచి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని స్వామివారి ప్రదర్శన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు..

# పంచాయతీ ఎన్నికలు నిర్వహించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

**స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు ప్రభుత్వం వెనకడుగు.....**

**గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక అభివృద్ధి కి నోచుకోని గ్రామాలు ఎన్నో....**

**ప్రత్యేకాధికారుల పాలనలో అభివృద్ధి జరిగేనా.. అవినీతి నా....**

**ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్. వీరమల్ల రామన్న**

**ములుగు జిల్లా బ్యూరో:( పల్లె వెలుగు:) మే 13:** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల నుంచి జిల్లా పరిషత్ లతోపాటు మున్సిపాలిటీలలో సైతం ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ఇప్పుడు మండల పరిషత్, జిల్లా పరిషత్లో ప్రత్యేకాధికారుల ప్రత్యేకాధికారుల పాలన షురు మండల పరిషత్, జడ్పీల్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభంబాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు గ్రామ అభివృద్ధి నా అవినీతిన అలా చందంగాకొనసాగుతున్నాయని ఎన్ హెచ్ ఆర్ సి ములుగు మండల్ ప్రెసిడెంట్ రామన్న అన్నారు ఫిబ్రవరి 1 నుంచి గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అదికారుల అమలు.ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండగా, మండల పరిషత్, జిల్లా పరిషత్లో ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమైంది. మండల, జిల్లా పరిషత్ ల పదవీకాలం ముగిసింది. దీంతో పల్లె నుంచి మండల పరిషత్, జిల్లా పరిషత్ వరకు ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లింది. స్థానిక సంస్థల్లో కీలకమైన పరిపాలనా పగ్గాలు అధికారుల చేతిలోకి వెళ్లిపోయాయి. ఫిబ్రవరి 1 నుంచి గ్రామపంచాయతీల్లో సర్పంచ్ పదవీకాలం పూర్తి కావడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. గ్రామాల్లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర గెజిటెడ్ హోదా కలిగిన అధికారులను నియమించారు. ఫిబ్రవరి 3 తో ఎంపీపీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించడంతో వారు బాధ్యతలు చేపట్టారు. జిల్లా పరిషత్ కూడా జిల్లా

**కలెక్టర్ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తారు.** కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా లేకపోవడంతో ప్రత్యేకాధికారులను నియమించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రత్యేకాధికారుల పాలన ఇదే తొలిసారి అని చెప్పవచ్చు. 20 14లో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. మళ్లీ 2019 జూలై రెండోసారి మండల, జిల్లా పరిషత్లకు ఎన్నికలు జరిగాయి. ఫిబ్రవరి నుంచి గ్రామా ల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతున్నది. గ్రామ పంచాయతీలకు ఎన్నికలను ఇదివరకు నిర్వహించాల్సి ఉండగా.. ప్రభుత్వం వెనకడుగు వేసింది. ఇప్పుడు మండల, జిల్లా పరిషత్లకు సైతం ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో కుల గణన చేయడంతో రిజర్వేషన్ల సంఖ్య మారే అవకాశం ఉంది. ఫలితంగా ఎన్నికలను నిర్వహించేది ఎప్పుడూ అనే సందేహాలు అందరిలో వ్యక్తమవుతున్నాయి. పాలకవర్గాలు లేకపోతే గ్రామాలు, మండలాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో గ్రామాల అభివృద్ధి నిలిచిపోయాయి. ఇప్పటికీ స్థానిక సంస్థల్లో నిధుల లేక వేధిస్తున్నది. చిన్నచిన్న పనులకు నిధులు లేవు. పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి పనులు చేస్తున్నారు. ప్రభుత్వం పైసా నిధులు ఇవ్వడం లేదు. ప్రత్యేకాధికారులను నియమించిన నేపథ్యంలో మండలాల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. ప్రత్యేక అధికారుల పరిపాలన గ్రామాలు అభివృద్ధి చెందకపోవడంతో పాటు నిర్వహణ బాధ్యతలను కూడా. పంచాయతీ కార్యదర్శులు మొదలుకొని ప్రత్యేక అధికారుల వరకు మోయలేని భారాన్ని నెత్తిన పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి అభివృద్ధి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు వచ్చే అవకాశం ఉండేది. ఈ రెండు కూడా లేకపోవడంతో గ్రామాల అభివృద్ధి కంటే అధికారుల పెత్తనం పెరిగి అవినీతికి అధికారులు పెద్దపీట వేస్తున్నారని స్పష్టమవుతుంది.



## కల్నల్ సోఫియా ఖురేషీపై వివాదాస్పద వ్యాఖ్యలు



**మే 13 పల్లె వెలుగు: ప్రతినిధి** దేశానికే గర్వ కారణంగా నిలిచిన కల్నల్ సోఫియా ఖురేషీపై మధ్య ప్రదేశ్ మంత్రి అజయ్ షా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పేరు ప్రస్తావించకుండా ఆమెను పాకిస్థానీలు, ఉగ్రవాదుల సోదరిగా అభివరి?ంచారు. 'మన ఆడబిడ్డల సిందూరాన్ని చెరిపేసిన వారి అంతు చూడాలని ప్రధాని మోదీ వారి సోదరిలో ఒకరిని పంపారు. మీరు మా ఆడబిడ్డలను విధవరాళ్లను చేస్తే.. మీ సమాజానికి చెందిన మీ సోదరిని పంపి మీకు గుణపాఠం చెప్పాం' అని వ్యాఖ్యానించారు.

## ప్రధాని మోదీ ప్రసంగంపై పాకిస్థాన్ ఏమన్నదంటే....!



భారత సాయుధ బలగాలు పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయం గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం నాడు చేసిన ప్రసంగం, పాకిస్థాన్‌కు ఆయన జారీ చేసిన హెచ్చరికలు ఇరు దేశాల మధ్య మరోసారి మాటల యుద్ధానికి దారితీశాయి. మోదీ వ్యాఖ్యలను 'రెచ్చగొట్టేవి, వివాదాస్పదమైనవి'గా పేర్కొంటూ పాకిస్థాన్ ప్రభుత్వం నేడు తీవ్రంగా ఖండించింది. అయితే, కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. సోమవారం జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తిచేసిన భారత సాయుధ బలగాలను అభినందించారు. ఈ ఆపరేషన్‌లో కీలక ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయని, డజన్ల కొద్దీ ఉగ్రవాదులు హతమయ్యారని, 'అత్యంత కీలక' లక్ష్యాలు అనదగ్గ కొందరు ఉగ్రవాదులు కూడా మృతుల్లో ఉన్నారని ఆయన తెలిపారు. పాకిస్థాన్‌పై ప్రతీకార చర్యలను భారత్ కేవలం విరామం ఇచ్చిందని, పూర్తిగా ముగించలేదని మోదీ గట్టిగా హెచ్చరించారు. కాల్పుల విరమణకు తొలుత ఇస్లామాబాదే కాళ్లబేరానికి వచ్చిందని ఆయన గుర్తుచేశారు. "ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగవు, ఉగ్రవాదం, వాణిజ్యం ఒకేసారి నడవవు, అలాగే నీరు, రక్తం కలిసి ప్రవహించలేవు" అని మోదీ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలపై పాకిస్థాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. "భారత ప్రధాని చేసిన రెచ్చగొట్టే, వివాదాస్పద వ్యాఖ్యలను పాకిస్థాన్ తిరస్కరిస్తోంది" అని రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపింది. "ఇటీవలి కాల్పుల విరమణ ఒప్పందానికి పాకిస్థాన్ కట్టుబడి ఉంది. ఉద్రిక్తతల తగ్గింపు, ప్రాంతీయ స్థిరత్వం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం" అని పేర్కొంది. "భారత్ కూడా ప్రాంతీయ స్థిరత్వానికి, తమ పౌరుల శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తుందని ఆశిస్తున్నాం" అని పాక్ విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణ జరిగినా పూర్తిస్థాయిలో ప్రతిఘటిస్తామని కూడా హెచ్చరించింది. మంగళవారం నాడు కూడా ప్రధాని మోదీ పాకిస్థాన్‌కు మరో తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరంలో వైమానిక దళ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, భారత్‌లో మరో ఉగ్రదాడికి పాకిస్థాన్ అనుమతిస్తే మట్టికరవక తప్పదని హెచ్చరించారు. "భారత్ ఎల్లప్పుడూ శాంతినే కోరుకుంటుంది, కానీ దాడి జరిగితే శత్రువును తుదముట్టించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది" అని మోదీ ఉదౌటించారు.

## పాక్ హైకమిషన్ ఉద్యోగిని బహిష్కరించిన భారత్... ఎందుకంటే?

భారత్–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న సమయంలో, దౌత్యపరంగా ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఒక అధికారిని తక్షణమే దేశం విడిచి వెళ్లాల్సిందిగా భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయన కార్యకలాపాలు దౌత్య హోదాకు అనుగుణంగా లేవన్న కారణంతో ఈ నిర?యం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగి, తన అధికారిక హోదాకు తగని కార్యకలాపాల్లో నిమగ్నమైనట్లు భారత ప్రభుత్వం గుర్తించింది. దౌత్యపరమైన నిబంధనలను ఉల్లంఘిస్తూ, కార్యాలయ పరిధిని దాటి వ్యవహరించినందున ఆయనను దేశం నుంచి బహిష్కరించాలని నిర?యించినట్లు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సదరు పాకిస్థానీ అధికారి 24 గంటల్లోగా భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్లాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర?యాన్ని భారత్‌లోని పాకిస్థాన్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న అత్యున్నత అధికారికి అధికారికంగా తెలియజేసినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. అయితే, బహిష్కరణకు గురైన ఉద్యోగి పేరును, ఆయన హోదాను మాత్రం ప్రభుత్వం బహిర్గతం చేయలేదు. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ, దౌత్యపరమైన ఉద్రిక్తతలకు దారితీసే ఈ చర్య ప్రాధాన్యత సంతరించుకుంది.

## కొందరు హైకోర్టు జడ్జిల 'అనవసర విరామాల'పై సుప్రీంకోర్టు అసంతృప్తి

కొందరు హైకోర్టు న్యాయమూర్తులు తరచూ అనవసరంగా కాఫీ బ్రేక్‌లు తీసుకోవడం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, తీర్పుల వెల్లడిలో తీవ్ర జాప్యం చేయడం వంటి అంశాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన విషయమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం నాడు వ్యాఖ్యానించింది. న్యాయమూర్తుల పనితీరు, వారిపై వెచ్చిస్తున్న ఖర్చులకు మధ్య పొంతన ఉందో లేదో సమీక్షించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ప్రజల సొమ్ముతో న్యాయమూర్తులకు జీతభత్యాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామని, దానికి తగినట్లుగా వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు హితవు పలికింది. కొందరు న్యాయమూర్తులు అంకితభావంతో పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు తరచూ విరామాలు తీసుకోవడం, కేసుల విచారణలో జాప్యం చేయడం ఆందోళనకరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో, హైకోర్టు న్యాయమూర్తుల పనితీరుపై సమగ్ర ఆడిట్ నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైందని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. జార?ండ్ హైకోర్టులో ఓ క్రిమినల్ అప్పీల్‌పై 2022లో తీర్పును రిజర్వ్ చేసినప్పటికీ, సుదీరకాలం వెలువరించకపోవడంతో నలుగురు నిందితులు (పిటిషనర్లు) సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీం జోక్యం తర్వాత వెలువడిన తీర్పులో ముగ్గురు నిర్దోషులుగా తేలగా, మరొకరికి బెయిల్ లభించింది. హైకోర్టు తీర్పు ఆలస్యం కారణంగా నిర్దోషులు ఏళ్ల తరబడి జైల్లో మగ్గాల్సి రావడంపై ధర్మాసనం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సరైన సమయంలో తీర్పులు వెలువడితే, వారు మూడేళ్ల క్రితమే స్వేఛ్ఛా వాయువులు పీల్చేవారని వ్యాఖ్యానించింది. విచారణ సందరరేగా, "కొందరు న్యాయమూర్తులు చాలా కష్టపడి పనిచేస్తున్నారు, కానీ అదే సమయంలో కొందరు అనవసరంగా కాఫీ బ్రేక్‌లు, ఇతర విరామాలు తీసుకుంటున్నారు. మధ్యాహ్న భోజన విరామం ఉన్నది దేనికి? హైకోర్టు న్యాయమూర్తుల గురించి మేం చాలా ఫిర్యాదులు వింటున్నాం" అని జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా పెద్ద సమస్య అని, దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. హైకోర్టు న్యాయమూర్తులపై ఎంత ఖర్చు చేస్తున్నాం, వారి నుంచి ఎంత ఫలితం వస్తోందనేది అంచనా వేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.

# తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా కన్వీనర్ గా గుండాల రఘు నియమకం

**ములుగు జిల్లా బ్యూరో : పల్లె వెలుగు ) మే 13 :**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోనీ స్వర?లోక్ కాంప్లెక్స్ లో గల పీపుల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సమావేశ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 33 జిల్లాల కన్వీనర్ ల ఎంపిక కార్యక్రమం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు లిడాక్టర్ జె బి రాజు ముఖ్య అతిథిగా పాల్గొనగా, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఐలయ్య అధ్యక్షతన రాష్ట్రంలోని 33 జిల్లాల కన్వీనర్ల ఎంపిక అందులో భాగంగా ములుగు జిల్లా కన్వీనర్ గా లిగుండాల రఘుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గతంలో దశాబ్దంనర కాలం పైబడి ఎన్నో సమాజ హిత కార్యక్రమాలు చేపట్టి,సామాజిక చైతన్య సమావేశాలు నిర్వహించి, స్వేరోస్ ఇంటర్నేషనల్ లాంటి సంస్థలో జోనల్ స్థాయిలో పనిచేసి ఎంతో సామాజిక బాధ్యత కలిగిన నిర్మల హృదయముడు, స్నేహశీలి, మానవతావాది లిగుండాల రఘు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ములుగు జిల్లా కన్వీనర్ గా ఎన్నికవ్వడం పట్ల ..జిల్లాలోని విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, సామాజిక ఉద్యమకారులు, కార్యకర్తలు, వివిధ కుల, సామాజిక సంఘాల నేతలు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. నా మీద నమ్మకంతో ఈ పదవి అప్పగించిన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ జేబీ రాజుకి, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఐలయ్యకి, మరియు నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజుకి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మిద్దెపాక ఎల్లయ్యకి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి డికొండ కాంతారావు కి, ములుగు జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

కార్యక్రమంలో ములుగు జిల్లా నుండి జనగాం రవీందర్, దూలగొండ సాంబశివరావు, గంగిలి భరత్ తదితరులు పాల్గొన్నారు.



# రేపు రామప్ప ఆలయానికి ప్రపంచ దేశాల సుందరీమణులు

తెలంగాణలో ప్రపంచ సుందరి పోటీల సందడి నెలకొంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిషా'త్మకంగా జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి వచ్చిన అందగత్తెలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆతిథ్యమిస్తోంది. రాష్ట్ర ఘన చరిత్ర, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటేలా వీరి పర్యటనకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ పర్యటనలో భాగంగా ప్రపంచ దేశాల సుందరీమణులు తెలంగాణలోని పలు చారిత్రక కట్టడాలు, ప్రసిద్ధ ప్రదేశాలను సందర్శించనున్నారు. బుధవారం వారంతా యునెస్కో గుర్తింపు పొందిన చారిత్రక రామప్ప దేవాలయాన్ని దర్శించుకోనున్నారు. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణకు విచ్చేసిన ఈ అందగత్తెలకు సాదర స్వాగతం పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. ఈ వీడియో ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను, చారిత్రక వైభవాన్ని వారికి పరిచయం చేయనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పర్యాటక రంగానికి మరింత ప్రచారం లభిస్తుందని భావిస్తున్నారు.

# యువ వికాసం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ భయం పట్టుకుంది

## యువ వికాసం లోనుకు సిబిల్ స్కోర్ అవసరం లేనట్టేనా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క క్లారిటీ

**ములుగు జిల్లా బ్యూరో :(పల్లె వెలుగు ) మే 13 :** రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ ప్రచారంపై తెలంగాణా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ పథకంపై డిప్యూటీ సీఎం ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 1,రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం.. 2.ఈనెల 15నాటికి జిల్లా సెలక్షన్ కమిటీకి , 28 నాటికి శాంక్షన్ ప్రక్రియ పూర్తి చేసి, రాష్ట్ర ఆవిరావే దినోత్సవం జూన్ 2 నుంచి నియోజకవర్గ వల్ల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ. 3.ప్రభుత్వపరంగా 57 వేల ఉద్యోగాలు ఇచ్చాము, జాబ్ క్యాలెండర్ ని కూడా ప్రకటిస్తాం. అయినా ఉద్యోగ అవకాశాలు రాని నిరుద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా యువత స్వయం శక్తితో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం. 4.సిబిల్ స్కోర్ సామాజిక మాధ్యమాల అవగాహన లేని ప్రచారం. 5.గత నాలుగేళ్లుగా ఎస్సీ, ఇతర కార్పొరేషన్ల లోన్లు తీసుకునే వారికి కాకుండా కొత్తవారికి రుణాలు ఇవ్వాలనేది ప్రభుత్వ ధ్యేయం. 6.ఇల్లందు, మహబూబాబాద్ ప్రాంత ప్రజాప్రతినిధుల వినతుల మేరకు బయ్యారం ప్రాజెక్టు తులారం ప్రాజెక్టుపై సర్వే చేసి ఈ ప్రాంతానికి నీళ్లు ఇచ్చేలా చిత్తశుద్ధితో చర్యలు. మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణను పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ ఉద్యోగాలు కానీ స్వయం ఉపాధి పొందేలా కానీ ఎటువంటి పథకాలు అమలు చేయలేదు.



# కడప జిల్లాలో విషాదం... సరదాగా ఈతకు వెళ్లి ఐదుగురు విద్యార్థులు గల్లంతు



వైఎస్ఆర్ కడప జిల్లాలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. వేసవి సెలవుల వేళ సరదాగా ఈత కొట్టడానికి వెళ్లిన ఐదుగురు విద్యార్థులు గల్లంతయ్యారు. ఈ సంఘటనతో బ్రహ్మంగారి మఠం మండలం మల్లేపల్లి గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. పిల్లల ఆచూకీ కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. మల్లేపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు వేసవి సెలవులు కావడంతో మంగళవారం నాడు సమీపంలోని చెరువుకు ఈత కొట్టేందుకు వెళ్లారు. సాయంత్రం ఎంతసేపటికీ పిల్లలు ఇళ్లకు తిరిగి రాకపోవడంతో వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్ల వద్ద గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యుల్లో భయాందోళనలు మరింత పెరిగాయి. గ్రామస్థులతో కలిసి సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి చూడగా, అక్కడ గట్టుపై పిల్లల దుస్తులు కనిపించాయి. దీంతో విద్యార్థులు ఈతకు వెళ్లి నీటిలో మునిగి గల్లంతై ఉంటారని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిపుణులైన గజ ఈతగాళ్లను రప్పించి చెరువులో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చీకటి పడటంతో గాలింపు చర్యలకు కొంత ఆటంకం కలిగినప్పటికీ, అధికారులు సాధ్యమైనంత వేగంగా పిల్లల ఆచూకీ కనుగొనేందుకు ప్రయత్నిస్తున్నారు. పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తుల రోదనలతో ఆ ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

# ఇల్లు పిల్లల పాలు.. కన్నవాళ్లు రోడ్లపాలు



నవమాసాలు మోసి పెంచి పెద్ద చేశారు. కష్టపడి కూడబెట్టిన ఆస్తులిచ్చి పెళ్లిళ్లు చేశారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆలనాపాలనా చూడాల్సిన సంతానం వారిని రోడ్డుపాలు చేసింది. దీంతో వారు రోడ్లపైనే కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొంది. నార్సింగ్ గ్రామానికి చెందిన కొమురయ్య, లక్ష్మమ్మ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. నార్సింగ్‌లో సొంత ఇంటి ని పిల్లలంతా కలసి అమ్మేసి డబ్బులు పంచుకుని, తల్లిదండ్రులను ఇంట్లో నుంచి బయటకు గెంటివేశారని స్థానికులు పేర్కొన్నారు. దీంతో రెండ్రోజులుగా వీరిద్దరూ ఫుట్‌పాత్‌పైనే పడుకుంటున్నారు. గుడి దగ్గర అడుక్కుని తినాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఫోన్లుచేస్తే ఎవరూ స్పందించడం లేదని లక్ష్మమ్మ వాపోయారు. వారి దురరే పరిస్థితిని ఫొటోలు, వీడియోల రూపంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పలు వాట్సప్ గ్రూప్‌లలో పోస్టు చేశారు. వారికి తగిన న్యాయం చేయాలని మాజీ కౌన్సిలర్ ఉషారాణి నార్సింగ్ ఆర్డీవోకి ఫిర్యాదును అందజేశారు.

# కూలీల బతుకుల్లో చీకట్లు

## రోడ్డు ప్రమాదంలో రెండు కుటుంబాల్లోని భార్యాభర్తలు మృతి పల్నాడు జిల్లాలో ఘటన గడ్డమీదపల్లిలో విషాదం





పొట్టకూటి కోసం కూలి పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్లి జీవనం సాగించే కుటుంబాల బతుకులు చీకటయ్యాయి. ఒకే గ్రామంలో రెండు కుటుంబాల్లోని భార్యభర్తలు మృత్యువాతపడ్డారు. దీంతో వారి పిల్లలు అనాథలయ్యారు. ఎర్రగొండపాలెం మండలం గడ్డమీదపల్లి గ్రామానికి చెందిన పలువురు కూలీలు పనుల కోసం పల్నాడు జిల్లా నరసరావుపేట సమీపంలో బొప్పాయి కాయలు కోసేందుకు రెండు వాహనాల్లో మంగళవారం ఉదయం గ్రామం నుంచి బయల్దేరారు. అప్పటి వరకు సరదాగా మాట్లాడుకుంటున్న వారి జీవితాల్లోకి ప్రమాదం మంచుకొచ్చింది. వినుకొండ మండలం శివాపురం సమీపంలో జాతీయ రహదారిపై బొలోరోను ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గడ్డమీదపల్లి గ్రామానికి చెందిన పగడాల సుబ్బమ్మ (38), బొట్టు అంకమ్మ (28) అక్కడిక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన పగడాల రమణారెడ్డి (45), బొట్టు రామాంజి (34)ను వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. ఒకే గ్రామానికి చెంది న వీరు నలుగురూ భార్యాభర్తలు కావడం తో విషాదచాయలు అలముకున్నాయి.

**అనాథలైన పిల్లలు** బొట్టు అంకమ్మది గడ్డమీదపల్లి స్వగ్రామం. కాగా పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం దాపల్లె గ్రామానికి చెందిన రామాంజితో వివాహమైంది. అయితే అక్కడి నుంచి అంకమ్మ స్వగ్రామానికి కుటుంబంతో సహా వచ్చారు. ఇక్కడే ఇద్దరూ కూలి పనులకు వెళ్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఆరేళ్ల పవన్‌కుమార్, నాలుగు సంవత్సరాల నాగ చైతన్య ఉన్నారు. తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో ఆ చిన్నారులు అనాథలుగా మారారు. వారి మృతదేహాలను వినుకొండ నుంచి స్వగ్రామమైన దాపల్లెకు తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. పగడాల రమణారెడ్డి, సుబ్బ మ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్దమ్మాయికి వివాహమైంది. కుమారుడు వెంకటరెడ్డి బీఫార్మసీ చదువుతున్నాడు. మరో అమ్మాయి నవిత ఇంటర్ పూర్తి చేసింది. తల్లిదండ్రులు మృత్యువాత పడడంతో వారు పెద్ద దిక్కు లేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. మృతదేహాలను చూసేందుకు గ్రామ ప్రజలు తరలివచ్చారు.

# ఉచితంగా వచ్చే విమానాన్ని తీసుకోకపోవడానికి నేనేమైనా తెలివితక్కువ వాడినా?: డొనాల్డ్ ట్రంప్

ఖతార్ రాజ కుటుంబం నుంచి విలాసవంతమైన బోయింగ్ 747-8 జంబో జెట్‌ను బహుమతిగా అందుకోనున్న విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ బహుమతిని స్వీకరించడాన్ని ఆయన సమర్థించుకున్నారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ఉచితంగా వస్తున్న ఖరీదైన విమానాన్ని కాదనడం అవివేకమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఈ బహుమతి ద్వారా ఖతార్‌కు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయన్న వాదనలను, అలాగే భద్రతాపరమైన ఆందోళనలను ట్రంప్ తోసిపుచ్చారు. "ఇలాంటి ప్రతిపాదనను నేను ఎప్పటికీ తిరస్కరించను. ఉచితంగా వస్తున్నప్పుడు వద్దనడానికి నేనేమైనా తెలివితక్కువవాడినా?" అని ఆయన ప్రశ్నించారు. తన అధ్యక్ష పదవీకాలం ముగిశాక ఈ విమానాన్ని వ్యక్తిగతంగా ఉపయోగిస్తారా? అన్న ప్రశ్నకు ఆయన ఘాటుగా స్పందించారు. దీనికి బదులుగా డబ్బు చెల్లించాలా? అంటూ ఎదురు ప్రశ్నించారు. భవిష్యత్తులో ఈ విమానాన్ని అధ్యక్ష లైబ్రరీ ప్రదర్శనశాలకు విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మరోవైపు, విమానం ఇస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఖతార్ ప్రతినిధి స్పందించారు. తాత్కాలికంగా ఒక విమానాన్ని బదిలీ చేసే అంశం మాత్రమే చర్చల్లో ఉందని తెలిపారు.

# బెట్టింగ్ యాప్ కేసుల మూలాల్లోకి సిట్

బెట్టింగ్ యాప్ కేసుల దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు.. ఆయా బెట్టింగ్ కంపెనీల మూలాలపై దృష్టి సారించారు. బెట్టింగ్ కంపెనీలు విదేశాల నుంచి తమ కార్యకలాపాలు నిర్వహిస్తుండడంతో ఆయా దేశాలకు సిట్ అధికారులు లేఖలు రాశారు. రాష్ట్రంలో నమోదైన బెట్టింగ్ యాప్ కేసుల్లోంచి సిట్ అధికారులు నాలుగు కేసులను ఎంపిక చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆయా సంస్థల మూలాలపై దృష్టి సారించారు. ఏ చట్టాల ప్రకారం ఆ యాప్‌లను నిర్వాహకులు నిర్వహిస్తున్నారు ? డబ్బు బదిలీ ఏ విధంగా జరిగింది? సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్లకు డబ్బు ఏ విధంగా చెల్లించారు? వారి మధ్య జరిగిన ఒప్పందాల్లో ఏముంది ? అనధికారికంగా డబ్బు చలామణి జరిగిందా? అనే కోణాలపై సిట్ అధికారులు దృష్టి సారించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణలో నిషేధం ఉన్నప్పటికీ... సదరు యాప్‌లు రాష్ట్రంలో ఎలా పని చేశాయి అనే అంశంపై కూడా సిట్ సమాచారం సేకరిస్తోంది. మరోపక్క ఆన్‌లైన్ క్రికెట్, రమ్మీ.. స్కిల్ గేమ్స్ అని, అవి మేధస్సు ఉపయోగించి ఆడుతున్నారని, రమ్మీ స్కిల్ గేమ్ అని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును చూపెట్టి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు న్యాయపరమైన ఊరట పొందడంతో పాటు సిట్ దర్యాప్తును అడ్డుకోవడానికి పావులు కదుపుతున్నట్టు సమాచారం. బెట్టింగ్ యాప్‌ల దందాను అడ్డుకోవాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి కార్యచరణ అవసరమని సీనియర్ పోలీసు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై దేశంలోని ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా నిబంధనలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా ఒకటే వి?ధానం ఉంటేనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను కట్టడి చేయడం సులభం అవుతుందని అంటున్నారు.




# గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్

జిల్లాలో వ్యవసాయ, గృహ విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విద్యుత్‌శాఖాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా విద్యుత్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. పునరుద్ధరించబడు పంపిణీ రంగ పథకం (ఆర్‌డీఎస్ ఎస్) కింద వ్యవసాయ, వ్యవసాయేతర ఫీడర్ల విభజన, ఓవర్ లోడు ఫీడర్ల విభజన, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తదితర అంశాలపై విద్యుత్‌శాఖాధికారులతో సమీక్షించారు. వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాలని, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందించాలన్నారు. ఆర్‌డీఎస్‌ఎస్ కింద రూ.176 కోట్ల వ్యయంతో వ్యవసాయ ఫీడర్ల నుంచి వ్యవసాయేతర సర్వీసులను వేరుచేసే ఫీడర్ల విభజన కార్యక్రమాలు, అదే విధంగా రూ.66.51 కోట్ల వ్యయంతో ఓవర్ లోడ్ ఫీడర్ల విభజన పను లను డిసెంబరులోగా పూర్తి చేసేందుకు నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. హెచ్‌టీ, ఎల్‌టీ, వ్యవసాయ సర్వీసులు, అధిక సామర్థ్యం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు, ఫీడర్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేసేందుకు చర్యలు .


# కేసును కొట్టి వేయాలంటూ కర్ణాటక హైకోర్టులో సోనూ నిగమ్ పిటిషన్

ప్రముఖ నేపథ్య గాయకుడు సోనూ నిగమ్ తనపై బెంగళూరులో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కరా?టక హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల నగరంలో జరిగిన ఓ సంగీత కార్యక్రమంలో ఆయన చేసిన వ్యాఖ్యలు భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయన్న ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ఆ కేసును రద్దు చేయాలని కోరుతూ ఆయన క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. సోనూ నిగమ్ సమర్పించిన ఈ పిటిషన్‌పై జస్టిస్ శివశంకర్ అమరన్నవర్ నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ప్రాథమిక వాదనలు విన్న ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది. బెంగళూరులో జరిగిన ఓ సంగీత ప్రదర్శన సందరరేగా ఈ వివాదం మొదలైంది. సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో, ప్రేక్షకుల్లో నుంచి ఒకరు కన్నడలోనే పాడాలని డిమాండ్ చేశారు. దీంతో కొంత అసహనానికి గురైన సోనూ నిగమ్, పాటను మధ్యలోనే ఆపివేసి ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. తనకు భాషపై ఎంతో అభిమానం ఉందని, అయితే సదరు అభిమాని తనను బెదిరించినట్లుగా మాట్లాడటం బాధ కలిగించిందని వ్యాఖ్యానించారు. "పహల్గామ్‌లో ఏం జరిగిందో దానికి కూడా ఇలాంటి ప్రవర్తనే కారణం. ఇప్పుడు మీరు చేసిన ఇలాంటి పని వల్లనే అక్కడ ఆ దాడి జరిగింది" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై కన్నడ ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. 'కరా?టక రక్షణ వేదిక' బెంగళూరు నగర విభాగం అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోనూ నిగమ్‌పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా, 'కరా?టక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' ఆయనపై నిషేధం విధిస్తూ నిర?యం తీసుకుంది. ఈ పరిణామాల క్రమంలో సోనూ నిగమ్ ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ వివాదంలో తప్పు ఎవరిదో తేల్చుకోవాల్సింది వివేకవంతులైన కరా?టక ప్రజలే. వారిచ్చే తీర్పును నేను శిరసావహిస్తాను. కరా?టక పోలీసులు, న్యాయ వ్యవస్థల పట్ల నాకు సంపూర? గౌరవం ఉంది" అని ఆయన ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



# అనుకున్నది సాధించాం, అప్రమత్తంగా ఉందాం

భారత్ పాకిస్థాన్ తాజా యుద్ధస్థితి ఉభయ దేశాల భావి సంబంధాలను నిర?యాత్మకంగా ప్రభావితం చేస్తుందనడంలో సందేహం లేదు. ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద దాడి యావదారేతీయులను అమితంగా కలచివేసింది. ఆ హతులు అందరూ ఆసేతు హిమాచలంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు. కశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులను భగ్నం చేసి, ఆ కేంద్ర పాలిత ప్రాంత పర్యాటక రంగ ఆధారిత ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసే కుతంత్రంతో జరిగిన ఉగ్రవాద దాడిపై సమస్త భారతీయుల ఆగ్రహావేశాలు, భావోద్వేగాలలో కేంద్ర ప్రభుత్వమూ పాలుపంచుకున్నది. 2016లో ఉరి, 2019లో పుల్వామా ఉగ్రవాద ఘాతుకాలు సంభవించినప్పుడు భారత్ శక్తిమంతమైన, ప్రభావదాయకమైన ప్రతిచర్యలు చేపట్టింది. భవిష్యత్తులోనూ ఎలాంటి ఉగ్రదాడులకైనా అటువంటి ప్రతిస్పందనలు ఖాయమని ఆ ప్రతి దాడులతో భారత్ స్పష్టం చేసింది. పహల్గాం పాశవికకాండకు మరింత కఠినమైన గుణపాఠాన్ని నేర్పాలని భారత్ ద ృఢంగా సంకల్పించుకున్నది. ఆ సంకల్పసాధనలో భాగంగా తొలుత భారత్‌లోని పాకిస్థానీ జాతీయుల వీసాలను రద్దు చేసిందిబీ దశాబ్దాలుగా అమల్లో ఉన్న, పాకిస్థాన్‌కు ప్రాణాధారమైన సింధునదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర?యాలతోనే పహల్గాంపై తన ప్రతీకార చర్య ఎంత కఠినంగా ఉండేది భారత్ తేటతెల్లం చేసింది. మే 7 ప్రాతఃకాలంలో ఆపరేషన్ సిందూర్ పేరిట ఎంపిక చేసుకున్న తొమ్మిది ప్రదేశాల (పాకిస్థాన్‌లో నాలుగు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఐదు)లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత వాయుసేన క్షిపణి దాడులు నిర్వహించింది. పహల్గాం ఊచకోత అనంతరం పాకిస్థాన్ సాయుధ బలగాలు అప్రమత్తంగా ఉన్నప్పటికీ మన సైనిక దళాలు ఎంచుకున్న నిర్దిష్ట లక్ష్యాలను కచ్చితంగా ధ్వంసం చేయడంలో సంపూర?ంగా సఫలమయ్యాయి. పాకిస్తాన్ పంజాబ్ రాష్ట్రంలోని బహ్వల్‌పూర్ (జైషే మహమ్మద్ ప్రధాన కార్యాలయమున్న నెలవు), మురిద్కే (లష్కరే తయిబా ప్రధాన స్థావరమున్న ప్రదేశం) పట్టణాలపై జరిగిన ఆ మెరుపుదాడులు ఒక వాస్తవాన్ని తిరుగులేని రీతిలో వెల్లడించాయి. పాకిస్థాన్ ఆధారిత, ప్రేరేపిత ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా సరే వారిని శాశ్వతంగా మట్టుబెట్టి తీరాలన్న భారత్ ద ృఢసంకల్పాన్ని అవి విశాల ప్రపంచానికి, మరీ ముఖ్యంగా ఇస్లామాబాద్ పాలకులకు ఎటువంటి మినహాయింపులు లేకుండా చాటిచెప్పాయి. తన భూభాగాలపై ఎటువంటి ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించి, అందుకు ప్రతిస్పందనగా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థల, బ ృందాల స్థావరాలను లక్ష్యంగా ప్రతిదాడులు జరుపుతామని ఆపరేషన్ సిందూర్‌తో భారత్ స్పష్టం చేసింది. భారత్%--%పాకిస్థాన్ సంబంధాల శబ్ద కోశంలో అదొక ప్రభావదాయక సూత్రంగా ఖాయమయింది. ఎటువంటి ఉగ్రదాడి అయినా యుద్ధచర్యే అన్న విషయాన్ని మోదీ సిద్ధాంతంగా భావించవచ్చు. పాకిస్థాన్ పట్ల మన దౌత్యనీతిలో ఒక కొత్త ఆలోచనకు, కచ్చితమైన ఆచరణకు మోదీ సిద్ధాంతం ప్రాతిపదికగా నిలుస్తుంది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ప్రస్తుత జగడానికి పహల్గాంలో ఉగ్రవాద ఘాతుకమే ప్రధాన కారణం. ఆ దాడికి ప్రతి స్పందనగా మనం చేపట్టిన దాడులు చర్య%--%ప్రతిచర్య క్రమంలో కీలకమైనవి. భారత్ తన ప్రతిచర్యలను జయప్రదంగా నిర్వహించి, పాక్ మద్దతుతో చెలరేగిపోతున్న ఉగ్రవాదుల గర్హనీయమైన మానవతా వ్యతిరేక నేరాలను అంతర్జాతీయ సమాజం ద ృష్టికి తీసుకువెళ్లడంలో సఫలమవ్వడం







ఇస్లామాబాద్ పాలకులకు ఎంతైనా ఆగ్రహం తెప్పించింది. తతాలీతంగానే పాక్ సైనిక దళాలు భారత్‌పై తెగబడి దాడులు చేశాయి. కాల్పుల విరమణను సైతం ఉల్లంఘించి పరిస్థితులను మరింత విషమింపజేస్తున్నాయి. పాకిస్థాన్ ప్రేరిత ఉగ్రవాద మూకలు భవిష్యత్తులో పాల్పడే ఎటువంటి దాడులనైనా యుద్ధ చర్యలుగా పరిగణించి అందుకు అదే రీతిలో దీటుగా ప్రతిస్పందించడం ఒక సూత్రంగా ఇప్పుడు స్థిరపడింది. పాకిస్థాన్ మరింత భారీగా నష్టపోయేలా యుద్ధ చర్యలను కొనసాగించాలని ప్రభుత్వ విమర్శకులు పలువురు వాదిస్తున్నారు. అయితే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించడంలో భారత్ మౌలిక లక్ష్యం తమ భూభాగాలలో ఎటువంటి ఉగ్రదాడినైనా యుద్ధచర్యగా పరిగణించి తీరుతామని నొక్కిచెప్పడమేనన్న విషయాన్ని ఆ విమర్శకులు విస్మరిస్తున్నారు. భారత్ తన లక్ష్యసాధనలో సందేహాతీతంగా జయప్రదమయింది. ఇక యుద్ధ చర్యలకు స్వస్తిచెప్పి మన ఆర్థిక వ్యవస్థ సర్వతోముఖాభివ ృద్ధి లక్ష్య సాధనపై ద ృష్టి కేంద్రీకరించాలి. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ప్రస్తుత సంఘర్షణను సైనిక వ్యవహారాల నిపుణులు జాగ్రత్తగా అధ్యయనం చేయవలసిన అవసరమున్నది. ఈ 'యుద్ధా'నుభవాల ప్రాతిపదికన మనం సరైన నిర?యాలు తీసుకోవాలి. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ సైనిక బలాధిక్యత తిరుగులేని రీతిలో రుజువయింది. మన వాయుతల రక్షణ వ్యవస్థలు అన్నీ ప్రశస్తంగా పనిచేశాయి. మన వాయుసేన ఎదురులేని రీతిలో పాక్ వాయుతలంలోకి ప్రవేశించి ఎంపిక చేసుకున్న నిర్దిష్ట లక్ష్యాలను కచ్చితంగా తుదముట్టించడం జరిగింది. ఉగ్రవాదానికి ఊతమిస్తున్న వ్యవస్థలను ధ్వంసం చేయడమే భారత్ అసలు లక్ష్యమని, పాకిస్థాన్‌ను విస్త ృతంగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించడం జరిగిందన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. త్రివిధ సాయుధ బలగాల మధ్య పటిష' సమన్వయంతో పాక్‌పై ప్రతిదాడులు జరిగాయి. మన సాయుధ బలగాలకు ఇదొక కొత్త అనుభవం. మన దేశ రక్షకులు ఇంతకు ముందు చూడని, పాల్గొనని వినూత్న యుద్ధ తంత్రమది. ఆపరేషన్ సిందూర్ మన సాయుధ బలగాలకు ఒక శుభశకునం. భావి యుద్ధాలు, త్రివిధ దళాలు విడివిడిగా కాకుండా ఒక ఏకీక ృత కమాండ్ ఆధ్వర్యంలో జరిగే సమరాలుగా ఉంటాయి. త్రివిధ సాయుధ బలగాలను ఏకీక ృతం చేయడమనే లక్ష్యాన్ని మన ఛీఫ్ డిఫెన్స్ స్టాఫ్ చాలా ప్రశస్తంగా పరిపూర్తి చేస్తున్నారు. ఎమపహల్గాం ఉగ్రదాడిపై ప్రతి స్పందన, దాని లక్ష్యాలపై ప్రభుత్వం స్పష్టమైన అవగాహనతో ఉన్నందునే ఆపరేషన్ సిందూర్ విజయవంతమయింది. చర్య%--%ప్రతి చర్యాత్మక సంఘటనల నెదుర్కొనే విషయమై ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో వ్యవహరించింది. పరిస్థితులు తీవ్రమయ్యేందుకు పాకిస్థాన్ తప్పక పూనుకుంటుందనే వాస్తవాన్ని మన పాలకులు విస్మరించలేదు. ప్రశాంత చిత్తంతో కీలక నిర?యాలు తీసుకున్నారు. అదే ప్రశాంత చిత్తంతో ప్రతిదాడుల పరిణామాలపై అధికారిక ప్రకటనలు చేశారు. సరళమైన మాటలతో ప్రభుత్వ నిర?యాలను ప్రకటించడం జరిగింది. ఒక మహా ఉద్రిక్త సమయంలో పరిస్థితులు అదుపుతప్పని రీతిలో భారత ప్రభుత్వ విధాన నిరే?తలు, ప్రతినిధులు వ్యవహరించడం ప్రపంచ దేశాలు గమనించాయి. పాకిస్థాన్ పాలకులకూ ఇది అవగతమై ఉంటుంది. సంగ్రహించి చెప్పాలంటే పహల్గాం ఉగ్రదాడి ఫలితంగా పాకిస్థాన్‌తో ప్రజ్వరిల్లిన సంఘర్షణల్లో భారత్ ప్రశస్తంగా వ్యవహరించింది. భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలను ప్రోత్సహించడాన్ని పాకిస్థాన్ మానదుగాక మానదు కనుక ప్రస్తుత యుద్ధచర్యల అనుభవాల నుంచి మనం భావి యుద్ధ వ్యూహాలను రూపొందించుకోవాలి. పాకిస్థాన్‌పై సైనికేతర ఒత్తిళ్లను కొనసాగించాలి. దేశ సరిహద్దులను దాటి ప్రవహించే నదుల జలాల విషయంలో దేశీయ ప్రయోజనాలకు ప్రథమ, అగ్ర ప్రాధాన్యమిస్తూ నిక్కచ్చిగా నిర?యాలు తీసుకోవాలి. అలాగే ఉగ్రవాద సంస్థలకు నిధులను నిరోధించేందుకు ఫైనాన్సియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఎటిఎఫ్) 'గ్రే జాబితా'లో పాకిస్థాన్‌ను మళ్లీ చేర్చాలి. ఉద్రిక్తతలు లేనప్పటికీ పాకిస్థాన్ సక్రమంగా వ్యవహరించేలా చేసేందుకు అటువంటి సైనికేతర ఒత్తిళ్లు తప్పనిసరి. ఈ విషయంలో భారత్ సంకోచాలకు తావులేని రీతిలో చర్యలు చేపట్టాలి. ఆఖరుగా ఓ ముఖ్యమైన మాట ఏమిటంటే, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రసర్పం మళ్లీ ఏ క్షణంలోనైనా బుసలు కొట్టవచ్చు. అది రేపు, లేదా ఎల్లుండే సంభవించవచ్చు, కొద్ది సంవత్సరాలలోనూ ఎదురుకావచ్చు. ఎప్పుడైనా సరే ఆ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఈ క్షణం నుంచే మనం సర్వసన్నద్ధంగా ఉండి తీరాలి.

## కుమార్తె పేరిట ఫేక్ అకౌంట్... మోదీ, యోగి మార్ఫింగ్ చిత్రాలు... అఖిలేశ్ యాదవ్ ఫైర్

సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ తన కుమార్తె పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు నకిలీ 'ఎక్స్' ఖాతా తెరిచి, దాని ద్వారా అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఖాతా నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లకు సంబంధించిన మార్ఫింగ్ చేసిన చిత్రాలను షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వివాదాస్పద పోస్టుకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను జతచేస్తూ, దీనిని తక్షణమే ఎఫ్ఐఆర్‌గా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలేశ్ యాదవ్ కోరారు. లక్నోలో ఆయన మాట్లాడుతూ, ఈ ఘటన వెలుగులోకి వచ్చి 24 గంటలు గడిచినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. "కొన్ని సంఘ వ్యతిరేక శక్తులు మా కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు మరియు మాకు సన్నిహితంగా ఉన్నవారి పేర్లు, చిత్రాలను దుర్వినియోగం చేస్తున్నాయి. అత్యంత అభ్యంతరకర పోస్టులు, కంటెంట్‌ను వ్యాప్తి చేస్తున్నారు. ఈ పోస్టులతో మాకు ఎలాంటి సంబంధం లేదు. ఇదంతా ఒక పెద్ద కుట్రలో భాగంగా జరుగుతోంది. దీని వెనుక కొందరు దుర్మార్గుల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలు దాగి ఉన్నాయి" అని అఖిలేశ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా బీజేపీ ప్రభుత్వ పరిధిలోని సైబర్ భద్రతా విభాగం పనితీరుపై కూడా అఖిలేశ్ యాదవ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. "సైబర్ విభాగం నిజంగా చర్యలు తీసుకోవాలని సంకల్పిస్తే, నిందితులను 24 గంటల్లో కాదు, కేవలం 24 నిమిషాల్లోనే పట్టుకోగలదు. కానీ, వారు పైనుంచి వచ్చే ఆదేశాల కోసం వేచి చూస్తున్నట్లుంది" అంటూ ఆయన మండిపడ్డారు. ఇలాంటి చర్యల ద్వారా తమ కుటుంబం, పార్టీ ప్రతిష'ను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

## సుప్రీంకోర్టులో వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డికి ఎదురుదెబ్బ




ఢిల్లీ: వైసీపీ రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టునే ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గతంలో ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. అప్పటికే మద్యం కేసులో మిధున్ రెడ్డిని నిందితుడిగా చేర్చకపోవడం, అరెస్ట్ చేసే ఉద్దేశం లేదని ఏపీ ప్రభుత్వం చెప్పిన క్రమంలో ముందస్తు బెయిల్ పిటీషన్‌ను హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మిధున్ రెడ్డిని నిందితుడిగా చేర్చిన నేపథ్యంలో మెరిట్స్ ఆధారంగా మళ్లీ తాజాగా వాదనలు విని ముందస్తు బెయిల్‌పై నిర?యాన్ని వెల్లడించాలని హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. గతంలో మిధున్‌రెడ్డికి ఇచ్చిన మధ్యంతర రక్షణను కూడా సుప్రీంకోర్టు తొలగించింది. విచారణ సంస్థ చూపిన కొత్త ఆధారాలను హైకోర్టు పరిగణనలోకి తీసుకొని మిధున్‌రెడ్డి బెయిల్‌పై నిర?యం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. గతంలో మిధున్ రెడ్డికి ముందస్తు బెయిల్‌ను హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో మిధున్ రెడ్డి సవాల్ చేశారు. ఆయన వేసిన పిటీషన్‌పై ఇవాళ(మంగళవారం) జస్టిస్ పార్ధీవాలా ధర్మాసనం విచారణ జరిపింది. బెయిల్‌పై హైకోర్టు తీర్పు ఇచ్చేంతవరకూ మిధున్ రెడ్డిని అరెస్ట్ చేయబోమని సుప్రీంకోర్టుకు ఏపీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. నాలుగు వారాల్లో మిధున్ రెడ్డి బెయిల్ పిటీషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## చనిపోయినా.. మూడేళ్లుగా పెన్షన్

### నెలనెలా మృతుడి ఖాతాకు ఆసరా డబ్బులు

### ప్రస్తుతం బ్యాంకు ఖాతాలో రూ.71,337




ఆ వ ృద్ధుడు చనిపోయి మూడేళ్ల వుతున్నా.. ఆసరా పథకం పెన్షన్ డబ్బులు ఇంకా బ్యాంకు ఖాతాలో జమ అవుతూనే ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శంగా ఉన్న ఈ ఉదంతం వివరాలు ఇలా వున్నాయి. హైదరాబాద్ రెజిమెంటల్ బజార్‌కు చెందిన అరుణ్ అంథోని ఆసరా పెన్షన్ లబ్ధిదారుడు. అతనికి కుటుంబ సభ్యులు ఎవరూ లేక పోవడంతో ఒంటరిగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్‌తో జీవనం సాగించేవాడు. అతనికి ఫోన్ కూడా లేక పోవడంతో ఇంటి దగ్గర ఉన్న గౌరీశంకర్ అనే వ్యక్తికి చెందిన ఫోన్ నెంబరును బ్యాంకులో ఇచ్చాడు. ఫోన్ మెసేజ్ రాగానే పెన్షన్ డబ్బులు తెచ్చుకునేవాడు. అయితే, అరుణ్ అనారోగ్యంతో మూడేళ్ల క్రితం మ ృతి చెందాడు. అయినా నెలనెలా పెన్షన్ రూ.2016లు సెబాస్టియన్ రోడ్డులో ఉన్న యూనియన్ బ్యాంకులోని అతని ఖాతాకు జమ అవుతున్నాయి. ప్రస్తుతం అతని బ్యాంకు అకౌంట్‌లో రూ.71,337 బ్యాలెన్స్ ఉంది. ఈ విషయాన్ని గౌరీశంకర్.. బ్యాంకు అధికారులకు తెలియజేసినా ప్రయోజనం లేకపోయింది. ఈ విషయమై బ్యాంకు మేనేజర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. పెన్షన్‌కు సంబంధించిన విషయాలు తమ పరిధిలోకి రావని, పెన్షన్ అందజేసే అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారే చర్యలు తీసుకుంటారని చెప్పారు.

# తొమ్మిది రకాల పాఠశాలలకు ఆమోదం



### వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమలు విద్యాశాఖ ఉత్తర్వులు

పునర్విభజనలో భాగంగా తొమ్మిది రకాల పాఠశాలలకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. ఈ మేరకు పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. జాతీయ విద్యా విధానం అమలులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వం 117 జీవోను విడుదల చేసింది. ఈ విధానంలో హైస్కూళ్లలో 3, 4, 5 తరగతులను విలీనం చేయడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 117 జీవోను రద్దుచేయా లని ఆందోళనలు కూడా జరిగాయి. ఈక్రమంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం 117 జీవోను రద్దుచేసి ప్రత్యామ్నాయంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణకు 19 జీవోను మంగళవారం విడుదల చేసింది. గత ప్రభుత్వంలోని ఆరు రకాల స్థానంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం తొమ్మిది రకాల పాఠశాలలకు ఊపిరిపోసింది. గత ప్రభుత్వంలో హైస్కూల్‌లో విలీనమైన 3, 4, 5 తరగతులను ప్రాథమిక పాఠశాలలకు వెనక్కు పంపాలని అందరూ డిమాండ్ చేశారు. దాన్ని పక్కనపెట్టి ప్రస్తుతం హైస్కూళ్లలో 1 నుంచి 10 తరగతుల వరకు నిర్వహణకు ప్రభుత్వం అనుమతించింది. జిల్లాలోని దాదాపు సగం హైస్కూళ్లలో 1 నుంచి 10 తరగతులు నిర్వహించనున్నారు. జిల్లాలో 82 ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశారు. ప్రభుత్వ మానస పుత్రికగా అమలులోకి వస్తున్న మోడల్ ప్రైమరీ స్కూళ్లకు హెచ్‌ఎం పోస్టులు ఇస్తున్నారు. ఈ పాఠశాలలకు ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం(పీస్‌హెచ్‌ఎం) పోస్టులు కేటాయిస్తున్నారు. పీఎస్ హెచ్‌ఎం పోస్టులు సరిపోకపోతే ఆ పాఠశాలలకు మిగులు స్కూలు అసిస్టెంట్లను హెచ్‌ఎంలుగా నియమిస్తున్నారు.

**ప్రభుత్వం తాజాగా అమలులోకి తెస్తున్న తొమ్మిది రకాల పాఠశాలలు ఇవీ..** శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ : పూర్వ ప్రాథమిక (పీపీ1) పూర్వ ప్రాథమిక-2 (పీపీ2) పాఠశాలలు. వీటిని అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహిస్తారు. ప్రాథమిక పాఠశాలలకు కిలోమీటరు కంటే ఎక్కువ దూరంలో ఉండే అంగన్‌వాడీ కేంద్రాలు శాటిలైట్ ఫౌండేషన్ స్కూళ్లుగా పనిచేస్తాయి. ఫౌండేషన్ స్కూల్ : పీపీ1, పీపీ2లో 1, 2 తరగతులు నిర్వహిస్తారు. ఈ పాఠశాలలకు 1 నుంచి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్జీటీ, 31 కంటే ఎక్కువ 60 మంది వరకు ఉంటే రెండు ఎస్జీటీ పోస్టులు కేటాయిస్తారు. బేసిక్ ప్రైమరీ స్కూల్ : 1 నుంచి 5 తరగతులు. ఈ పాఠశాలలకు 1 నుంచి 20 మందికి ఒక ఎస్జీటీ, 21 నుంచి 60 మందికి రెండు ఎస్జీటీ ఆపైన ప్రతి 30 మందికి ఒక ఎస్జీటీని కేటాయిస్తారు. మోడల్ ప్రైమరీ స్కూల్ : 1 నుంచి 5 తరగతులు. 59 మంది వరకు ఒక పీఎస్ హెచ్‌ఎం, 3 ఎస్జీటీలు, 60 నుంచి 150 మందికి 1 ఒక పీఎస్ హెచ్‌ఎం/ఎస్‌ఏ, నాలుగు ఎస్జీటీ పోస్టులు, ప్రతి 30 మందికి అదనంగా ఒక ఎస్జీటీని ఇస్తారు. ప్రాథమికోన్నత పాఠశాలలు : 1 నుంచి 5 తరగతులకు బీపీఎస్/ఎంపీఎస్‌ల తరహాలో విద్యార్థుల సంఖ్యను బట్టి పోస్టులు ఇస్తారు. 6, 7, 8 తరగతులకు 1 నుంచి 10కి ఒక ఎస్‌ఏ, 11 నుంచి 20 మందికి రెండు ఎస్‌ఏలు, 31 నుంచి 140కి నాలుగు ఎస్‌ఏలు, 141 నుంచి 175కు ఐదు ఎస్‌ఏలను ఇస్తారు. మిగులు ఎస్‌ఏలు లేకపోతే ఎస్జీటీలను ఇస్తారు,. హైస్కూలు (1 నుంచి 10 తరగతులు) : 1నుంచి 5 తరగతులకు 10మందికి రెండు ఎస్జీటీలు, 11 నుంచి 30 వరకు మూడు ఎస్జీటీలు, 31 నుంచి 59 వరకు ఒక పీఎస్ హెచ్‌ఎం/ఎస్‌ఏ, 3 ఎస్జీటీలు ఇస్తారు. 6 నుంచి 10 తరగతులకు సెక్షన్లను బట్టి ఎస్‌ఏలను ఇస్తారు, హైస్కూళ్లు 6 నుంచి 10 తరగతుల వరకు : సెక్షన్ల ఆధారంగా పోస్టులు కేటాయిస్తారు. హైస్కూల్ ప్లస్ 6 నుంచి 12 తరగతులు : సెక్షన్ల ఆధారంగా పోస్టులు, 11, 12 తరగతులకు పీజీ విద్యార్హతలు ఉన్న వారు బోధిస్తారు. హైస్కూల్ ప్లస్ 1 నుంచి 12 తరగతులు : ప్రాథమిక, ఉన్నత సెక్షన్లకు నిబంధనల ప్రకారం టీచర్లను కేటాయిస్తారు. 11, 12 తరగతులకు పీజీ టీచర్లు బోధిస్తారు.

**3,048 పాఠశాలలు** ఉమ్మడి జిల్లాలో 3,048 పాఠశాలలు ఉన్నాయి. హైస్కూళ్లు, హైస్కూలు ప్లస్‌లో 1 నుంచి 5 తరగతులకు ఎస్జీటీలు, 6 నుంచి 12 తరగతులకు స్కూలు అసిస్టెంట్లు బోధిస్తారు.

## టీడీపీని బలోపేతం చేయండి

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు క ృషి చేయాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక షాదీమహాల్‌లో కార్యకర్తలతో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తల క ృషితోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. 2029లోపు అన్ని చెరువులకు నీరు ఇచ్చి, నియోజకవర్గానికి మరో కోస్తా ఆంధ్రగా మార్చుతామన్నారు. అనంతరం మండలంలో గ్రామ, సాధికార సారధి, బూత కమిటీలను, అధ్యక్షులు, కన్వీనర్లు, కో కన్వీనర్లను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివశంకర్, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, సర్పంచలు భారతి, ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బుట్టి నాగభూషణనాయుడు, ఎల్ఐసీ నరసింహులు, గడ్డం రమణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా వైశాఖ పౌర్ణమి జాతర

**గూడెంలో సామూహిక సత్యనారాయణస్వామి వత్రం ఆచరిస్తున్న భక్తులు**

**- సత్యదేవుడిని దర్శించుకున్న భక్తజనం**

**- భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు**



వైశాఖ పౌర?మిని పురస్కరించుకొని దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణస్వామి దేవస్థానంలో సోమవారం వైభవంగా వైశాఖ పౌర?మి జాతర జరిగింది. ఉదయం నుంచే పలు జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు గూడెం గుట్టకు తరలివచ్చి సత్యదేవుడిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ సమీపంలో గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం ఆలయానికి చేరుకొని సత్యదేవుడిని, పంచముఖ అంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు కుటుంబసమేతంగా నిత్యపూజలు, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. 320మందికి పైగా భక్తులు కుటుంబ సమేతంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com